జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

కృష్ణ మంగళవారం 17 మార్చి 2026 సంపుటి : 01 సంచిక : 54 పేజీలు : 12 వెల : 4/- PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com





## త్వరలో బీసీల రక్షణ చట్టం

- మాట నిలబెట్టుకునేందుకు కూటమి సర్కార్ కసరత్తు
- బీసీ రక్షణ చట్టం అమలు దిశగా ప్రభుత్వం అడుగులు
- ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు కసరత్తు
- ముసాయిదా రూకల్పనకు పలుమార్లు బీసీ మంత్రులు, అధికారుల భేటీ

## రాజధాని రైతుల పోరాటం ఓ చరిత్ర

- ఏపీలో 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్'
- పొట్టి శ్రీరాములు త్యాగాన్ని తెలుగు జాతి గుర్తు పెట్టుకోవాలి
- అమరావతిలో పొట్టి శ్రీరాములు భారీ విగ్రహం ఆవిష్కరణ
- విగ్రహాన్ని ఆవిష్కరించిన చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేశ్, మాధవ్
- పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా 58 అడుగుల భారీ కాంస్య విగ్రహం



**అమరావతి**

రాజధాని అమరావతి పరిధిలోని శాఖమూరులో అమరజీవి పొట్టి శ్రీరాములు 58 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్, మంత్రులు పాల్గొన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు చేసిన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 6.8 ఎకరాల్లో నిర్మిస్తున్న స్మృతివనంలో అమరజీవి 125వ జయంతి వేడుకలను భారీస్థాయిలో నిర్వహించడానికి ఆర్యవైశ్య సంఘాలు, ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. విగ్రహ ఆవిష్కరణ అనంతరం మంత్రులతో కలిసి సీఎం చంద్రబాబు పొట్టి - మిగతా3లో



## మళ్లీ మమత vs సువేందు

- దీదీని ఓడించడమే లక్ష్యంగా!
- బీజేపీ ఫస్ట్ లిస్ట్ రిలీజ్
- మమతపై ఒత్తిడి పెంచేందుకు బీజేపీ స్కెచ్
- భవానీపుర్, నందిగ్రామ్ సీట్లు సువేందుకు కేటాయింపు
- 2021లో నందిగ్రామ్‌లో దీదీని ఓడించిన సువేందు
- టీఎంసీకి ప్రత్యామ్నాయంగా బీజేపీని జనంలోకి తీసుకెళ్లే వ్యూహం



## బంగాల్ సీఎస్‌పై ఈసీ వేటు

- హోంశాఖ కార్యదర్శి, డీజీపీ బదిలీ
- ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన గంటల్లోనే చర్యలు
- చీఫ్ సెక్రటరీగా దుష్యంత్ నరియాలా నియామకం
- హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా సంగమిత్ర ఘోష

## రాష్ట్రంలో ఎల్పీజీ విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

- ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది
- గ్యాస్ డెలివరీ సమయంలో సిలిండర్ల దుర్వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలి
- వినియోగదారులకు సకాలంలో సిలిండర్లు అందేలా చూడాలి
- సిలిండర్ సరఫరా సమయాన్ని తిరిగి సాధారణ స్థితికి తీసుకురావాలి
- అన్న క్యాంటీన్ల కిచెన్లకు గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవు



**అమరావతి**

ఇరాన్ యుద్ధ ప్రభావం నేపథ్యంలో రాష్ట్రంలో వంటగ్యాస్ (ఎల్పీజీ) సరఫరా, నిల్వల పరిస్థితిపై ముఖ్యమంత్రి చంద్ర బాబు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. అమరావతి నుంచి ఆర్టీజీఎస్ ద్వారా వివిధ గ్యాస్ సరఫరా కంపెనీల ప్రతినిధులు, ఉన్నతాధికారులతో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఎల్పీజీ విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని ఆయన భరోసా ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్, ఐఓసీఎల్‌లకు చెందిన 1,154 ఏజెన్సీల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతోందని, 17,209 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ స్టాక్ అందుబాటులో ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివ రించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ఎల్పీజీ సిలిండర్లు బ్లాక్ మార్కెట్‌కు తరలకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. - మిగతా3లో

## వారిద్దరి కోసం బ్రిక్స్ అధ్యక్ష పదవి విలువను మోదీ తగ్గిస్తున్నారు

- భారత ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర విమర్శలు గుప్పించిన కాంగ్రెస్
- పశ్చిమాసియా సంక్షోభంపై ప్రకటన విడుదల చేయకపోవడంపై మండిపాటు





## దేశంలో ముడి చమురు కొరత లేదు

- 'సరఫరా గొలుసు సజావుగా పనిచేస్తోంది'
- పెట్రోల్ బంకులు యథావిధిగా పనిచేస్తున్నాయి : కేంద్రం
- దేశంలో ముడి చమురు కొరతపై కీలక ప్రకటన చేసిన కేంద్ర సర్కార్
- భారత్‌లో తగినంత పరిమాణంలో ముడి చమురు అందుబాటులో ఉందని వెల్లడి

## ముస్లింల అభివృద్ధి, సంక్షేమమే మా లక్ష్యం

- ఇఫ్తార్ విందులో సీఎం చంద్రబాబు
- ముస్లింలను ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి పథంలో నడిపించడమే తమ కూటమి ప్రభుత్వ లక్ష్యం
- పేదలకు సాయం చేయడమే ఖురాన్ ప్రవచించిన గొప్ప సూక్తి
- మహ్మద్ ప్రవక్త బోధనలను స్ఫూర్తిగా తీసుకుని పనిచేస్తున్నాం
- రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాల్లో ఇఫ్తార్ విందులు ఏర్పాటు
- గత పాలకులు జీవో 47 ద్వారా వక్ఫ్ బోర్డును వివాదాల్లోకి నెట్టారు



**విజయవాడ**

విజయవాడలో సోమవారం ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులందరికీ ఆయన రంజాన్ శు భాకాంక్షలు తెలియజేశారు. ముస్లింలను ఆర్థికంగా, రాజకీ యంగా అభివృద్ధి పథంలో నడిపించడమే తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. పేదలకు సాయం చేయడమే ఖురాన్ ప్రవచించిన గొప్ప సూక్తి అని, మహ్మద్ ప్రవక్త బోధనలను స్ఫూర్తిగా తీసుకుని పనిచే స్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజక వర్గాల్లో ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 21 నెలల కాలంలో మైనారిటీల సంక్షేమానికి అనేక పథకాలు అందించామని చంద్రబాబు వివరించారు. ఎన్టీఆర్ భరోసా కింద 4.38 లక్షల మంది ముస్లింలకు ఏటా రూ.3,511 కోట్లు అందిస్తున్నామని తెలి పారు. అదేవిధంగా, 4.5 లక్షల మంది విద్యార్థులకు 'తల్లికి వందనం' అందిస్తున్నామని, 19,215 మందికి పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్పుల కింద రూ.240 కోట్లు, దీపం పథకం ద్వారా 6.20 లక్షల కుటుంబాలకు రూ.158 కోట్లు ఖర్చు చేస్తున్నా మని పేర్కొన్నారు. 33,275 మందికి - మిగతా3లో

## నేనెలాంటి తప్పూ చేయలేదు

- పూర్తి వివరాలతో ప్రజల ముందుకు వస్తా: పుట్టా మహేశ్
- మొయినాబాద్ డ్రగ్స్ కేసుపై స్పందించిన ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్
- తనను కలవాలనుకున్న వారి విజ్ఞప్తి మేరకు విందుకు వెళ్లినట్లు వెల్లడి
- ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనని స్పష్టం



**విజయవాడ**

తాను ఎలాంటి తప్పూ చేయలేదని ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ ఓ వీడియో విడుదల చేశారు. హైదరాబాద్ మొయినాబాద్ డ్రగ్స్ కేసులో పట్టుబడి స్టేషన్? బెయిల్? పొందిన పుట్టా మహేష్? ఈ అంశంపై వివరణ ఇచ్చారు. తనను ఎప్పటి నుంచో కలవాలనుకున్న వారి విజ్ఞప్తి మేరకు వారిని కలిసేందుకే తాను మొయినాబాద్ విందుకు వెళ్లినట్లు తెలిపారు. అక్కడ తాను ఎలాంటి తప్పు చేయలేదని తేల్చి - మిగతా3లో

# రాజధాని రైతుల పోరాటం ఓ చరిత్ర

-మొదటిపేజీ తరువాయి

శ్రీరాములు స్మృతివనం నిర్మాణ పనుల్ని పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, స్ఫూర్తికి మారు పేరు పొట్టి శ్రీరాములు అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 58 రోజుల నిరాహారదీక్షకు చిహ్నంగా 58 అడుగుల విగ్రహం ఏర్పాటు చేశారని తెలిపారు. స్టాట్యూ ఆఫ్ లిబర్టీ, స్టాట్యూ ఆఫ్ యూనిటీ తరహాలో ఏపీలో స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్ ఉందని వ్యాఖ్యానించారు. పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకుని ఆయన్ను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. తెలుగువారికి గుర్తింపు కూడా లేని రోజుల్లో తెలుగు వారి సత్తా చాటిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియడారు. ప్రాణాలను లెక్క చేయకుండా తెలుగు వారి రాష్ట్రం కోసం పోరాడారన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగం తర్వాత భాషా ప్రయుక్త రాష్ట్రాలకు కేంద్రం నాంది పలికిందని సీఎం చంద్రబాబు చెప్పారు. ఐదు దశాబ్దాల్లో అనునిత్యం అనేక విషయాల్లో పొట్టి శ్రీరాములు గాంధీజీ స్ఫూర్తితో పోరాడారని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. భార్య, పిల్లలు చనిపోయిన తర్వాత బాధను దింగమింగి దేశం కోసం పోరాడారని ఉద్ఘాటించారు. దళితులకు ఆలయ ప్రవేశం కోసం 29 రోజుల నిరాహార దీక్ష చేశారని సీఎం తెలిపారు. పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని తెలుగు జాతి గుర్తు పెట్టుకోవాలన్నారు.

తెలుగు జాతి గతంలోనూ ఇప్పుడూ అనేక సమస్యలు ఎదుర్కొంటోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఆంధ్ర రాజధాని కర్నూలు, ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్?గా ఏర్పాటు చేసుకుని తెలుగు జాతి మనుగడ సాగించిందన్నారు. ఆ తర్వాత అమరావతి రాజధానిగా నవ్యాంధ్ర రాష్ట్రం ఏర్పడిందని చంద్రబాబు స్పష్టం చేశారు. 2019-24 మధ్య కాలంలో రాజధాని మూడు ముక్కలాటగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు రాజధానులన్నవారు, అసలు రాజధానే లేని పరిస్థితి తెచ్చారని దుయ్యబట్టారు. ఇప్పుడు ప్రజా రాజధానిగా అమరావతి అభివృద్ధి చెందుతోందన్నారు.

తెలుగు జాతి వివిధ సమయాల్లో విడిపోయి ఉంది, వివిధ సందర్భాల్లో కలిసి ఉందన్నారు. తెలుగు జాతికి రెండు రాష్ట్రాలు ఉన్నాయని గుర్తు చేశారు. రాజధానితో గత పాలకులు ఆటలాడటం బాధేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ముందుగా ఎవ్వరూ గుర్తించని విధంగానే, ఇక్కడి రైతుల త్యాగాన్ని కూడా గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. రైతుల త్యాగం ఓ స్ఫూర్తి, చరిత్ర అని గుర్తు చేసుకున్నారు. 2019-24 మధ్య కాలంలో రాజధాని రైతుల పోరాటం ఓ చరిత్రని కొనియాడారు.

అమరజీవి జలధార పేరుతో జలజీవన్ మిషన్ : భాష ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆద్యుడు పొట్టిశ్రీరాములు అని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. తెలుగు జాతి ఉనికి కోసం ఆత్మార్పణ చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అన్నారు. ఆంధ్రరాష్ట్రం స్వేచ్ఛా వాయువులు పీల్చుకోవటానికి కారకులైన మహనీయుడిని స్మరించుకోవటం అందరి బాధ్యత అని అన్నారు. త్యాగానికి ప్రతిరూపంగా 58 అడుగుల విగ్రహం రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయటం గొప్ప విశేషమన్నారు.

అమరజీవి జలధార పేరుతో జలజీవన్ మిషన్?ను రాష్ట్రంలో అమలు చేస్తున్నామని పవన్‌కల్యాణ్ వెల్లడించారు. నీరు తాగే ప్రతి ఒక్కరూ పొట్టిశ్రీరాములు పేరును స్మరించుకోవాలనే ఈ పేరు పెట్టామన్నారు. దాదాపు రూ.10వేల కోట్లతో 7వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అమరజీవి జలధార పేరుతోనే వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. పొట్టి శ్రీరాములు వారసులతో కూర్చుని కార్యక్రమంలో పాల్గొనటం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. రాజధాని నడిబొడ్డున 58 అడుగుల విగ్రహం ఏర్పాటుకు కృషి చేసిన చంద్రబాబు, లోకేశ్?లకు పవన్‌కల్యాణ్ అభినందనలు తెలిపారు.

**పొట్టి శ్రీరాములు పేరుతో ప్రత్యేక కాయిన్**

మరణం లేని గొప్ప శక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ ఆత్మగౌరవం ఈ స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైజ్ అని అన్నారు. తాను తెలుగువాడిని అని గర్వంగా చెప్పుకునే గౌరవం అందించిన మహనీయుడు పొట్టిశ్రీరాములు అని కొనియాడారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు అనతికాలంలోనే పొట్టిశ్రీరాములు విగ్రహం అమరావతిలో ఏర్పాటు చేశామని తెలిపారు. పొట్టి శ్రీరాములు చరిత్ర భావితరాలు గుర్తు పెట్టుకునేందుకే ఈ భారీ విగ్రహం ఏర్పాటు చేసుకున్నామని మంత్రి వివరించారు.

నిస్వార్థ పోరాటం చేసిన మహనీయుడు పొట్టిశ్రీరాములు అని అన్నారు. వస్తే రాష్ట్రం, పోతే ప్రాణం అన్నట్లుగా నిరాహార దీక్ష చేపట్టి ఆంధ్ర రాష్ట్రం సాధించారని గుర్తు చేశారు. భాషా ప్రయుక్త రాష్ట్రం ఏర్పాటు కోసం తొలి అడుగు వేసిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అన్నారు. ప్రపంచ చిత్ర పటాన్ని రూపొందించిన మర్కటర్ తరహాలో ఆంధ్ర రాష్ట్ర రూపానికి పొట్టిశ్రీరాములు కారకులయ్యారని తెలిపారు. పొట్టి శ్రీరాములు పేరుతో ప్రత్యేక కాయిన్ విడుదల చేసేందుకు కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నామని మంత్రి లోకేష్ తెలిపారు. అనంతరం తపాలా శాఖ రూపొందించిన అమరజీవి పొట్టి శ్రీరాములు పోస్టల్ కవర్?లను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్, మంత్రి లోకేశ్?లు ఆవిష్కరించారు. అమరావతి అభివృద్ధి, అమరజీవి పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో చేపట్టబోయే కార్యక్రమాలపై ఏవీ ప్రదర్శించారు.

# త్వరలో బీసీల రక్షణ చట్టం

బీసీ రక్షణ చట్టం అమలు దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు కూటమి ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేసింది. సంబంధిత ముసాయిదా రూకల్పనకు ఇప్పటికే పలుమార్లు బీసీ మంత్రులు, అధికారులు సమావేశమయ్యారు. చట్టంలో విధించబోయే శిక్షలు, న్యాయ రక్షణపై న్యాయనిపుణుల అభిప్రాయాలను ప్రభుత్వం ఇప్పటికే తీసుకుంది. సాధ్యమైనంత త్వరగా చట్టాన్ని అమల్లోకి తీసుకురావడానికి ప్రభుత్వం చురుగ్గా ప్రక్రియను నిర్వహిస్తోంది.




**హామీ ఇచ్చిన యువగళం**

రాష్ట్రంలో 138 వెనుకబడిన తరగతులకు చెందిన కులాలున్నాయి. అందులో కొంతమంది ఆర్థికంగా, సామాజికంగా వెనుకబాటుతనంతోపాటు అణచివేతకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో బీసీల రక్షణ చట్టంపై ఎప్పటి నుంచో విస్తృతంగా చర్చ సాగుతోంది. బీసీలకు రక్షణ చట్టం తెచ్చేందుకు కృషి చేస్తామని ఎన్నికల ప్రణాళికలో లోకేశ్ యువగళం పాదయాత్రలో తెలుగుదేశం పార్టీ హామీ ఇచ్చింది.

**రక్షణ చట్టం-2026**

ప్రభుత్వం ఏర్పడ్డాక పలు దఫాలుగా ఈ దిశగా చర్చలు సాగుతున్నాయి. తాజాగా విజయవాడలో మూడోసారి బీసీ మంత్రులు, అధికారులు సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. బీసీ వ్యక్తులపై జరుగుతున్న అన్యాయాలను నిరోధించేందుకు ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల రక్షణ చట్టం-2026ను ప్రభుత్వం తీసుకొస్తోంది.

**పూర్తి స్థాయిలో బిల్లు పర్యావేక్షణ**

ముసాయిదా బిల్లులో ముందుగా నేరాల నిర్వచనం, ప్రత్యేక న్యాయస్థానాల ఏర్పాటు, నేరాలకు విధించే శిక్షలు, బాధితులు, సాక్షుల రక్షణ, పునరావాస చర్యలను పొందుపర్చారు. బెదిరింపు, బహిష్కరణ, వివక్ష, బలవంతంగా గృహాన్ని ఖాళీ చేయించడం, ప్రజాస్థలాల్లో అడ్డుకోవడం, ప్రభుత్వ ప్రయోజనాలు నిరాకరించడం వంటి నేరాలకు ఎలాంటి శిక్షలు విధించాలన్న అంశంపై కసరత్తు చేస్తున్నారు. బిల్లుకు తుదిరూపు ఇచ్చే ముందు అవసరమైన మార్పులు చేపట్టేందుకు ప్రభుత్వం అన్ని అంశాలనూ పరిశీలిస్తోంది. బీసీలో రక్షణ చట్టం గురించి ఏదైతే ముసాయిదా ఉందో దాన్ని 5 జోన్?ల వారీగా, జీసీ సంఘాలతోనూ, బీసీ ప్రజా ప్రతినిధులతోనూ చర్చించి, మరొకసారి ముఖ్యమంత్రికి తెలియజేస్తాం. చట్టం అమలులోకి రావాలి కాబట్టి, న్యాయ నిపుణుల సూచనలు ఇచ్చారు. దాని ప్రకారం అందరితోనూ చర్చించి అమలులోకి తీసుకువస్తాం. ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా అమలు పరుస్తాం

**మొదటి రాష్ట్రంగా చరిత్ర సృష్టిస్తుంది**

ముందుగా బీసీలకు ఎలాంటి రక్షణ కావాలో కోరుతూ పలుమార్లు బీసీ సంఘాలతో అధికారులు సమావేశమయ్యారు. వారి నుంచి విలువైన సూచనలు, సలహాలు తీసుకున్నారు. బీసీ చట్టం అమలైతే ఈ చట్టాన్ని తెచ్చిన మొదటి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ చరిత్ర సృష్టించనుంది. బీసీలు సమాజంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులు. ఎక్కడ కూడా వారికి అసమానతలు లేకుండా, ఆస్తులకు కానీ, ప్రాణాలకు కానీ, అక్రమ కేసుల విషయంలో కానీ, దూషణ కానీ, సాంకేతికంగా కానీ, వివిధ బహిష్కరణలు లేకుండా వారికి సంపూర్ణ రక్షణ కల్పించాలని తెలుగు దేశం పార్టీ ఉద్దేశం. ఈ రక్షణ చట్టం ద్వారా వారికి అన్నీ వారికి సంబంధించిన హక్కులు కాపాడేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది

**కూటమి ప్రభుత్వం ప్రయత్నం**

బీసీ రక్షణ చట్టాన్ని సాధ్యమైనంత త్వరగా తెచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అన్నివర్గాల అభిప్రాయాలు తీసుకున్నాక బీసీ రక్షణ చట్టం రూపుదాల్చే అవకాశం ఉంది. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకునే దిశగా చర్యలు ముమ్మరం చేస్తుందనే చెప్పవచ్చు. దీంతో బీసీ వర్గానికి చెందిన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జనసేన వర్సెస్ టీడీపీ

**కాకినాడ :** పిఠాపురం నియోజకవర్గ శాశ్వత ఎమ్మెల్యేగా పవన్ కళ్యాణ్ ఉంటారని, ఆయన చేస్తున్న అభివృద్ధే అందుకు నిదర్శనమని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ అయ్యాయి. జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పిఠాపురంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీ ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పిఠాపురంలో ఇప్పటికే 60,000 మందితో జనసేన ఒక బలమైన కుటుంబంగా మారిందని, త్వరలోనే లక్ష సభ్యత్వాల మార్కును చేరుకుంటామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ కేవలం రాష్ట్ర స్థాయి నేత మాత్రమే కాదు, దేశ స్థాయి నాయకుడిగా ఎదిగారని కొనియాడారు. డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి బాబు కూడా పవన్ కళ్యాణ్ సేవలను కొనియాడుతూ, ఎంపీ వ్యాఖ్యలకు మద్దతు తెలిపారు.జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పిఠాపురంలో పార్టీ శ్రేణులు పండుగ వాతావరణాన్ని తలపించేలా వేడుకలు నిర్వహించాయి. ఉప్పాడ బస్టాండ్ వద్ద భారీ కేక్ కట్ చేసిన అనంతరం, పిఠాపురం నుండి గొల్లప్రోలు వరకు జనసైనికులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. గొల్లప్రోలులో అట్టహాసంగా జెండా ఆవిష్కరణ జరిగింది. రాజకీయ వేడుకలతో పాటు సేవా నిరతిని చాటుకుంటూ, పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, ఫైవ్ మెన్ కమిటీ సభ్యులు ఓదూరి కిషోర్ సహా భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.అయితే, ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ వ్యాఖ్యల వెనుక పిఠాపురం నియోజకవర్గంలో సాగుతున్న అంతర్గత రాజకీయ పోరు కారణమనే చర్చ నడుస్తోంది. ఇటీవల ఒక ప్రభుత్వ కార్యక్రమంలో ఫ్లెక్సీపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోటో చిన్నదిగా ఉండటంపై టీడీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే వర్మ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ అధికారులపై, జనసేన నేతలపై మండిపడ్డారు. ముఖ్యమంత్రికి ప్రాధాన్యత లేని చోట టీడీపీ కార్యకర్తలకు స్థానం ఎక్కడిదని ఆయన ప్రశ్నిస్తూ అక్కడి నుంచి వెళ్లిపోయిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కూటమి నాయకులు రాష్ట్ర స్థాయిలో కలిసి ఉన్నప్పటికీ, పిఠాపురంలో మాత్రం టీడీపీ, జనసేన నేతల మధ్య 'కోల్డ్ వార్' నడుస్తోందని స్థానికులు చర్చించుకుంటున్నారు. వర్మ అసహనానికి కౌంటర్ గానే ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ "శాశ్వత ఎమ్మెల్యే" వ్యాఖ్యలు చేశారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.పిఠాపురంలో శుక్రవారం జరిగిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో ప్రోటోకాల్ వివాదం చెలరేగింది. మున్సిపల్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోటో చాలా చిన్నదిగా ఉండటంపై మాజీ ఎమ్మెల్యే వర్మ తీవ్రంగా మండిపడ్డారు. అధికారులే కూటమి పార్టీల మధ్య చిచ్చుపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ మున్సిపల్ కమిషనర్‌ను నిలదీశారు. ఇది కేవలం తనను మాత్రమే కాకుండా, మూడు పార్టీల నాయకులను అవమానించడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. పిలిచి అవమానించడం తగదని సూచిస్తూ, అధికారుల తీరుకు నిరసనగా ఆయన సమావేశం మధ్యలోనే వెళ్ళిపోయారు. వర్మకు మద్దతుగా టీడీపీ కార్యకర్తలు కూడా అధికారుల వ్యవహారశైలిపై అభ్యంతరం వ్యక్తం చేశారు.పిఠాపురంలో వర్మ బలమైన నాయకుడు. గతంలో ఓసారి పార్టీ టికెట్ రాకపోతే ఆయన ఇండిపెండెంట్గా పోటీ చేసి గెలిచారు. పిఠాపురం నియోజకవర్గాన్ని బలమైన నియోజకవర్గంగా మార్చారు వర్మ. అయితే రాష్ట్ర స్థాయిలో పవన్ కళ్యాణ్ తో టిడిపికి పొత్తు అవసరం. గత అనుభవాల దృష్ట్యా పవన్ కళ్యాణ్ కు ఒక నియోజకవర్గం అవసరం వచ్చింది. అంతకుముందు ఎన్నికల్లో రెండు చోట్ల పోటీ చేసి ఓడిపోవడంతో 2024లో జాగ్రత్త పడ్డారు. అలా పిఠాపురం పై దృష్టి పడడంతో వర్మను సైడ్ చేయాల్సి వచ్చింది. బలమైన నాయకుడు కావడంతో ఆయన సాయం తీసుకోవాలని భావించి ప్రాధాన్యమిచ్చారు వర్మకు.. అయితే బలమైన హామీతోనే అప్పట్లో వర్మ పోటీ నుంచి తప్పుకున్నట్లు ప్రచారం ఉంది. కానీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీ కార్యరూపం దాల్చలేదు. దీంతో రోజురోజుకు వర్మలో అసహనం పెరుగుతోంది. టిడిపి నాయకత్వం సైతం వర్మ విషయంలో నిస్సహాయతతో ఉంది.ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత పిఠాపురం నియోజకవర్గం లో రాజకీయాలు ఒక్కసారిగా మారిపోయాయి. వర్మ కు ఎటువంటి నామినేటెడ్ పదవి దక్కలేదు. ఆపై పిఠాపురం నియోజకవర్గంలో అధికార పార్టీగా సరైన గౌరవం దక్కడం లేదు. ఈ తరుణంలో పిఠాపురంలో జనసేన వర్సెస్ టిడిపి అన్నట్టు పరిస్థితి మారింది. రాష్ట్రస్థాయిలో పొత్తు ఉండడం.. పవన్ కీలకంగా ఉండడం.. ఆయనకు కాదని వర్మకు పదవి ఇచ్చే అవకాశం లేకపోవడంతో రోజురోజుకు పరిస్థితి శృతిమించుతోంది. అయితే పిఠాపురంలో తనకే కాదు చంద్రబాబుకు కూడా విలువ లేదని చెప్పేందుకే వర్మ అలా చేసి ఉంటారన్న టాక్ కూడా పొలిటికల్ వర్గాల్లో ఉంది. ఇప్పటికే పిఠాపురం అనేసరికి రకరకాల వివాదం నడుస్తూనే ఉంటుంది. ఒకానొక దశలో వర్మ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిపోతారని కూడా ప్రచారం నడిచింది. పార్టీ కోసం కష్టపడిన తాను ఎందుకు గుడ్ బై చెబుతానని వర్మ ప్రశ్నించారు కూడా. అయితే తన ఆవేదనంత పార్టీ కోసమే అన్నట్టు ఇప్పుడు వర్మ ప్రవర్తన ఉంది. దీనిపై టిడిపి నాయకత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి.

## ముస్లింల అభివృద్ధి, సంక్షేమమే మా లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

ఆర్థిక చేయూత కింద రూ.193 కోట్లు అందించామని చెప్పారు. ఇమామ్‌లు, మౌజన్‌లకు గౌరవ వేతనాన్ని రూ.5 వేలు, రూ.10 వేలకు పెంచి రూ.180 కోట్లు అందించామని, బకాయిలుగా ఉన్న రూ.45 కోట్లను కూడా విడుదల చేస్తున్నామని ముఖ్యమంత్రి ప్రకటించారు. అర్హులైన ఇమామ్‌లను ప్రభుత్వ ఖాజీలుగా నియమించనున్నామని, వివాహ లైసెన్స్ గడువును 3 ఏళ్ల నుంచి 10 ఏళ్లకు పెంచుతున్నామని హామీ ఇచ్చారు. ఈ ఏడాది విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుంచే 347 మంది హజ్ యాత్రకు వెళ్లేలా ఏర్పాట్లు పూర్తిచేశామని గుర్తుచేశారు.

గత పాలకులు జీవో 47 ద్వారా వక్ఫ్ బోర్డును వివాదాల్లోకి నెట్టారని చంద్రబాబు విమర్శించారు. తమ ప్రభుత్వం ఆ జీవోను రద్దు చేసి, బోర్డుకు ఎన్నికలు నిర్వహించిందని, సుమారు 1500 వక్ఫ్ ఆస్తులపై సర్వే పూర్తి చేశామని తెలిపారు. వక్ఫ్ ఆస్తులను కాపాడి, వాటి ఫలాలను ముస్లింల సంక్షేమానికే వినియోగిస్తామని భరోసా ఇచ్చారు. నూర్ బాషా ఫెడరేషన్‌ను దూదేకుల ముస్లిం ఫైనాన్స్ కార్పొరేషన్‌గా మార్చి రూ.100 కోట్లు కేటాయించామన్నారు. మైనారిటీల సంక్షేమానికి తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను వివరిస్తూ, గత బడ్జెట్‌లో కేటాయించిన రూ.5,434 కోట్ల నుంచి ఈసారి రూ.6,090 కోట్లకు పెంచామని వెల్లడించారు. గత ప్రభుత్వం ఉర్దూ అకాడమీకి కేవలం రూ.1 లక్ష ఇస్తే, తాము రూ.7 కోట్లు మంజూరు చేశామన్నారు. ఉర్దూను రెండో అధికార భాషగా గుర్తించామని, కడప, విజయవాడ నగరాల్లో హజ్ హౌస్‌ల నిర్మాణం త్వరలో పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

## నేనెలాంటి తప్పూ చేయలేదు

-మొదటిపేజీ తరువాయి

చెప్పారు. తనపై వచ్చే ఎలాంటి వదంతులు నమ్మవద్దని ఈ సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కోరారు. ఏలూరు ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనని స్పష్టం చేశారు. పలు మీడియా ఛానళ్లు నారాధార కథనాలను ప్రచురిస్తున్నాయని ఎంపీ మహేశ్ అన్నారు. తనకు ఎటువంటి దురాలవాట్లు లేవని, ఏ తప్పు చేయలేదని వివరించారు. పోలీసు విచారణకు సహకరిస్తానని, పూర్తి వివరాలతో త్వరలో ప్రజల ముందుకు వస్తానని తెలిపారు.

"నేను ఎక్కడా కూడా ఏ విధమైన తప్పు చేయలేదు. ఎప్పటి నుంచో తనను కలవాలనుకున్న వారి విజ్ఞప్తి మేరకు వారిని కలిసేందుకే తాను మొయినాబాద్ విందుకు వెళ్లాను. కానీ సామాజిక మాధ్యమాల్లో, మీడియా ఛానళ్లలో వచ్చే వదంతులను ఎవరూ నమ్మొద్దని ఈ సందర్భంగా అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. నాకు ఎటువంటి దురాలవాట్లు లేవు. ఏలూరు ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయను. పోలీసు విచారణకు సంపూర్ణంగా సహకరిస్తాను. పూర్తి వివరాలతో త్వరలో ప్రజల ముందుకు వస్తాను".

ముగ్గురు నిందితులకు 14 రోజుల రిమాండ్: హైదరాబాద్ మొయినాబాద్ డ్రగ్స్ కేసులో ముగ్గురు నిందితులైన పైలట్ రోహిత్‌రెడ్డి, రితేశ్? రెడ్డి, నమిత్ శర్మలకు న్యాయస్థానం 14 రోజుల రిమాండ్?ను విధించింది. దీని ప్రకారం ముగ్గురు నిందితులకు ఉప్పర్‌పల్లి జడ్జి రిమాండ్ విధించారు. అనంతరం ముగ్గురు నిందితులను చంచల్‌గూడ జైలుకు పోలీసులు తరలించారు. మొయినాబాద్ డ్రగ్స్ కేసులో ఆదివారం ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్‌కు స్టేషన్ బెయిల్ మంజూరైంది. అనంతరం మహేశ్?కు నోటీసులు ఇచ్చి పోలీసులు విడిచిపెట్టారు. మొయినాబాద్ డ్రగ్స్ కేసులో ఆరుగురికి పాజిటివ్ వచ్చినట్లు ఆదివారం ఉదయం ఈగల్ బృందం ఎస్పీ గిరిధర్ వెల్లడించారు. అయితే ఇందులో మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి, ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్‌తోపాటు రితేశ్‌రెడ్డి, నమిత్, కౌశిక్ రవి, అర్జున్‌రెడ్డిలకు పాజిటివ్ వచ్చినట్లు తెలిపారు.

అదే విధంగా శనివారం రాత్రి చేసిన ర్యాపిడ్ పరీక్షలో ఎంపీ పుట్టా మహేశ్‌కు నెగిటివ్ వచ్చిందనీ, కానీ రక్త పరీక్షలో మాత్రం పాజిటివ్ వచ్చిందని ఎస్పీ గిరిధర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ క్రమంలో మహేశ్‌కుమార్‌కు స్టేషన్ బెయిల్ మంజూరు చేయడం గమనార్హం.

చంద్రబాబు ఆగ్రహం: ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్??పై వచ్చిన ఆరోపణలపై తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ మొయినాబాద్ డ్రగ్స్ కేసులో ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ పట్టుబడిన అంశంపై నివేదిక ఇవ్వాలని సీఎం చంద్రబాబు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును ఆదేశించారు. పుట్టా మహేశ్‌పై వచ్చిన ఆరోపణలను సీఎం సీరియస్‌గా తీసుకున్నారు. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఇప్పటికే ఆయన్ను అధిష్ఠానం ఆదేశించింది. ఈ ఘటనపై మహేశ్‌కు నోటీసులు ఇవ్వాలని పల్లా శ్రీనివాసరావును చంద్రబాబు ఆదేశించారు. డ్రగ్స్ వంటి ఘటనల్లో ఎవరున్నా ఉపేక్షించేది లేదన్నారు. వ్యక్తులు, నేతల బలహీనతలు, తప్పులకు పార్టీ నష్టపోయే పరిస్థితి రానివ్వొద్దని చెప్పారు. షోకాజ్ నోటీసులు : ఎంపీ పుట్టా మహేశ్‌కు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. మొయినాబాద్ డ్రగ్స్ ఘటనను పార్టీ సీరియస్‌గా తీసుకున్నట్లు అందులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై 5 రోజుల్లో లిఖితపూర్వక వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. సమగ్ర నివేదిక వచ్చే వరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలన్నారు. మహేశ్ ఇచ్చే వివరణ ఆధారంగా అధిష్ఠానం చర్యలు తీసుకుంటుందని పల్లా శ్రీనివాసరావు వెల్లడించారు.

## రాష్ట్రంలో ఎల్పీజీ విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

-మొదటిపేజీ తరువాయి

గ్యాస్ డెలివరీ సమయంలో సిలిండర్ల దుర్వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని, వినియోగదారులకు సకాలంలో సిలిండర్లు అందేలా చూడాలని స్పష్టం చేశారు. సిలిండర్ సరఫరా సమయాన్ని తిరిగి సాధారణ స్థితికి తీసుకురావాలని సూచించారు.

అన్న క్యాంటీన్ల కిచెన్లకు గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవని అధికారులు తెలపగా.. ఆసుపత్రులు, పాఠశాలలు, దేవాలయాల్లో రోజువారీ కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎల్పీజీ వినియోగాన్ని తగ్గించే దిశగా హోటళ్ల అసోసియేషన్లతో సంప్రదింపులు జరపాలని సూచించారు. త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు కేంద్రం నుంచి అదనపు ఎల్పీజీ కేటాయింపులు జరగనున్నట్లు అధికారులు వెల్లడించారు.

భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఎల్పీజీకి ప్రత్యామ్నాయంగా పైప్‌లైన్ గ్యాస్, ఇండక్షన్ స్టవ్‌ల వాడకాన్ని ప్రోత్సహించే అంశాన్ని పరిశీలించాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఇకపై రాష్ట్రంలోని ఎల్పీజీ నిల్వలు, బుకింగ్‌లు, సరఫరాపై ప్రతిరోజూ పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.

## జగన్ సొంత రాజకీయాలు...

**విజయవాడ :** వైసీపీ అధినేత జగన్ కోటరీని పక్కన పెట్టాలని ఆ పార్టీలో .. పై స్థాయి నేతల నుంచి కింది స్థాయి క్యాడర్ వరకూ కోరుకుంటున్నారు. జగన్ నేరుగా అందరితో టచ్ లో ఉండకపోవచ్చు కానీ అసలు మొత్తం ఆయన తరపున కోటరీలోకీలక వ్యక్తులుగా చెలామణి అవుతున్న నేతలే చక్కబెడుతున్నారు. జగన్ కు తెలుస్తుందో లేదో కూడా క్యాడర్ కు తెలియడం లేదు. అయితే రెండు రోజుల కిందట జరిగిన ఆవిర్భావ దినోత్సవం రోజున కొద్ది సేపే అయినా స్క్రిప్ట్ లేకుండా ప్రసంగించడం, ఆ కార్యక్రమంలో ఆయన పక్కన కోటరీ నేతలెవరూ లేకపోవడం పార్టీ క్యాడర్ లో ఆశలు నింపుతోంది. వైసీపీ ఆవిర్భావ దినోత్సవం వేదికగా జగన్ తీరులో కనిపిస్తున్న మార్పు ఇప్పుడు ఆ పార్టీలో హాట్ టాపిక్ అయ్యింది. సాధారణంగా జగన్ అంటేనే చుట్టూ ఒక ప్రత్యేక కోటరీ ఉంటుంది. ఆ కోటరీని దాటుకుని సామాన్య కార్యకర్త వెళ్లడం అసాధ్యమనే ముద్ర పడిపోయింది. గత ఐదేళ్లుగా జగన్ తీసుకున్న అనేక నిర్ణయాల్లో ఆ ముగ్గురు నలుగురు కీలక నేతల పాత్రే ఎక్కువగా ఉందనే అసహనం పార్టీలో ఉంది. క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులు జగన్ దృష్టికి వెళ్లకుండా ఈ కోటరీ అడ్డుపడుతోందని సీనియర్ నేతలు సైతం లోలోపల మదనపడుతున్నారు. ఎన్నికల ఫలితాల తర్వాత ఈ అసంతృప్తి మరింత పెరిగింది. కోటరీకి ఉన్న అతి సాన్నిహిత్యం వల్ల పార్టీ నేతల మధ్య దూరం పెరిగిందని క్యాడర్ గట్టిగా నమ్ముతోంది. ఇప్పుడు జగన్ ఈ వర్గాన్ని పక్కన పెడుతున్నట్లు కనిపిస్తుండటం కార్యకర్తలకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తోంది. సాధారణంగా జగన్ ప్రసంగాలు పక్కాగా రాసి పెట్టుకున్న కాగితాల చుట్టూ సాగుతుంటాయి. కానీ ఆవిర్భావ దినోత్సవం నాడు ఆయన ఏ కాగితం చూడకుండా మనసులో ఉన్నది మాట్లాడారు. ఇది నాయకత్వ శైలిలో మార్పును సూచిస్తోంది. నేరుగా ప్రజలతో కార్యకర్తలతో కనెక్ట్ అవ్వాలంటే మధ్యలో సలహాదారులు ఉండకూడదని జగన్ గుర్తించినట్లు కనిపిస్తోంది. కోటరీ చెప్పే లెక్కల కంటే కార్యకర్తల ఆవేదన వింటేనే పార్టీకి పూర్వవైభవం వస్తుందని ఆయన భావిస్తున్నట్లు

# గోకవరం సీహెచ్‌సీలో ఆరోగ్య అవగాహన కార్యక్రమం.

### బీపీ, షుగర్ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలి: డా. వైశాలి.



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) మార్చి 16::** పత్రికా సమాచారం గోకవరం మండలం గోకవరం సి. హెచ్. సి నందు సూపరింటెండెంట్ డా. రామలక్ష్మి అధ్యక్షతన "ఎన్. సి. డి. సి. డి విభాగానికి" ఇటీవల నూతనం గా వచ్చిన డా.జి. వైశాలి రోగులనుద్దేశించి ఆరోగ్యవిద్య మరియు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా డా. వైశాలి మాట్లాడుతూ ఆసుపత్రి కి వచ్చే రోగులు విధిగా పరీక్షలు చేయించుకోవాలని మందులతో పాటు మంచి ఆరోగ్య అలవాట్లు పాటించాలని బి. పి, షుగర్, గుండె జబ్బులకు ప్రారంభ సమయములోనే నిర్ధారణ చేయించు కోవాలని పరిస్థితులు తీవ్రమైన తర్వాత అనారోగ్యం తీవ్రమై ఇబ్బందులకు గురవుతారని తెలిపారు. మరియు ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి క్యాన్సర్ సర్వే నిర్వహిస్తున్నారని ప్రతీ ఒక్కరూ సహకరించి వారి ఆరోగ్య స్థితిగతులను వివరాలను తెలుపాలని తెలిపారు. సూపరిండెంట్ డా. రామలక్ష్మి మాట్లాడుతూ ప్రతీ పేషెంట్ వారి అనారోగ్య వివరాలు మందులు ఒక చిన్న నోటుబుక్ లో నమోదు చేయించుకొని క్రమముగా వచ్చినపుడు తీసుకొని వచ్చినచో రోగి వివరాలు పూర్తిగా తెలిసికొనుటకు అవకాశ ముండునని తద్వారా మంచి సేవలు అందించగలమని సంక్రమిత, అసంక్రమిత విభాగం నకు సంబంధించి అందించే సేవలు ఉపయోగించు కోవాలన్నారు .ఈకార్య క్రమములో సి. హెచ్. సి స్టాఫ్ నర్స్ లు నయోమి, సౌజన్య మరియు జి. కొత్తపల్లి పి. హెచ్. సి నుండి ఎమ్. పి. హెచ్. ఏలు పవన్, రమణ పాల్గొన్నారు.

# ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి.



**చింతూరు మార్చ్ 16. ప్రజా జ్యోతి :** తెలుగు ప్రజల కోసం ప్రత్యేక రాష్ట్రాన్ని కాంక్షిస్తూ పొట్టి శ్రీరాములు చేసిన 58 రోజుల అమరణ నిరాహార దీక్షకు నివాళిగా సోమవారం మొహమ్మద్ జమాల్ ఖాన్ టిడిపి మండల అధ్యక్షులు వారి ప్రాంగణంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1952 డిసెంబర్ 15వ తేదీ అర్ధరాత్రి 11 గంటల 22 నిమిషాల సమయంలో 58 రోజుల కఠోర ఉపవాస దీక్ష అనంతరం పొట్టి శ్రీరాములు తుదిశ్వాస విడిచారని అప్పటికి ఆయన శరీరం పూర్తిగా సుస్కించి పోయిందని ఆకలి బాధకు తాళలేక ఆయన ఎన్నోసార్లు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం నరకం చేసి చూశారని ఆయన త్యాగ ఫలితమే నేడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పడి సగర్వంగా మనమందరం తల ఎత్తుకొని తిరుగుతున్నామని మద్రాస్ రాష్ట్రంలో కలిసి ఉన్నప్పుడు అనేక రకాల ఇబ్బందులకు గురి అయ్యామని పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే నేడు ఆంధ్రులుగా గర్విస్తున్నామని ఆయన ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు కొనియాడారు. లక్ష సాధనలో వెనుకంజ వేయకుండా ఆనాటి పాలకులకు ఎదిరించి రాష్ట్రాన్ని సాధించిన ఏకైక వ్యక్తి పొట్టి శ్రీరాములు ప్రాణాలు సైతం తృణప్రాయంగా ధారపోసారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టిడిపి అధ్యక్షులు మొహమ్మద్ జహంగీర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు పీ సాల్మన్ రాజు, కట్ట శంకర్, ఎండి రియాజ్, షేక్ షరీఫ్, జ్ఞాన సుందర్ బాబు పాల్గొన్నారు.

## పుట్టినఊరికి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు"పదవ తరగతి" ఉత్తీర్ణత సాధించి పేరుప్రతిష్టలు తేవాలి!....

ఎస్.డి,సర్పరాజ్!....



**వి.ఆర్.పురం,మార్చి16(ప్రజాజ్యోతి)**పుట్టిపెరిగినఊరికి,జన్మనిచ్చిన తల్లిదండ్రులకు కోసం పదవ తరగతి,ఉత్తీర్ణత సాధించితే!మనం అనుకున్నవిజయతీరాలను సులభంగాచేరుకునే అవకాశం ఉంటుందని,ఎస్.డి,సర్పరాజ్,విద్యార్థినీ,విద్యార్థులకు సూచించారు. సోమవారం,పోలవరం జిల్లా!వరరామచంద్రాపురం,మండలం రేఖపల్లి,కస్తూరిబాగాంధీ స్కూల్లో పదో తరగతి విద్యార్థినిలకు ఫ్యాడ్,పెన్నులు,పంపిణీ చేసిశుభాకాంక్షలు తెలియజేశారు.ఈసందర్భంగా ఎస్.డి సర్పరాజు,మాట్లాడుతూ విద్యార్థులతల్లిదండ్రులు ఎంతో కష్టంచేస్తూ మాబిడ్డలు బాగా చదివి మంచిపొజిషన్లో ఉండాలని కోరుకుంటారు.వారికలలను నిజం చేయాలని విజ్ఞప్తిచేశారు.ఈరోజు మీరురాసేపరీక్ష మీ భవిష్యత్తును,నిర్ణయిస్తుందని మంచిమార్కులు సాధించి కస్తూరి బాగాంధీ,స్కూలుకు పేరుప్రతిష్టలు తీసుకురావాలని తద్వారా మండలానికి మంచిగుర్తింపు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.మేముచేసే ఈచిన్న ప్రయత్నంమీకు అద్భుతమైన అవకాశాలకు దారిచూపిస్తుందని,వివరించారు. ఇష్టంతోపరీక్షలురాస్తే విజయంసాధించి తీరుతారని, ఆశీస్సులుఅందజేశారు. శ్రీరామగిరి ,దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు,మాజీ జడ్పీ.టి.సి ముత్యాల రామారావు, మాట్లాడుతూ,నేటి విద్యార్థులే రేపటిగొప్ప పౌరులుగా వివిధహోదాల్లో ఉండాలని ఆశీర్వదించారు.మీరుమంచి ఆశయంతోపరీక్షలురాసి మంచి మార్కులు సాధించాలని దీవించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు మామిడి రాజు, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సవలం రాజేంద్రప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.మనో ధైర్యాన్ని ఆత్మవిశ్వాసాన్ని నింపుతూప్రతి విద్యార్థినికి గుర్తుచేస్తూ పదోతరగతి ఎంత ప్రాముఖ్యత వివరించివారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఒప్పంద ఉపాధ్యాయుల గళం.. కాక.లక్ష్మయ్యకు పట్టం!

### క్రమబద్ధీకరణ సవరణ కోసం సమరశంఖం..

### నూతన రాష్ట్ర కార్యవర్గ బాధ్యతల స్వీకారం!



**ఎటపాక, మార్చి 16 (ప్రజాజ్యోతి):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గిరి జన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల ఒప్పంద నివాస ఉపాధ్యాయుల సంక్షేమ సంఘం రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా పోలవరం జిల్లా ఎటపాక మండలం మాధవరావుపేట గ్రామానికి చెందిన కాక. లక్ష్మయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం విజయవాడలోని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ కార్యాలయంలో సంఘ ప్రధాన కార్యదర్శి డి. మోహన్ అధ్యక్షతన రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి వచ్చిన సంఘ నాయకులు, ప్రతినిధులు హాజరై ఒప్పంద ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. సంఘ గౌరవ అధ్యక్షులు పోసి బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో క్రమబద్ధీకరణకు దూరమైన 1268 మంది ఉపాధ్యాయులకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం ద్వారా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సర్వోన్నత న్యాయస్థానం మరియు ఉన్నత న్యాయస్థానం ఒప్పంద ఉద్యోగుల విషయంలో ఇచ్చిన మార్గదర్శకాలను అనుసరించి ఉద్యోగ భద్రత సాధించే వరకు పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. మాజీ రాష్ట్ర అధ్యక్షులు టి. రమేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి బలమైన సంఘం అవసరమని, అందరూ ఐక్యంగా ఉండాలని సూచించారు. మాజీ కోశాధికారి కె. కృష్ణమూర్తి దొర మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ఒప్పంద ఉద్యోగుల పట్ల సానుకూలంగా ఉందని, ఈ అవకాశాన్ని వినియోగించుకుని క్రమబద్ధీకరణ సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా కాక. లక్ష్మయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లక్ష్మయ్య గతంలో వరరామచంద్రాపురం మండల బాధ్యుడిగా, చింతూరు గిరిజన అభివృద్ధి సంస్థ అధ్యక్షుడిగా, తూర్పుగోదావరి జిల్లా ఎన్నికల అధికారిగా, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం కలిగి ఉన్నారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కాక. లక్ష్మయ్య మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న 1268 మంది ఒప్పంద ఉపాధ్యాయుల క్రమబద్ధీకరణ కోసం 2023 నాటి జీవో నంబర్ 114కు సవరణలు చేయించే దిశగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు. డీఎస్సీ పరీక్ష నుంచి మినహాయింపు ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అలాగే కనీస వేతన శ్రేణిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కరువు భత్యం, ఇంటి అద్దె భత్యం, వార్షిక వేతన పెంపుదల వంటి ప్రయోజనాలు అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.తనను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకున్న సంఘ స భ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో రాష్ట్రంలోని ప లు జిల్లాల ప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాలకొల్లు కళా పరిషత్ నాటిక పోటీలలో ఉత్తమ ప్రదర్శనగా "అమ్మ చెక్కిన బొమ్మ"





### ద్వితీయ ఉత్తమ ప్రదర్శనగా

### "ఖరీదైన జైళ్ళు,"తృతీయ ఉత్తమ ప్రదర్శనగా "సహన"

**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. మార్చి 16.** పాలకొల్లు కళాపరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 13 14 15 తేదీలలో పాలకొల్లు అడబాల దియేటర్ ప్రాంగణంలో కళా వేదికపై నిర్వహించిన జాతీయ స్థాయి నాటికల పోటీలలో ఉత్తమ ప్రదర్శనగా గోవాడ క్రియేషన్స్ హైదరాబాద్ వారి అమ్మ చెప్పిన బొమ్మ బహుమతి పొందింది. ద్వితీయ ఉత్తమ ప్రదర్శనగా చైతన్య కళాభారతి కరీంనగర్ వారి ఖరీదైన జైళు ళ్ళ, తృతీయ ఉత్తమ ప్రదర్శనగా అభినయ ఆర్ట్స్ గుంటూరు వారి సహన ,జ్యూరీ ప్రదర్శన గా ఉషోదయ కళా నికేతన్ కట్రపాడు వారి మంచి మనసులు బహుమతులు పొందాయి. ఉత్తమ నటుడు గా దేవుని చూశా నాటికలో గవరయ్య పాత్ర గారి గంగోత్రి సాయి ,ఉత్తమ నటిగా ఖరీదైన జైళ్ళు నాటికలో రేయమ్మ పాత్రధారిణి బి.నాగరాణి, ప్రతి నాయకునిగా సహన నాటికలో గుణ వర్ధన్ పాత్రధారి అద్దేపల్లి లక్ష్మణ శాస్త్రి , ఉత్తమ హాస్యనటునిగా నువ్వో సగం నేనో సగం నాటికలో రంగారావు పాత్రధారి టి సుబ్బారావు బహుమతులు అందుకున్నారు. ద్వితీయ ఉత్తమ నటుడుగా మమ్మల్ని బ్రతకనివ్వండిలో ముత్యాలు పాత్రధారి ఈ పవన్ కుమార్, ద్వితీయ ఉత్తమ నటిగా అమ్మ చెక్కిన బొమ్మ నాటికలో అనసూయ పాత్రధారిని జ్యోతిరాజ్ భీ శెట్టి, ఉత్తమ క్యారెక్టర్ నటునిగా అమ్మ చెక్కిన బొమ్మలో శిశి పాత్రధారి భాను ప్రకాష్, క్యారెక్టర్ నటిగా సహన నాటికలో సహన పాత్రధారిణి కుసుమసాయి బహుమతులు అందుకున్నారు. ఉత్తమ రంగాలంకరణ దేవుణ్ణి చూసా, ఉత్తమ సంగీతం పి. లీలా మోహన్, ఉత్తమ మేకప్ పి శేషగిరి, జ్యురి బహుమతులు దేవుని చూశా లో ధర్మకర్త పాత్రధారి పి రంగనాయకులు ,నువ్వో సగం నేనో సగం నాటికలో ప్రసాద్ పాత్రధారి ఏ పూరి శ్రీనివాస్ బహుమతులు అందుకున్నారు .న్యాయ నిర్ణీతలుగా లండ రుద్ర మూర్తి భిలాయి, గెద్ద వరప్రసాద్ విజయనగరం, గుత్తు చిన్నారావు శ్రీకాకుళం వ్యవహరించారు. మూడవ రోజు జరిగిన సభా కార్యక్రమంలో డాక్టర్ నిమ్మల రామానాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కళా పరిషత్ అధ్యక్షులు కె వి కృష్ణ వర్మ సభకు అధ్యక్షత వహించగా ఈ సందర్భంగా కళా పరిషత్ మంత్రి నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా భీమవరం చైతన్య భారతి సంగీత, నృత్య నాటక పరిషత్ అధ్యక్షులు రాయప్రోలు భగవాన్, సమాజ సేవకులు,కామిశెట్టి అయ్యప్పనాయుడు లను సన్మానించారు.గౌరవాధ్యక్షులు మేడికొండ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి మానాపురం సత్యనారాయణ, ఉపాధ్యక్షులు విటాకుల రమణ ,కార్యదర్శి జక్కంపూడి కుమార్, కోశాధికారి కొనిజేటి గుప్త, సహాయ కార్యదర్శి రెడ్డి వాసు లు నాటిక పోటీలలో ఉత్తమ ప్రథమ, ద్వితీయ, తృతీయ ప్రదర్శనలకు పారితోషికం బహుమతులను మెమంటోలను, వివిద విభాగాలలో నటులకు మెమంటోలను అందచేశారు. కార్యవర్గ సభ్యులు షేక్ పీర్ సాహెబ్,కొల్లి కొండ ప్రసాద్, నడపన శ్రీనివాస్ , జిఎస్ఎన్ రవి, బుద్దాల వెంకట రామారావు, వంగా నరసింహారావు, జవ్వాదిశ్రీనివాస్, కె ఎస్ ఎస్ గోపాలకృష్ణ, అంబటి మురళీకృష్ణ, రాజా తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాతృశ్రీ గుబ్బాలమ్మ అమ్మవారి జాతర ఏర్పాట్లలో నిమగ్నమైన ఆలయ కమిటీ

### ఆలయ అభివృద్దే ప్రధానమన్న ఆలయ చైర్మన్ ఆచంట రాజు



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) మార్చి 16::**గోకవరం గ్రామ దేవత మాతృశ్రీ గుబ్బాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవముల ఏర్పాట్లు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. కూటమి ప్రభుత్వంలో స్థానిక శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో ఏర్పాటు కాబడిన ఈ కమిటీ మొదట సంవత్సర ఉత్సవాలను ఘనంగా నిర్వహించి గ్రామ ప్రజల మన్ననలను పొందారు. అదేవిధంగా ఈ సంవత్సరం ఉత్సవాలకు ముమ్మర ఏర్పాట్లలో నిమగ్నమైనారు.చైర్మన్ ఆచంట రాజు ఆధ్వర్యంలో గుబ్బాలమ్మ ఆలయ కమిటీ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ముందుకు సాగుతున్నారు.ఇందులో భాగంగా సోమవారం ఆలయ కమిటీ చైర్మన్ ఆచంట రాజు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈనెల 18 నుండి 23వ తేదీ వరకు గ్రామదేవత గుబ్బాలమ్మ జాతర మహోత్సవాలు ఎంతో ఘనంగా జరగనున్నవని, గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మరింత ఘనంగా ఉత్సవాలను జరుపుతామన్నారు.గరగ నృత్యములతో, గొప్ప బాణాసంచాతో, జానపద, పౌరాణిక నృత్యములతో, రంగురంగుల విద్యుత్ దీపాలంకరణ వెలుగులలో , అకాడమీ ఆటలతో, ఆర్కెస్ట్రా మ్యూజిక్ లతో ఈ జాతర అంగరంగ వైభవంగా నిర్వహించడానికి సకల ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు.26వ తారీఖున అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గొప్ప అన్నదానం నిర్వహించబడుతుందన్నారు. 1972లో గ్రామ దేవత ఉత్సవాలు ప్రారంభమైనవని తొలినాళ్ల నుండి ఇప్పటివరకు దినదినాభివృద్ధి చెందుతూ గోకవరం గుబ్బాలమ్మ జాతరకు భక్తులు విశేషంగా పెరిగారన్నారు. కోరిన కోరికలు తీర్చే దేవత ఈ గుబ్బాలమ్మ అమ్మవారిని, గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం భక్తులు పెరిగే అవకాశముందని, అమ్మవారి దర్శనంనకు వచ్చే భక్తుల కోసం సకల ఏర్పాట్లు సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమంలోవైస్ చైర్మన్ ముప్పిడి నాగేశ్వరరావు, వైస్ చైర్మన్గన్నెడ్డి సన్యాసిరావు,సెక్రటరీ ముమ్మిడివరపు నారాయణరావు, కమిటీ మెంబర్ యాళ్ల నాగేశ్వరరావు (శేషు), వెన్ను వీరబాబు,మామిడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర వైద్యానికి సీఎం సహాయనిధి నుంచి భారీ ఆర్థిక తోడ్పాటు

### -చిన్నారుల చికిత్సకు అండగా ప్రభుత్వం రూ.10 లక్షల మంజూరు.

### -ఎమ్మెల్యే శిరీషదేవి ప్రయత్నాలతో కవల చిన్నారులకు సీఎం సహాయం





**మోతిగూడెం ప్రజాజ్యోతి మార్చి 16 :**పోలవరం జిల్లా డొంకరాయి ఎంపీటీసీ కరకా వెంకటరమణ కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్ ) నుంచి రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందింది. వెంకటరమణ కుమారుడు ప్రేమకిరణ్, కోడలు రత్న దంపతులకు 2025 నవంబర్‌లో కవల పిల్లలు జన్మించారు. అయితే పుట్టినప్పుడు తక్కువ బరువు ఉండటం, ఇతర ఆరోగ్య సమస్యలు ఉండటం వల్ల అత్యవసర వైద్యం అవసరమైంది. దీంతో విశాఖపట్నంలోని రెయిన్‌బో ఆసుపత్రిలో చిన్నారులకు చికిత్స అందించారు. దీర్ఘకాలం వైద్యం చేయాల్సి రావడంతో కుటుంబం లక్షలాది రూపాయలు ఖర్చు చేసి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంది.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి ప్రేమకిరణ్‌ను ఫోన్‌లో పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం గత నెలలో జరిగిన బడ్జెట్ సమావేశాల సమయంలో స్వయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని వివరించి, ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తులు అందజేశారు.దీనిపై వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి చిన్నారుల వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.10 లక్షలు మంజూరు చేశారు. ఈ చెక్కును ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి డొంకరాయి ఎంపీటీసీ కరకా వెంకటరమణకు అందజేశారు.ఈ సందర్భంగా ప్రేమకిరణ్ రత్న దంపతులు, తల్లిదండ్రులు జయకుమారి, వెంకటరమణ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే శిరీషదేవికి కృతజ్ఞతలు తెలిపారు. చిన్నారుల వైద్యం కోసం ఇప్పటికే భారీగా ఖర్చు చేసి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సమయంలో ప్రభుత్వం అందించిన ఈ సహాయం తమకు ఎంతో ఊరట కలిగించిందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే శిరీషదేవి ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సహాయం అందేలా చేసినందుకు ఎంపీటీసీ వెంకటరమణ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# రైతును రాజుగా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### ఎటపాకలో ఉత్సాహంగా 'రైతన్న! మీ కోసం' వారోత్సవాల ప్రారంభం

### 'అన్నదాత సుఖీభవ'తో రైతులకు పెట్టుబడికి భారీ ఊరట

### ఆధునిక సాంకేతికతతో సాగు ఖర్చులు తగ్గించుకోవాలి: బొల్లా పుల్లయ్య

### డ్రోన్లు, సూక్ష్మ సేద్యంతో అధిక దిగుబడులు సాధించాలి: కణితి మధు

### పథకాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు



**ఎటపాక, మార్చి 16 (ప్రజాజ్యోతి):** వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతును నిజమైన రాజుగా చూడటమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి కణితి మధు పేర్కొన్నారు. సోమవారం ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీలో 'రైతన్న! మీ కోసం' వారోత్సవాల కార్యక్రమాన్ని వారు ఉత్సాహంగా ప్రారంభించారు. కూటమి ప్రభుత్వ ప్రతిష్టాత్మక సూపర్ సిక్స్ పథకాలలో భాగమైన 'అన్నదాత సుఖీభవ' కింద రైతుల ఖాతాల్లో నగదు జమ అయిన నేపథ్యంలో, పథకాలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బొల్లా పుల్లయ్య మాట్లాడుతూ.. ప్రతి రైతుకు సాగునీటి భద్రత కల్పించడంతో పాటు మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆధునిక అగ్రి-టెక్ వినియోగంతో సాగు ఖర్చులను తగ్గించుకోవాలని రైతులకు సూచించారు. 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా లబ్ధి పొందిన రైతులను నాయకులు అభినందించారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని కోరారు. వ్యవసాయంలో సాంకేతిక విప్లవానికి దోహదపడే విధంగా డ్రోన్ల వినియోగం, సబ్సిడీపై వ్యవసాయ యంత్రాల సరఫరా వంటి అంశాలను కూడా రైతులకు వివరించారు. నీటి పొదుపు కోసం సూక్ష్మ సేద్యం (బిందు సేద్యం)ను అమలు చేస్తే 40--50 శాతం వరకు నీటిని ఆదా చేయడంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు. రైతుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఉండిటి రమేష్, సుక్య, సచివాలయ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ విభాగం ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాల పట్ల అన్నదాతలు హర్షం వ్యక్తం చేశారు.

# రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా రైతులకు కరపత్రాలు అందజేత.



**చింతూరు మార్చి 16 ప్రజా జ్యోతి :** ఆత్మీయులైన అన్నదాతలకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతన్న మీకోసం అనే కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని నిమ్మలగూడెం గ్రామంలో ఏర్పాటుచేసిన స్థానిక రైతుల అవగాహన సదస్సులో టిడిపి మండల అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్రంలోని ప్రతి కర్షకుడి కష్టానికి ఫలితంగా వారితో కలిసి నడవాలని రాష్ట్ర ఆర్థిక సౌధానికి మూలస్తంభం వ్యవసాయ రంగమేనని వ్యవసాయం ఉద్యాన పశుసంవర్ధక మత్స్య రంగాలు రాష్ట్ర జిఎస్ డీపీలో 35 శాతం వరకు వాటా అందిస్తున్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించే దిశగా అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు ప్రభుత్వం పూర్తి చేస్తుందని సమర్థ నీటి నిర్వహణలో అన్ని ప్రాజెక్టులు నింపుతారని సమాజంలో నేడు మారుతున్న ఆహార అలవాట్లకు అనుగుణంగా అన్నదాతలు సాగు పద్ధతులు మార్చుకోవాలని పంట మార్పిడి పాటిస్తూ చిరుధాన్యాలను రాగులు జొన్నలు సజ్జలు కొర్రలు వంటి వాటికి మళ్లీ ప్రజల్లో డిమాండ్ ఏర్పడిందని చిరుధాన్యాల సాగు మరింత పెంచాలని ప్రకృతిలో వచ్చే వాతావరణ మార్పులను తట్టుకునే పరిష్కారం మార్గంగా ప్రకృతి నేచర్ వ్యవసాయం పెద్ద ఎత్తున అందరూ చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా రైతులకు విన్నవించారు. అనంతరం అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల వద్దకు వెళ్లి రైతన్న మీకోసం కరపత్రాలను అందజేసి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు ఎండి జహంగీర్, ప్రధాన కార్యదర్శి మల్లెల్లి వెంకటేశ్వర్లు, నాయకులు పి సాల్మన్ రాజు,ఓబులనేని నరసింహారావు చౌదరి, మంగ వేణి, కట్టా శంకర్, పొదిలి రామారావు, ఎస్ కే రియాజ్ వ్యవసాయ సహాయక కార్యదర్శి శివకృష్ణ పాల్గొన్నారు.

# చాగలమర్రి మండలంలో రైతన్న మీకోసం వారోత్సవాలు.





**చాగలమర్రి , మార్చి 16( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** సోమవారం చాగలమర్రి మండలంలోని శెట్టివీడు మరియు చాగలమర్రి గ్రామాలలో రైతన్న మీకోసం వారోత్సవాలలో స్థానిక మండల వ్యవసాయ అధికారి రంగనేతాజీ పాల్గొన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ నెల 16 నుండి 18 తేదీ వరకు , 23 నుండి 25 తేదీ వరకు రైతన్న మీకోసం కార్యక్రమం ప్రతి రైతు సేవ కేంద్రం పరిధిలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల గ్రామ వ్యవసాయ సహాయకులు ఇంటింటా సర్వే నిర్వహించి రైతులకు అయిదు ప్రధాన అంశాలు అయిన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుండి పూర్తి మద్దతు గురించి రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు నేరుగా మద్దతు ఇవ్వడమే కాకుండా స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయడమే ప్రధాన లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు టీడీపీ నాయకులు గుత్తి నరసింహులు , ఇతర రైతులు పాల్గొన్నారు.

# పదవతరగతి విద్యార్థులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు



**మార్చి 16: ప్రజా జ్యోతి రిపోర్టర్: బి లోకేష్ :** మీ అందరూ మంచి ఫలితాలు సాధించి మీ పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ .

శ్రద్ధ ం శ్రమ ం ఆత్మవిశ్వాసం = విజయము. చాలామంది కి పరీక్షలు అంటే ఒక రకమైన భయం ఉంటుంది. దాని వలన తెలిసిన జవాబులు కూడా సరిగ్గా ప్రజెంట్ చేయలేక పోతారు. అందువల్ల ప్రతి ఒక్కరూ విజయాన్ని సాధించాలి అంటే ఈ సూచనలను పాటిస్తే ఎగ్జామ్ హాల్ కి వీలైనంత ముందుగా చేరుకోండి. పరీక్ష రాయవలసిన పెన్ను స్కేల్ హాల్ టికెట్ మీరు వెళ్లే ముందు చెక్ చేసుకోండి. పరీక్ష రాయబోయే ఒక ఐదు నిమిషాలు మనసును ప్రశాంతంగా ఉంచుకోండి. ప్రశ్నాపతాన్ని ఒకటికి రెండుసార్లు చదవండి తెలిసిన ప్రశ్నలకు జవాబులు ముందుగా రాయండి. ప్రతి ప్రశ్నకు నెంబరు వేశారో లేదో చూసుకోండి. పరీక్ష రాసినప్పుడు సమయపాలన చాలా ముఖ్యం మీరు రాసిన పేపర్ కొట్టివేత లేకుండా అందంగా ఉండేలా చూసుకోండి. ప్రతి ప్రశ్నకు జవాబు మీకు తెలిసిన మేరకు రాయండి. ఇంకా మీరు ప్రశ్నాపత్రం ఇచ్చేటప్పుడు ఒకసారి తప్పులు ఏమైనా ఉంటే సరిచేసుకోండి. 10 వ తరగతి విద్యార్థులందరూ మంచిగా పరీక్షలు రాసి అత్యధిక మార్కులు తెచ్చుకొని దిగ్విజయంగా పూర్తి చేయాలని ఆశిస్తూ..ఆకాంక్షిస్తూ బిజెపి మోర్చా ఓబిసి మండల ప్రెసిడెంట్ బి లోకేష్ విజయ్ కుమార్.

# ప్రభుత్వ ఆసుపత్రిలో వాట్సాప్ ద్వారా ఒపీ స్లిప్..!

**మార్చి 16: ప్రజా జ్యోతి రిపోర్టర్: బి లోకేష్:**



హాస్పిటల్ లో గంటల తరబడి క్యూలో నిలబడాల్సిన అవసరం లేదు. వాట్సాప్ ద్వారా ఒపీ టోకెన్ స్లిప్ బుక్ చేసుకోవచ్చు.

ఒపీ టోకెన్ స్లిప్ ఎలా బుక్ చేయాలి?

--- వాట్సాప్ లో 9552300009 నెంబర్ కు "హాయ్ " మెసేజ్ పంపాలి.

--- చూజ్ సర్వీసెస్ క్లిక్ చేయాలి

--- సెలెక్ట్ సిటిజెన్ సర్వీసెస్ టచ్ చేయాలి

--- అందులో గవర్నమెంట్ హాస్పిటల్ ఒపీ అపాయింట్మెంట్ సెలక్ట్ చేయాలి

---ఓ ఆర్ ఎస్ అపాయింట్మెంట్ బటన్ క్లిక్ చేయాలి

--- జిల్లా, హాస్పిటల్ ను ఎంచుకోవాలి

--- ఆధార్ కు లింక్ అయిన మొబైల్ నెంబర్ ఇవ్వాలి

--- ఓటీపీ వస్తుంది ఎంటర్ చేయాలి

--- మీ పేరు, వయసు ఇతర వివరాలు నమోదు చేయాలి

---అప్పుడు మీకు టోకెన్ జెనరేట్ అవుతుంది

--- అందులో వివరాల ప్రాప్తి హాస్పిటల్ కు వెళ్ళవచ్చును.

# బుచ్చంపల్లి రామాలయ భూమి పూజలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు భూపేష్ సుబ్బరామి రెడ్డి

### రైతులకు అండగా ఉంటామని భూపేష్ సుబ్బరామి రెడ్డి హామీ

### పంట నష్టాలపై రైతులతో మాట్లాడిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు

### కార్యక్రమంలో బుచ్చంపల్లి గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు



**మార్చి 16 ప్రజా జ్యోతి(మైలవరం) :** ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా పంటలకు నష్టం వాటిల్లిన రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని టీడీపీ జిల్లా అధ్యక్షుడు భూపేష్ సుబ్బరామి రెడ్డి తెలిపారు. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. బుచ్చంపల్లి గ్రామంలో నిర్మించబోయే రామాలయానికి సంబంధించి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమానికి టీడీపీ జిల్లా అధ్యక్షుడు భూపేష్ సుబ్బరామి రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడికి వచ్చిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వర్షాలు , ప్రకృతి విపత్తుల వల్ల పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని, వారికి అవసరమైన సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతామని ఆయన తెలిపారు. రైతులు ధైర్యంగా ఉండాలని, వారి సమస్యలను పరిష్కరించేందుకు తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బుచ్చంపల్లి గ్రామ పెద్దలు , దొడియం మల్లెల రవీంద్ర రెడ్డి, దొడియం రైతు భరోసా కేంద్రం హరి ప్రసాద్ ఇతర గ్రామ పెద్దలు, రైతులు, భక్తులు పాల్గొన్నారు..

# కూనవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

### చిత్రపటానికి పూలమాలలతో నివాళులు

### విద్యార్థులకు మిఠాయిల పంపిణీ

### కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు





**కూనవరం, మార్చి 16 (ప్రజాజ్యోతి):** కూనవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రజాప్రతినిధులు, అధికారులు నివాళులు అర్పించారు. అనంతరం మండల పరిధిలోని టేకులబోరు ఎంపీపీ స్కూల్ విద్యార్థులకు మిఠాయిలను పంపిణీ చేశారు. విద్యార్థులు పొట్టి శ్రీరాములు జీవితం, త్యాగాలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి పాయం రంగమ్మ, వైస్ ఎంపీపీ బందారు సాంబశివరావు, ఎంపీడీఓ ఆశీర్వాదం, డిప్యూటీ ఎంపీడీఓ ఎంవీఎస్ఎస్ ప్రసాద్, టేకులబోరు ఎంపీపీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళలరిపించిన చాగలమర్రి ఆర్యవైశ్యులు....

### పట్టణ ఆర్యవైశ్య సంఘం ధర్మకర్త వంకదార లక్ష్మణబాబు.





**చాగలమర్రి , మార్చి16( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** తెలుగు ప్రజల కోసం ప్రత్యేక రాష్ట్రసాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు చాగలమర్రి పట్టణములో ఘనంగా నిర్వహించారు. సోమవారం చాగలమర్రిలోని గాంధీ సెంటర్ కూడలిలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ , ధర్మకర్త వంకదార లక్ష్మణబాబు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తొమ్మండ్రు మల్లికార్జున మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు జీవితం భావితరాలకు ఆదర్శమని తెలిపారు. ధర్మకర్త వంకదార లక్ష్మణబాబు మాట్లాడుతూ తెలుగువారి క్షేమం, అభివృద్ధి కోసం తన జీవితాన్ని అర్పించిన త్యాగమూర్తి అని కొనియాడారు. ఈరోజు అమరావతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ , మంత్రివర్యులు నారా లోకేష్ గార్ల చేతుల మీదుగా కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం శుభదాయకం అని చాగలమర్రి మండల ప్రజలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో చాగలమర్రి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ , ధర్మకర్త వంకదార లక్ష్మణబాబు , బచ్చు సుబ్రమణ్యం , బచ్చు శ్రీనివాసులు , ఆదవేని సత్యనారాయణ , మేడా ప్రభాకర్ , తొమ్మండ్రు మల్లికార్జున , తలుపుల కుమార్ , కాకుమాని నాగభూషణం , యల్లంపల్లె శంకర సుబ్బారావు , అమరావతి ప్రకాశ్ బాబు , చాటకొండు సత్యనారాయణ , వాసుదేవయ్య , కమిటీ సభ్యులు , శ్రీ వాసవి యువజన సంఘం అధ్యక్షుడు తొమ్మండ్రు వినోద్ కుమార్ , కమిటీ సభ్యులు , పలు ఆర్యవైశ్య సేవా సంఘాల నాయకులు , ఆర్యవైశ్యులు , టీడీపీ నాయకులు గుత్తి నరసింహులు , తదితరులు పాల్గొన్నారు.

# పాయింట్స్‌మన్ చెన్నప్పను అభినందించిన డిఆర్ఎం



**గుంతకల్లు మార్చి 16 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా సోమవారం కృష్ణ రైల్వే స్టేషన్‌కు చెందిన పాయింట్స్ మన్ శ్రీ చెన్నప్పను ఆయన చూపిన అప్రమత్తత మరియు కర్తవ్యనిర్వహణ పట్ల అభినందిస్తూ సత్కరించారు. డిఆర్ఎం మాట్లాడుతూ ఒక వాగన్‌లో బ్రేక్ బైండింగ్ సమస్యను ఆయన గమనించి వెంటనే సంబంధిత అధికారు లకు సమాచారం అందించారు. దాంతో ఆ వాగన్‌ను సమయా నికి విడదీయడం సాధ్యమై, సంభవించవచ్చిన ప్రమాదాన్ని నివారించగలిగారు. చెన్నప్ప చొరవను ప్రశంసిస్తూ, విధుల నిర్వహణలో ఇలాంటి అప్రమ త్తత మరియు అంకితభావం ప్రతి ఉద్యోగి నుండి ఆశించబ డుతుందని తెలిపారు.

# కూనవరం మండలంలో ఘనంగా ప్రారంభమైన 'రైతన్న! మీ కోసం' కార్యక్రమం

## రైతులకు పథకాలపై అవగాహన కల్పించిన అధికారులు

## 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా రైతులకు చేయూత



**కూనవరం, మార్చి 16 (ప్రజాజ్యోతి):**కూనవరం మండల కేంద్రంలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో "రైతన్న! మీ కోసం" కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. కూటమి ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం 'అన్నదాత సుఖీభవ' లబ్ధిదారులకు అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి (ఏవో) ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు వివిధ వ్యవసాయ పథకాలపై అవగాహన కల్పించారు. ప్రతి రైతుకు సాగునీటి భద్రత కల్పించడం, డిమాండ్ ఆధారిత పంటలను ప్రోత్సహించడం, అగ్రి-టెక్ ద్వారా పెట్టుబడి ఖర్చులను తగ్గించడం వంటి అంశాలపై వివరించారు. 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా లబ్ధి పొందిన రైతులకు అభినందనలు తెలియజేస్తూ, ప్రభుత్వ అందిస్తున్న చేయూతను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డ్రోన్ల వినియోగం, సబ్సిడీపై వ్యవసాయ యంత్రాల సరఫరా, సూక్ష్మ సేద్యం పద్ధతుల ద్వారా 40--50 శాతం వరకు నీటిని ఆదా చేస్తూ అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఎడవల్లి భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు, ఉపాధ్యక్షుడు చె లికాని ఉమామహేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు హెచ్. రవి, వైస్ ఎంపీపీ బండారి సాంబశివరావు, జనసేన మండల అధ్యక్షుడు దాసరి నరేంద్ర కుమార్, అగ్రికల్చర్ అసిస్టెంట్లు, సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. రైతుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని నాయకులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# కేఆర్ పురం ఐటీడీఏలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు.

## సమాజంలో న్యాయం మరియు ప్రజల హక్కుల సాధన కోసం శాంతియుత మార్గంలో ఎలా పోరాడవచ్చో ఆయన దీక్ష ప్రపంచానికి చాటి చెప్పిందని తెలిపారు

## పదవులు లేదా స్వార్థం కోసం కాకుండా, రాబోయే తరాల తెలుగు ప్రజల బాగు కోసం తన ప్రాణాలను పణంగా పెట్టిన గొప్ప త్యాగధనుడు ఆయనని ప్రశంసించారు.



**(పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి) :** తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు, అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను సోమవారం కేఆర్ పురం ఐటీడీఏ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా ఆయన పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**ఆయన త్యాగం చిరస్మరణీయం:** ఎమ్మెల్యే చిర్రి బాలరాజు?ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని కొనియాడారు.

**చారిత్రక నిరాహార దీక్ష** ...ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు చేసిన ప్రాణత్యాగం దేశ చరిత్రలోనే మరువలేనిదని అన్నారు.

**ఆదర్శవంతమైన జీవితం:** సమాజంలో న్యాయం, సమానత్వం మరియు సామాన్యుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

**ఆశయ సాధన:** కేవలం నివాళులర్పించడమే కాకుండా, ఆయన ఆశయాలను నిజం చేస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.?ఈ వేడుకల్లో ఐటీడీఏ ఉన్నతాధికారులు మరియు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.?రాముల నాయక్ ఐటీడీఏ పీవో?మెట్ట బుచ్చిరాజు మండల అధ్యక్షులు ?బొరగం వెంకటలక్ష్మి బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా నాయకురాలు?పాదం కృష్ణ గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్?కొండేపాటి రామకృష్ణ ఏఎంసీ వైస్ చైర్మన్.?ఈ కార్యక్రమంలో ఐటీడీఏ సిబ్బందితో పాటు కూటమి పార్టీల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని అమరజీవికి ఘన నివాళులు అర్పించారు.

# చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన రాష్ట్ర కాయకల్ప టీమ్




**చింతూరు మార్చి 16ప్రజా జ్యోతి :** చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిని కాయకల్ప టీమ్ సందర్శించింది. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అమలు చేస్తున్న శానిటేషన్ విధానం, రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి సూపరింటెండెంట్ డాక్టర్ కోటిరెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత, వార్డుల నిర్వహణ, రోగులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు.అలాగే నవజాత శిశు కేంద్రం (యస్ యన్ సి యు ), డయాలసిస్ సెంటర్‌ను సందర్శించి అక్కడ అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు తెలుసుకున్నారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, పరికరాల వినియోగం, సిబ్బంది సేవలను పరిశీలించారు.ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు డాక్టర్లు, సిబ్బంది చేస్తున్న కృషిని కాయకల్ప టీమ్ సభ్యులు అభినందించారు. ఆసుపత్రి నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీమతి సింగంపల్లి అరుణకుమారి, స్టేట్ పిపిఎం కోఆర్డినేటర్ (టి బి), శ్రీమతి సబితా సుధా లలితా, డిస్ట్రిక్ట్ క్వాలిటీ అస్యూరెన్స్ కన్సల్టెంట్, డాక్టర్ కోటిరెడ్డి సూపరింటెండెంట్, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సివిల్ సప్లయిస్ హమాలీలకు ఫేస్ యాప్ ఆలోచనలు మానుకోవాలి

## ప్రతి నెలా మొదటి వారంలోనే జీతాలు చెల్లించాలి

## 2026 అగ్రిమెంట్ చేసి,కూలి రేట్లు పెంచాలి

## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

**మదనపల్లె మార్చి 16 ప్రజా జ్యోతి :** జిల్లాలో సివిల్ సప్లయిస్ పాయింట్లలో పనిచేస్తున్న హమాలీల సమస్యలు పరిష్కారం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు సోమవారం మదనపల్లి సివిల్ సప్లయిస్ పాయింట్ ను తనికీ చేయడానికి వచ్చిన సివిల్ సర్వీసెస్ కార్పొరేషన్ మేనేజర్ షర్మిల కు ఏఐటీయూసీ నాయకులు సమస్యలపై వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ గోడౌన్లో మనుషులను తగ్గించడం ఎక్కించడం జరుగుతున్నది ఈ పద్ధతి రద్దు చేయాలని కోరారు పేస్ యాప్ కోసం ఫోటోలను అడుగుతున్నందున హమాలీలకు పేస్ యాప్ పెట్టరాదని కోరారు . రూట్ ఆప్టిమేషన్ ద్వారా నష్టపోయిన మండల స్టాక్ పాయింట్లకు న్యాయం చేయాలని , హమాలీల పని బిల్లు పదో తేదీ లోపల వేయాలని కోరారు హమాలీల పని బిల్లుకు డీలర్ రిసీవింగ్ వేలిముద్రలు నిర్ధారణ కు లింకు పెట్టరాదని డీలర్ తో సంబంధం లేకుండా బిల్లు వేయాలని ,2026 అగ్రిమెంటును వెంటనే చేసి కూలి రేట్లు పెంచాలని కోరడమైన దన్నారు.కొత్త కూలి రేట్ల తోపాటు అన్ని రకాల సౌక ర్యాలను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరమల, సీపీఐ మదనపల్లి పట్టణ కార్యదర్శి మాధవ్,హమాలీలు కుమార్, నర్సింహులు ,అయూబ్, రఫి,ఆంజినేయులు, జగదీష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు



# స్థల సేకరణ చేస్తే గ్రంధాలయం భవన నిర్మాణానికి నిధులు ఇస్తాం.

## పాలకొల్లులో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జుత్తుగ నాగరాజు వెల్లడి.

**పాలకొల్లు, ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం.మార్చి 16 :** పాలకొల్లు పట్టణంలో విద్యార్థులకు వృద్ధులకు అందుబాటులో ఉండే విధంగా సుమారు 10 సెంట్లు స్థలం సేకరించినట్లయితే శాఖా గ్రంధాలయానికి స్వంత భవన నిర్మాణానికి అవసరమయ్యే నిధులు కేటాయిస్తామని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జుత్తుగ నాగరాజు వెల్లడించారు. ఇటీవల చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన నాగరాజు గ్రంధాలయాల తనిఖీలో భాగంగా సోమవారం పాలకొల్లు మారుతి థియేటర్ సెంటర్లో ఉన్నటువంటి శాఖా గ్రంధాలయానికి విచ్చేశారు. లైబ్రేరియన్ వి శాంత కుమారి, అభివృద్ధి కమిటీ సభ్యులు, జనసేన నాయకులు చైర్మన్ నాగరాజుకు ఘన స్వాగతం పలికారు. ముందుగా శాఖా గ్రంధాలయాన్ని, సంబంధిత రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం గ్రంధాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కమిటీ చైర్మన్ వంగా నరసింహారావు మాట్లాడుతూ జిల్లాలో పలు ప్రాంతాల్లో సొంత భవనాలు ఉన్నాయని, పాల కొల్లు పట్టణంలో లేకపోవడం చాలా బాధాకరమన్నారు. దీని పై గ్రంధాలయ చైర్మన్ నాగరాజు స్పందిస్తూ స్థానిక శాసన సభ్యులు రాష్ట్ర జల వనరుల అభివృద్ధిశాఖ మంత్రివర్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు పాలకొల్లు నియోజకవర్గం తోపాటు రాష్ట్రంలో విశిష్ట సేవలందిస్తున్నారని, మంత్రి రామానాయుడు సహాయ సహకారాలతో సకాలంలో స్థల సేకరణ చేయడానికి కూటమి నాయకులు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చిత్తశుద్ధిగా పనిచేయాలని, అన్నారు. పాలకొల్లు లోని శాఖా గ్రంధాలయం పట్టణ పరిధిలో గత 50 ఏళ్లుగా ఇప్పటివరకు అద్దె భవనాల్లో ఉంటున్నప్పటికి పాఠకులకు మంచి సేవలందిస్తుండడం అభినందనీయమని చైర్మన్ జుత్తుగ నాగరాజు ప్రసంశించారు. ఈ సందర్భంగా చైర్మన్ నాగరాజును కూటమి నాయకులు, అభివృద్ధి కమిటీ ప్రతినిధులు ఘనంగా సత్కరించి నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి వెంకట నరసింహారావు ( బాబు), పట్టణ అధ్యక్షులు గండేటి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వల్లభు శ్రీనివాసరావు, జనసేన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రచార కన్వీనర్ తులా రామలింగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు శిడగం సురేంద్ర, ఉపాధ్యక్షులు విన్నకోట గోపి, ముచ్చర్ల శ్రీనివాస్, మండెల రజిని, వీరమహిళ మాదాసు లలిత, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ వంగా నరసింహారావు, కన్వీనర్ మరియు లైబ్రేరియన్ వర్ధనపు శాంతకుమారి, ఉపాధ్యక్షులు పీతల ఆనంద్, కార్యదర్శి కెవివి సత్యనారాయణ, పిఆర్ఓ ఎంఎన్.వి సాంబశివరావు, సభ్యులు పోలిశెట్టి గోపాలకృష్ణ గోఖలే, వివిఎస్ఎన్ మూర్తి, మజ్జి సన్యాసినాయుడు, సరిదే మాధవి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అమరజీవి పొట్టి శ్రీరాములు కు ఘన నివాళులు



**గుంతకల్లు మార్చి 16 (ప్రజా జ్యోతి):** అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా పట్టణంలోని అజంతా సర్కిల్‌లో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి, కూటమి నాయకులు, కార్యకర్తలు తో కలిసి అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిచ్చి. ఆయన త్యాగాన్ని స్మరించుకు న్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో కలిసి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణస్వామి మాట్లాడు తూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం తెలుగు జాతి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిం దని పేర్కొన్నారు. తెలుగు ప్రజల స్వాభిమానానికి, ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచిన ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. ఆయన చేసిన నిరాహార దీక్ష మరియు త్యాగం ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని, ఆయన జ్ఞాపకంగా సోమవారం ఆంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతిలో స్టాచు ఆఫ్ శాక్రిఫైజ్ పేరుతో 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నారు. అలాంటి మహనీయుడి జయంతిని ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించడం మనందరి బాధ్యత అని అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని, ఆయన చూపిన సేవా భావాన్ని నేటి తరాలు అనుసరించాలని పిలుపుని చ్చారు. సమాజంలో ఐక్యత, సేవా భావం మరియు ప్రజల పట్ల నిబద్ధతతో పని చేయా లని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమరజీవి పొట్టి శ్రీరాములు కి ఘనంగా నివాళులు అర్పించారు.

# పడమటి గుంతకల్లు రైల్వే స్టేషన్ నందు ఫిట్ లైన్లు ఏర్పాటు చేయాలి

## : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్



**గుంతకల్లు 16 (ప్రజా జ్యోతి):** పడమటి గుంతకల్లు రైల్వే స్టేషన్ నందు ఫిట్ రైల్వే లైన్లు ( ప్యాసింజర్ ట్రైన్ భోగీలు శుభ్రపరచు కుగాను) ఏర్పాటు చేయుటకు గాను మరియు రాత్రి పూట ప్యాసింజర్ల రైళ్లు నిలుపుదల చేయుటకు అవసరమైనంత రైల్వే స్థలం ఉందా ? లేదా ? అని పరిశీలిం చుటకు సిపిఐ ప్రతినిధి బృందం మంగళవారం పడమటి గుంతకల్ రైల్వే స్టేషన్ ను పరిశీలించడం జరిగింది. ఈ బృందంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, రాష్ట్ర సమితి సభ్య లు గోవిందు, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి, ఏఐటియూసి జిల్లా నాయకుడు మహేష్, రూరల్ మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు, వ్యవసా య కార్మిక సంఘం నాయకు లు దేవేంద్ర, పట్టణ పార్టీ నాయకులు మల్లయ్య తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడు తూ పడమటి గుంటకల్లో రైల్వే స్థలం కావలసినంత ఉంది. గుంతకల్లు రైల్వే జంక్షన్ లో ఒకే ఒక ఫిట్ లైన్ ఉన్నది. అందువల్ల రాత్రి పూట రైళ్లు నిలుపుకొనుటకు శుభ్రం చేయుటకు అవసరమైన ఫిట్ లైన్లు లేవు. అందువల్ల గుంత కల్లు నుండి బయలుదేరే ట్రైన్ గాని లేదా గుంతకల్లు కు రాత్రి సమయంలో వచ్చి ఆగి మర లా గుంటకల్ నుంచి బయలు దేరి రైలు లేవు. దీనికి కారణం రైల్వే ఫీట్ లైన్లు లేనందువల్ల, కావున పడమటి గుంతకల్లో కావాల్సినంత స్థలం రైల్వేకు ఉంది కాబట్టి ఒక నాలుగు ఫీట్ లైన్లు ఏర్పాటు చేసే దానికి అవ కాశం ఉంది. దీనివల్ల ప్రత్యక్షం గా 50 మంది కి ఉద్యోగ ఉపా ధి మరియు పరోక్షంగా 150 మందికి ఉపాధి కూడా ఉంటుందని ,అందుకోసం సిపిఐ పార్టీ బృందం పరిశీలన చేపట్టింది. కావున తక్షణమే గుంతకల్లు రైల్వే డివిజన్ అధికారులు పడమటి గుంతక ల్లో ఫిట్ లైన్లో ఏర్పాటు చేయు టకు రైల్వే బోర్డు కు ప్రతిపాదన పంపాలని జగదీష్ డిమాండ్ చేశారు.

# అన్నదాతకు అండగా 'అన్నదాత సుఖీభవ'

## కూటమి ప్రభుత్వ ధ్యేయం రైతు అభ్యున్నతే!

## టీడీపీ సీనియర్ నాయకులు: మువ్వా శ్రీనివాస్

**ఎటపాక, మార్చి 16 (ప్రజాజ్యోతి):** రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి రైతును రాజుగా నిలబెట్టడమే ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ సీనియర్ నాయకులు మువ్వా శ్రీనివాస్ అన్నారు. పోలవరం జిల్లా ఎటపాక మండలం మేడవాయి గ్రామంలో సోమవారం "రైతన్న! మీ కోసం" వారోత్సవాల కార్యక్రమం ఉత్సాహంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక సూపర్ సిక్స్ పథకాలలో భాగమైన 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా రైతుల ఖాతాల్లో జమైన నిధులపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ రైతే దేశానికి వెన్నెముక అని పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చడం, ప్రతి రైతుకు సాగునీటి భద్రత కల్పించడం, డిమాండ్ ఆధారిత పంటలను ప్రోత్సహించడం వంటి చర్యల ద్వారా రైతు ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.అగ్రి-టెక్ (ఆధునిక సాంకేతికత) వినియోగంతో పెట్టుబడి ఖర్చులను తగ్గించుకోవచ్చని రైతులకు సూచించారు. డ్రోన్ల వినియోగం, సబ్సిడీపై వ్యవసాయ యంత్రాల సరఫరా, సూక్ష్మ సేద్యం ద్వారా 40--50 శాతం వరకు నీటిని ఆదా చేస్తూ అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా లబ్ధి పొందిన రైతులకు అభినందనలు తెలుపుతూ ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాటి చలపతి, మాజీ జెడ్పిటీసీ గోడేటి రవికుమార్, ఎటపాక గ్రామపంచాయతీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, గోసుల వీర్రాజు, సచివాలయ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని నాయకులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.



# ఆంధ్రప్రదేశ్ ప్రగతి శీల భవన ఇతర నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా సహాయ కార్మిక కమీషనర్ కార్యాలయం ఎదుట ధర్నా

**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 16) :** అనంతపురం పట్టణం భైరవ నగర్ లోని సహాయ కార్మిక కమీషనర్ కార్యాలయం వద్దకు హౌసింగ్ బోర్డ్ క్రాస్ నుండి కార్మికులు నినాదాలు చేస్తూ తెలియజేస్తూ 300 మంది కార్మికులు పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్లి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. భవన నిర్మాణ కార్మికులు ఐఎఫ్టి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్మికులు తరలి రావడం జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాత 29 చట్టాలను కుదిస్తూ 4 లేబర్ కోడ్లుగా ఏర్పాటు చేసి జీవో తెచ్చింది. ఆ జీవోని వెంటనే ఎత్తివేయాలని నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేసే వరకు పోరాడుతామని, కార్మికుల రావలసినటువంటి సంక్షేమ పథకాలు అన్నీ కూడా అమలుపరచాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డిమాండ్ చేయడం జరిగింది. అలాగే ఒక కార్మికుడు సాధారణంగా మరణం పొందితే 5 లక్షల రూపాయలు, యాక్సిడెంట్ గా మరణిస్తే 10 లక్షల రూపాయలు కార్మికుడి కుటుంబానికి వెంటనే అందజేయాలని ఐఎఫ్టియు డిమాండ్ చేశారు. అలాగే కార్మికుడి బిడ్డలకు పెళ్ళికానుక లక్ష రూపాయలు దాకా ఇవ్వాలని, అలాగే కార్మికుడి పిల్లలకు చదువుల కోసం నెలకు 5000 రూపాయలు సంవత్సరానికి 60000 రూపాయలు






చెల్లించాలని ఐఎఫ్టియు తరఫున భవన నిర్మాణ కార్మిక సంఘం డిమాండ్ చేయడం జరిగింది. ఐఎఫ్టియు భవన నిర్మాణ కార్మిక సంఘానికి మద్దతుగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా అధ్యక్షులు నాగరాజు, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ, కోశాధికారి రాయుడు, అఖిల భారత్ రైతు కూలీ సంఘం తరిమెల రామాంజనేయులు, గుంతకల్లు తిరుపతి రామాంజనేయులు, పామిడి మండలం రంగనాయకులు, తిరుపాలు , ఓబులేసు పట్టణ పేదల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఫక్రుద్దీన్, జిల్లా అధ్యక్షులు వీరనారప్ప, స్టూడెంట్ యూనియన్ పి డి ఎస్ యు టౌన్ కార్యదర్శి బండారు శంకర, ఏపీ ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యువో మహిళా సంఘం శోభక్క, లక్ష్మి డి సుంకమ్మ, ఇంద్రవతి నాగరాజు, కటారి రాజు, మున్నా తదితర నాయకులు అన్ని మండలాల నుంచి కదిలి రావడం జరిగింది.

# తోటి సహచరుని కుటుంబ సభ్యులకు ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకుల అండ






**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** గుత్తి మండలంలోని అబ్బే దొడ్డి గ్రామ నివాసి, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గవ్వల కాశి రావు గత దినాల్లో బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించడం ఏపీ ఎమ్మార్పీఎస్ సంఘానికి, మాదిగ జాతి ప్రజలకు తీరని లోటు అని పామిడి సాకే ఓబులేసు అన్నారు.ఈ సందర్భంగా పామిడి సాకే ఓబులేసు మాట్లాడుతూఏపీ ఎమ్మార్పీఎస్ ఉద్యమాల్లో మొదటి నుంచి చాలా కీలకంగా పని చేశారన్నారు. గత దినాలోఉన్నపాటున ఆయన మరణ వార్త విని చాలా దిగ్భ్రాంతికి లోనయ్యామన్నారు. అబ్బే దొడ్డి గ్రామంలో కాశీ రావు స్వగృహం నందుఆయన చిత్రపటానికి నివాళులర్పిస్తూ ఆయన భార్య, వారి సంతానం ముగ్గురు ఆడపిల్లలు, ఒక మగ పిల్లవాడు వీరికి దేవుడి దీవెనలు అండగా ఉండాలని కోరుకుంటూ మాకు ఉన్నంతలో కొందరికి సహాయ పడదామనే సదుద్దేశంతో కాశిరావు కుటుంబ సభ్యులకు నాలుగు ప్యాకెట్ల బియ్యం, వంట సరుకులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పలకొండ పుల్లన్న, నాగసముద్రం ఆంజనేయులు, అబ్బేదొడ్డి లాలు, తదితరులు పాల్గొన్నారు.

# కడపలో వాటర్ టెస్టింగ్ ల్యాబ్‌పై కమిషనర్ రాకేష్ చంద్ర ఆకస్మిక తనిఖీ

**కడప, మార్చి 16 ప్రజాజ్యోతి ప్రతినిధి:** కడప నగరపాలక సంస్థ కమిషనర్ రాకేష్ చంద్ర నిన్న నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉన్న వాటర్ టెస్టింగ్ ల్యాబ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నగరంలోని వివిధ ప్రాంతాల నుండి సేకరించిన నీటి నమూనాలను (నీటి నమూనాలు) ల్యాబ్‌లో పరీక్షించే విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు.అలాగే నీటి నమూనాలపై నిర్వహించిన పరీక్షల రిపోర్టులను కూడా పరిశీలించి, పరీక్షలు నిర్దిష్ట ప్రమాణాల ప్రకారం నిర్వహిస్తున్నారో లేదో తెలుసుకున్నారు. నగర ప్రజలకు సరఫరా చేసే తాగునీటి నాణ్యతపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని కమిషనర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా అధికారులకు సూచిస్తూ ప్రతిరోజు నగరంలోని వివిధ






ప్రాంతాల నుండి నీటి నమూనాలను సేకరించి తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే పరీక్షల ఫలితాలను క్రమం తప్పకుండా నమోదు చేసి, తాగునీటి నాణ్యతలో ఎటువంటి లోపాలు కనిపించినా వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పొట్టి శ్రీరాములు 125 వ జయంతి




**చింతూరు మార్చి 16ప్రజాజ్యోతి :** చింతూరు లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం, చరిత్ర విభాగం ఆధ్వర్యంలో సోమవారం పొట్టి శ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. రత్న మాణిక్యం తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ అధ్యక్షత వహించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగువారిపై తమిళుల నిరంకుశ వైఖరిని వ్యతిరేకిస్తూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కావాలని 1952 అక్టోబర్ 19న బులుసు సాంబమూర్తి ఇంట్లో అమరణ నిరాహార దీక్ష ప్రారంభించారని, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం తన ప్రాణాన్ని సైతం త్యాగం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎమ్.శేఖర్, జి. వెంకట్రావు, డా.వై.పద్మ, ఎస్.అప్పనమ్మ, జి.హారతి,కె.శైలజ, ఎం. నాగ మోహన్, జి.సాయికుమార్, బి. శ్రీనివాసరావు, ఆర్. మౌనిక, కె.లక్ష్మీప్రసన్న కుమారి,ఆర్. కిరణ్మయి, కె. కీర్తి,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# భాషా ప్రయుక్త రాష్ట్రాలకు ఆద్యుడు అమరజీవి పొట్టి శ్రీరాములు

### అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములుకు ఘనంగా నివాళులర్పించిన మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్యే దగ్గుపాటి వేంకటేశ్వర ప్రసాద్

**(ప్రజా జ్యోతి, జిల్లా ప్రతినిధి మార్చి 16) :** ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగువారు ఈరోజు ఉన్నత స్థాయిలో రాణిస్తున్నారంటే దానికి మొదట బీజం వేసింది ఆనాడు పొట్టి శ్రీరాములు అని రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నగరంలోని టవర్ క్లాక్ వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఉండాలని మొట్టమొదట పోరాడింది పొట్టి శ్రీరాములు అన్నారు. ఆయన పోరాటం వల్లే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని, ఆ తర్వాత మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ సహా అనేక భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయని వారి అస్తిత్వాన్ని కాపాడుకునే దిశగా వారు పోరాటం చేశారన్నారు.





ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా ఉందంటే అది ఆ రోజు పొట్టి శ్రీరాములు రాష్ట్ర సాధన వలనేనన్నారు. ఆర్యవైశ్యులు ఎక్కడ ఉన్నా ఆర్థికంగా రాణిస్తూ ప్రొఫైల్ మెయింటైన్ చేస్తున్నారన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో వారు బలమైన పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ తెలుగువారికి ఒక రాష్ట్రం ఉండాలని పొట్టి శ్రీరాములు 58 రోజుల పాటు ప్రాణాన్ని పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించారన్నారు. ఆ మహానీయుని త్యాగం గుర్తుండేలా ఈ ప్రభుత్వం చొరవ తీసుకుందని ఇందులో ఆర్యవైశ్య సంఘాన్ని కూడా భాగస్వామ్యం చేశారన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంతో పాటు ఆయన దళితుల గౌరవం, సమానత్వం, సామాజిక న్యాయం కోసం పోరాడారని గుర్తు చేశారు. దేవాలయ ప్రవేశ హక్కు కోసం చేసిన ఉద్యమం ప్రత్యేకంగా నిలిచిందని ఆయన పోరాటం సమాజంలోని ప్రతి వర్గం కోసం అన్న విషయం ఆరోజే అర్థమైందన్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడే పార్టీగా నిలుస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు.

# దేవీపట్నం మండలంలో అక్రమ కలప రవాణా బట్టబయలు.

### ఫారెస్ట్ అధికారుల దాడులు -- అక్రమ కలప రవాణాకు చెక్.






**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) మార్చి 16::** నియోజకవర్గం దేవీపట్నం మండలం లో గత రాత్రి చిన్నారిగండి నుంచి బొలెరో వాహనం మీద తరలిస్తున్న వెదురు ను పెనికిల పాడు కాలనీ వద్ద ఎంతో చాకచక్యంగా వ్యవహరించి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ టీమ్ పట్టుకోవడం జరిగింది ట్రాక్టర్ నేలకోట నుంచి వెళుతుండగా పట్టుకోవడం జరిగిందిఅయితే ఏ విధమైన అనుమతి పత్రాలు లేకుండా తరలిస్తున్న ట్రాక్టర్ ను ఫ్ బి ఓ దేవారం అండ్ ఫ్ బి ఓ పురుషోత్త పట్నం నెలకోట సమీపం లో పట్టుకుని రేంజ్ ఆఫీస్ కి తరలించి కేసు నమోదు చేసినట్లు ఇందుకూరు రేంజ్ అధికారి కొండలరావు వివరాలు వెల్లడించారు ఇందుకూరు రేంజ్ ఎవరైనా అక్రమంగా కలప తరలించినట్లయితే సహించేది లేదని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చినటువంటి రేంజ్ అధికారి ఇన్ఫర్మేషన్ ఉంటే చాలు పట్టికెళ్లడం ఆఫీసులో పెట్టేయడం కేసు కట్టేయడం ఎవరు రికమండేషన్లు చేసిన వదిలేది లేదని తేల్చి చెప్పడం జరిగింది.

# వి.ఆర్.పురం,మండలంలో!..రైతన్న మీకోసం!..

### రైతులకు పథకాల అమలుపైఅవగాహన!..

### అన్నదాత సుఖీభవపథకం ద్వారా రైతులకు చేయూత!..

**వి.ఆర్.పురం,మార్చి16(ప్రజాజ్యోతి):** వరరామచంద్రాపురం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకుల,మండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,ఆధ్వర్యంలో "రైతన్న మీకోసం" కార్యక్రమం రేఖపల్లి పంచాయతీ ఉమ్మిడివరం గ్రామంలో సోమవారం ఘనంగా ప్రారంభమైంది.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఈపథకం అన్నదాత సుఖీభవ' లబ్ధిదారులకు అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.రైతులకు వివిధవ్యవసాయ పథకాలపై అవగాహన కల్పిండంలో ప్రతి రైతుకుసాగునీటి భద్రత కల్పించడంలో రైతులను ప్రోత్సహించడంలో, కూటమి ప్రభుత్వం ముందుందని వివరించారు. అగ్రి-టెక్ ద్వారా పెట్టుబడి ఖర్చులను తగ్గించడం వంటిఅంశాలపై రైతులకు వివరించామన్నారు.మూడవ విడత 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా లబ్ధి పొందిన రైతులకు అభినందనలు తెలియజేశారు.అన్నదాతలకు అండగా మొత్తం 20,000/-వేల రూపాయలు, ఎకౌంట్ లో జమచేసి కూటమి ప్రభుత్వం అన్నదాతకు అండగా నిలిచిందన్నారు. పి.ఎం,కిసాన్ కింద మూడు దఫాలుగా 6000/-వేల రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం14,000/-వేల రూపాయలు, జమ చేసిందని తెలిపారు.ప్రభుత్వ అందిస్తున్న చేయూతను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డ్రోన్ల వినియోగం,సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలసరఫరా,సూక్ష్మ సేద్యం పద్ధతుల ద్వారా 40--50 శాతం వరకునీటిని ఆదాచేస్తూ అధిక దిగుబడులు సాధించవచ్చని ఆయన సూచించారు.గోడప్రత్రాలతో ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు నియోజకవర్గ వాణిజ్య విభాగం ఇంచార్జ్ బీరక సూర్య ప్రకాష్ రావు,భారతీయ జనతా పార్టీ నాయకులు అగ్రికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# బసవేశ్వర విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ



**హోళగుంద,మార్చ్ 16, ప్రజా జ్యోతి న్యూస్:** –వీరశైవుల ఆరాధ్య దైవం విశ్వ గురువు,శ్రీ జగద్ జ్యోతి బసవేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపనకు సోమవారం వీరశైవ సంఘం నాయకుల ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వీరశైవ సంఘం నాయకులు హెచ్.శివ శంకర్ గౌడ, గవి సిద్దప్ప, ఉపాధ్యాయులు దొడ్డబసప్ప, బసవరాజు గౌడ, సొల్లిగి తిప్పన్న, వీరభద్ర తదితరులు మాట్లాడుతూ ఏప్రిల్ నెల 20 వ తేదీన బసవ జయంతిని పురస్కరించుకుని హోళగుంద శ్రీ సిద్దేశ్వర స్వామి తేరు బజారు నందు బసవేశ్వర స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందని తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కురువ గాదిలింగ, వడ్డే ఎర్రిస్వామి, వీరశైవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి నాయకత్వంలో అభివృద్ధి బాటలో దేవరగట్టు

### దేవరగట్టులో సిసి రోడ్డు పనుల శ్రీకారం

### కోటి రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు

### హర్షం వ్యక్తం చేస్తున్న భక్తులు, ప్రజలు

**హోళగుంద, మార్చ్ 16, స్ఫూర్తి పత్రిక –** కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని, తెలుగుదేశం పార్టీ ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి నాయకత్వంలో ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి బాటలో పడిందని టిడిపి జిల్లా సెక్రటరీ మల్లికార్జున, దేవరగట్టు ఆలయ చైర్మన్ వీరనాగప్ప అన్నారు. సోమవారం మండల పరిధిలోని ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు శ్రీ మాళ సహిత



మల్లేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే మార్గంలో ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు 1 కోటి రూపాయల నిధులతో సీసీ రోడ్డు వేయడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ వైకుంఠం జ్యోతి ఇంచార్జ్ బాధ్య తలు చేపట్టిన నాటినుండి ఆలూరు నియోజకవర్గం లో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి పరుగులేడుతోందని, నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చురుకుగా సాగుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో ఎంతో ప్రసిద్ధిగాంచి పవిత్రత కలిగిన దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి దేవస్థానానికి వెళ్ళు మార్గంలో సిసి రోడ్డు ఏర్పాటు చేయడం హర్షనీయమని భక్తులు,ప్రజలు ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరగట్టు ఆలయం వైస్ చైర్మన్ లౌక్య నాయక్,కమిటీ నంబర్లు శంకర్ నాయక్, విటల్ నాయక్, రంగస్వామి, పీర్ సాబ్, కొత్తపేట శీను, వెంకటేష్, నీరుగంటి మల్లయ్య, నెరనికి, నెరనికి తండా, కొత్తపేట గ్రామస్తులు, గ్రామ పెద్దలు,ప్రజలు పాల్గొని కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

# అమరజీవి కి. సిపిఐ నివాళి




**బనగానపల్లె ప్రతినిధి ప్రజా జ్యోతి మార్చిస16 :** తెలుగువారి ఆత్మగౌరవం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ కోసం అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా బనగానపల్లెలో అయన విగ్రహం నికి పూలమాల వేసి నివాళులు అర్పించిన సిపిఐ మండల కార్యదర్శి అయనను కొనియాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు శ్రీ మహాలక్ష్మమ్మ శ్రీ గురవయ్య గర్భమున జన్మించి ముంబై నగరంలో ఆరోగ్య విద్యను అభ్యసించి తర్వాత రైల్వే ఉద్యోగిగా పనిచేశారు చిన్నతనంలోని భార్య మరణించగా బంధాల వైపు విసుకు చెంది దేశ సేవ కోసం పనిచేశారు తర్వాత గాంధీజీ ఆశ్రమంలో చేరి స్వాతంత్ర ఉద్యమంలో సామాజిక కార్యక్రమాల్లో పునర్నిర్మాణంలో పాల్గొన్నారు 19 27...1930.. 1940.. కాలంలో కారాగార శిక్ష అనుభవించాడు నెల్లూరు జిల్లా వేణుగోపాలస్వామి ఆలయంలో హరిజనుల ప్రవేశం కోసం 1946 లో 23 రోజులు నిరాహార దీక్ష చేశారు 1948 లో 20 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి హరిజనభ్యుదయం సామాజిక సంస్కరణలకు కృషి చేశారు మద్రాసు నుండి విడిపోయిన తెలుగు ప్రజలందరికీ ప్రత్యేక రాష్ట్రం కావాలని 1952 అక్టోబర్ 19న ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు మద్రాస్ నగరంలో బొలుసు సాంబమూర్తి ఇంటి నుంచి దీక్ష మొదలుపెట్టారు ఢిల్లీలో పెద్ద నాయకులు ఈ విషయం పెద్దలు ఎవరూ పట్టించుకోలేదు అన్న పానీయాలు లేక ఆరోగ్యం క్షమించి 1952 డిసెంబర్ 17న కళ్ళు మూశారు ఈ వార్త విని తెలుగు ప్రజలు అట్టుడికి పోయారు అప్పటి ప్రభుత్వం తెలుగు ప్రజల చిరకాల వాంఛ అయిన ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రకటించ జరిగింది అమరజీవి పొట్టి శ్రీరాములు కల నెరవేరిందని వారు కొనియాడారు ఈ సందర్భంగా ~ాఖాఖీ మండల అధ్యక్షుడు మతేష్ రైతు సంఘం సభ్యులు నారాయణ పాల్గొన్నారు

# “వైకల్యాన్ని అధిగమించి.. లక్ష్యం వైపు అడుగులు!



**హోళగుంద, మార్చ్ 16, ప్రజా జ్యోతి న్యూస్**-- శారీరక వైకల్యం ఉన్నప్పటికీ, ఏమాత్రం అధైర్యపడకుండా ఆత్మవిశ్వాసంతో పదో తరగతి పరీక్షలకు హాజరైంది ఒక వికలాంగ విద్యార్థిని.మండల పరిధిలోని వందవాగలి గ్రామానికి చెందిన శేషగిరి, లక్ష్మి దంపతుల కుమార్తె సంగీత హెబ్బటం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రం ఎ – సెంటర్ నందు పదో తరగతి వార్షిక పరీక్షలకు హాజరైంది. సంబంధిత విద్యాధికారులు వికలాంగ విద్యార్థిని పరీక్షలు రాయడానికి తగిన ఏర్పాట్లు చేశారు.శారీరక వైకల్యం ఉన్నా.... పట్టుదలే తన ఆయుధంగా గమ్యం వైపు సాగుతున్న ఈ విద్యార్థిని ప్రయాణం అందరికీ ఆదర్శప్రాయం.

# ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

పరీక్షలకు 10 మంది విద్యార్థులు గైర్హాజరు





**హోళగుంద, మార్చ్ 16, ప్రజా జ్యోతి న్యూస్:**– మండలంలో పదో తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి.విద్యార్థులు పరీక్ష ప్రారంభానికి గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు.ఉదయం 9:00 గంటలకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు సందడి నెలకొంది. సోమవారం మొదటి రోజున ఫస్ట్ లాంగ్వేజ్ తెలుగు/కన్నడ/ఉర్దూ పరీక్షలకు మండల కేంద్రంలోని మూడు పరీక్ష కేంద్రాలలో 666 మంది విద్యార్థులకు గాను 656 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఓ కబీర్ సాబ్ తెలిపారు.10 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు పేర్కొన్నారు.పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉండడంతో పోలీసులు తగిన చర్యలు తీసుకున్నారు. దీంతో మొదటి రోజు పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.

# ఉగాది ఉత్సవాలకు బిసి రాజారెడ్డికి ఆహ్వానం

ఈనెల 19 నుండి 25వ తేదీ వరకు శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి రాయబారాది, జ్యోతి, రథ , వసంతోత్సవం

= బిసి రాజారెడ్డిని ప్రత్యేకంగా ఆహ్వానించిన ఆలయ చైర్మన్ , అసిస్టెంట్ కమిషనర్

**బనగానపల్లె ప్రతినిధి ప్రజా జ్యోతి మార్చి 16 :** జిల్లాలో ప్రముఖ శక్తి క్షేత్రమైన నందవరం శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో ఈనెల 19వ తేదీ నుంచి 25వ తేదీ వరకు జరిగే ఉగాది ఉత్సవాలకు బిసి రాజారెడ్డిని ఆహ్వానించారు. ఈ మేరకు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పివి కుమార్ రెడ్డి, ఆలయ చైర్మన్ పి.రామసేతు నాగార్జున రెడ్డి, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరెడ్డిలు బిసి రాజారెడ్డిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఉగాది పండుగ సందర్భంగా ఈనెల 19వ తేదీ నుంచి 25వ తేదీ వరకు శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి రాయబారాది, జ్యోతి, రథ , వసంతోత్సవములు ఘనంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఉత్సవాలకు హాజరై అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు. అలాగే రైతు సంబరాల్లో భాగంగా ఈనెల 23వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ఒంగోలు జాతి వృషభరాజముల అంతర్రాష్ట్ర బల ప్రదర్శన పోటీలు ఏర్పాటు చేశామని వివరించారు. కీ.శే. పీవీ సుబ్బారెడ్డి, రామ తులసమ్మ దంపతులకు జ్ఞాపకార్థం వారి కుమారుడు పివి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి హోమ్ టీమ్స్ కబడ్డీ పోటీలు కూడా ఏర్పాటు చేశామని వారు బిసి రాజారెడ్డికి వివరించారు. నందవరం చౌడేశ్వరి దేవి ఎంతో మహిమగల అమ్మవారని ఉగాది సందర్భంగా జరిగే జ్యోతి ఉత్సవంలో భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని బిసి రాజారెడ్డి సూచించారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు అమ్మవారి దర్శనం వస్తారని , అందరికీ త్వరితగతిన అమ్మవారి దర్శనం అయ్యేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రదీప్ శర్మ పాల్గొన్నారు.



# .పాతకోట గ్రామ రహదారి నిర్మాణం పై పలు అనుమానాలు.

వ్యక్తం చేసిన బి.జె.పి నాయకుడు సింహాద్రి.

**అనంతగిరి మండలం.మార్చి 16. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్‌శంకర్. :** మారుమూల గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కొరకు ప్రభుత్వము లక్షలాది రూపాయలు నిధులు మంజూ రు చేసిన రహదారులు మోక్షం కలగట్లేదు. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం పాత గ్రామానికి పక్క రహదారి నిర్మాణం కొరకు గత ప్రభుత్వం కొంత నిధులు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం కొంత నిధులు ఈ విధంగా లక్షలాది రూపాయలు నిధులు ప్రభుత్వాలు మంజూరు చేసినేటికి ఐదు సంవత్సరాల గడుస్తున్న రహదారి నిర్మాణం పూర్తి కాలేదని అనంతగిరి మండల బి.జె.పి నాయకుడు సింహాద్రి తీవ్రంగా ఆరోపిస్తూ పలు అనుమానాలు వ్యక్తం చేశారు. రహదారి నిర్మాణం కొరకు కేటాయించిన డబ్బులు ఉన్నట్లా.లేనట్లా ఉంటే ఎందుకు అధికారులు రహదారి నిర్మాణపు పనులు పూర్తి చేయలేదు అనే



ప్రశ్న స్థానిక ప్రజల లోకలుగుతుందని.ప్రస్తుతం రహదారి గుంతల మయంగా మారిందని గతంలో రహదారి చాలా బాగుండేదని నేడు పరిస్థితి చాలా అధ్వానంగా ఉందని. ప్రజలు నడవడానికి కూడా వీలులేనిపరిస్థితి ఏర్పడిందని నాయకుడు సింహాద్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఇంజనీరింగ్ శాఖ అధికారుల నిర్లక్ష్యం. అశ్రద్ధ వలన నేటికీ



రహదారి పూర్తి కాలేదనే భావన కలుగుతుందని అనంతగిరి మండల ఇంజనీరింగ్ అధికారి పర్యవేక్షణ ముమ్మాటికీ లేదని రహదారి వివరాలు కోరితే అధికారి తప్పించు తిరుగుతున్నారని అనేకమార్లు పాతకోట గ్రామ రహదారి విషయంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ప్రయోజనం లేదని అయినా అన్నారు. రహదారి నిలుపుదల. నిధులఅనుమానాలపై ప్రజా స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేస్తానని నాయకుడు సింహాద్రి వెల్లడించారు. రహదారి నిర్మాణం పై అనంతగిరి మండల ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ అధికారికి ప్రజా జ్యోతి దినపత్రిక వివరణ కోరగా సరైన సమాధానం చెప్పకుండా దాటవేశారు.

# ఘంటసాల మధుర స్వరం మరువలేనిది

: బిసి రాజారెడ్డి

శ్రీ అరుణ భారతి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఘంటసాల గాన కచేరి

= ఉగాది పండుగ సందర్భంగా ఘంటసాల గాన కచేరి కార్యక్రమం ఏర్పాటు చేసిన బిసి రాజారెడ్డి

= అభినవ ఘంటసాల డి.ఎ.మిత్ర గారి బృందం ఆధ్వర్యంలో గీతాలాపనలు

= ఆకట్టుకున్న నెహ్రూ స్కూల్ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

**బనగానపల్లె ప్రతినిధి ప్రజా జ్యోతి మార్చి 16 :** ఘంటసాల వెంకటేశ్వరరావు గారి మధుర స్వరం నాటి, నేటి , భవిష్యత్ తరాల వారు కూడా మరువలేనిదని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్, శ్రీ అరుణ భారతి సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు బిసి రాజారెడ్డి అన్నారు. ఉగాది పండుగ సందర్భంగా శ్రీ అరుణ భారతి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో బిసి రాజారెడ్డి గారు ఘంటసాల గాన కచేరి కార్యక్రమం ఏర్పాటు చేశారు. బిసి గుర్రెడ్డి కాలనీలోని ప్రియదర్శిని స్కూల్ ఎదురుగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముందుగా బిసి రాజారెడ్డి ఘంటసాల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిసి రాజారెడ్డి




మాట్లాడుతూ... కలియుగ ప్రత్యక్ష దైవం ఏడుకొండల వెంకటేశ్వర స్వామి వారి ఎదుట కూర్చుని పాటలు పాడిన ఘనత ఒక్క ఘంటసాల గారికే దక్కిందన్నారు. అటువంటి మహోన్నతమైన వ్యక్తిని స్మరించుకుంటూ ఘంటసాల గాన కచేరి కార్యక్రమం ఏర్పాటు చేయడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఘంటసాల స్వరం నుంచి జాలువారిన పాటలు, భగవద్గీత శ్లోకాలు, పౌరాణిక, జానపద పద్యాలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. ఘంటసాల పాటలను నేటి యువత సైతం సామాజిక మాధ్యమాల్లో వెతికి మరి వింటున్నారంటే ఆయన స్వరం ఎంత మధురంగా , వినసొంపుగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చున్నారు. ఘంటసాల స్వరం మరొకరి నోట ఇంతవరకు వినపడలేదని చెప్పడంలో అతిశయోక్తి లేదన్నారు. ఘంటసాల గారు పాటలు పాడిన సినిమాలు ఎంత ఘనవిజయం సాధించాయో మనకందరికీ తెలిసిన విషయమే అన్నారు. ఘంటసాల స్వరాలు పలికిన పాతాళ భైరవి సినిమా నేటికీ 75 సంవత్స



రాలు పూర్తి చేసుకోవడం కూడా ఇవ్వాలే కావడం ఎంతో విశేషం అన్నారు. నేటి యువత కళలు, సాహిత్యం, జానపదం పై దృష్టి సారించి వాటిని నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భవిష్య త్ తరాలకు కూడా కళలు, సాహితి సాంస్కృతిక కార్య క్రమాల పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కళలు, కళాకారులు, సాహిత్యం సజీవంగా ఉన్నప్పుడే సమాజం కూడా బాగుపడుతుందన్నారు. ప్రతిఒక్కరూ కళలను కళాకారులను గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా నెహ్రూ స్కూల్ విద్యా సంస్థల యాజమాన్యం వారు పిల్లలకు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. చిన్నారుల్లో ప్రతిభను గుర్తించి వారిని సాంస్కృతిక కార్యక్రమాల విషయంలో ముందుండి నడిపిస్తున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డి.ఎ.మిత్ర వారి బృందం, శ్రీ అరుణ భారతి సాంస్కృతిక సంస్థ సభ్యులు పాల్గొన్నారు.,

# రైతన్న మీకోసం కార్యక్రమం



**శిరివెళ్ళ మార్చి 16 ప్రజా జ్యోతి న్యూస్ :** సిరివెళ్ల మండల పరిధిలోని బోయలకుంట్ల గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు బోయలకుంట్ల గ్రామంలో జరిగిన కార్యక్రమానికి మండల టిడిపి కన్వీనర్ మరియు రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన అన్నదాత సుఖీభవ మూడవ విడత, పిఎం కిసాన్ గురించి ఫార్మర్ యాప్ మరియు రబీ సీజన్ లో వేసిన పంటలకు ఈ కేవైసీ చేయించుకోవాలని అలాగే వచ్చే ఖరీఫ్ కు ఏ విత్తనాలు వేసుకుంటే అధిక దిగుబడులు వచ్చే విధంగా అవగాహన కల్పించడం జరిగింది. ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా ఐదు సూత్రాలనునీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్ ,ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుండి పూర్తి మద్దతి రైతుల ఇంటి వద్దకే వెళ్లి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుధాకర్,వ్యవసాయ విస్తరణాధికారి నాగార్జున రావు,రైతు సేవా కేంద్ర సిబ్బంది,పశుసంవర్ధక శాఖ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలు





**రుద్రవరం మార్చి 16 ప్రజా జ్యోతి న్యూస్ :** మండల కేంద్రం రుద్రవరం తో పాటు నరసాపురం గ్రామంలో 10 పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభము అయ్యాయి. రుద్రవరం జడ్పీహెచ్ పాఠశాలలో 222 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా 1 గైరాజరయ్యారు. అలాగే నరసాపురం థామస్ పాఠశాలలో 176 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా 2 గైర్హాజర్ అయినట్లు పరీక్షల చీఫ్ సుబ్బరాయుడు తెలిపారు. ప్లైయిన్ స్క్వాడ్ అధికారి రామసుబ్బయ్య, సిట్టింగ్ స్క్వాడ్, గురు ప్రసాద్ తనిఖీ చేశారు.

# పి. అంకంపాలెం అభివృద్ధికి 'కూటమి' పెద్దపీట

ఎంపీటీసీ నాలి శ్రీనివాస్ యాదవ్

"కూటమి ప్రభుత్వం అంటేనే అభివృద్ధి" అని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తోందని ఎంపీటీసీ నాలి శ్రీనివాస్ వెల్లడి.లి

పోలవరం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పనితీరుపై ప్రశంసలు.

**( జీలుగుమిల్లి / ప్రజాజ్యోతి) :** గ్రామాల అభివృద్ధియే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని పి. అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీను అన్నారు. సోమవారం గ్రామంలోని శ్మశాన వాటిక (బరియల్ గ్రౌండ్) వద్ద ఉపాధి హామీ పథకం ( ఎన్.ఆర్.జి.ఎస్ ) నిధులు 20 లక్షల రూపాయలతో చేపట్టనున్న రెండు షెడ్ల నిర్మాణం మరియు బోరు బావి పనుల గురించి ఆయన వివరాలను వెల్లడించారు.

**20 నెలల్లో రూ. 1.20 కోట్ల నిధులు :** ఈ సందర్భంగా ఎంపీటీసీ నాలి శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత 20 నెలల కాలంలోనే పి. అంకంపాలెం పంచాయతీ అభివృద్ధికి సుమారు కోటి 20 లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఇంత భారీ మొత్తంలో నిధులు మంజూరు చేసినందుకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజులకు గ్రామస్తుల తరపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు మరియు అభినందనలు తెలియజేశారు.

**అభివృద్ధి పథంలో రాష్ట్రం :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని ఆయన కొనియాడారు. "కూటమి ప్రభుత్వం అంటేనే అభివృద్ధి" అని, గ్రామంలో మరిన్ని మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. పోలవరం నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గ్రామ ప్రజల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ మరియు మండల స్థాయి ప్రతినిధులు పాల్గొన్నారు.
బుద్ధ జగ్గారావు (సర్పంచ్)
పాలగాని నాగరాజు ఉప సర్పంచ్
తోట బాలు మండల బీసీ సెల్ అధ్యక్షుడు
రామాంజనేయులు పిఆర్ ఏఈ
కృష్ణమూర్తి (పంచాయతీ కార్యదర్శి
సురేష్ ఇంజనీరింగ్ అసిస్టెంట్
మరియు గ్రామ ప్రముఖులు దగ్గుమిల్లి ఆంజనేయులు, ఏసుబాబు తో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పాతకొత్తచెరువు గ్రామంలోకి ఆర్టీసీ బస్సులు రావాలి

జిల్లా జాయింట్ కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతురు పరమేష్



**గుంతకల్లు మార్చి 16 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ నిబంధనల ఆధారంగా పాతకొత్తచెరువు గ్రామంలోకి ఆర్టీసీ బస్సులు రావాలి కానీ ప్రభుత్వ నిబంధ నలకు వ్యతిరేకంగా బస్సులు హైవేపై వెళ్తున్నాయి ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కు తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని సోమవారం జిల్లా కలెక్టర్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతురు రమేష్ ఫిర్యాదు చేశారు. ఓతురు రమేష్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులు పాతకొత్తచెరువు హైవేపై కాకుండా గ్రామంలోకి బస్సు రావాలని పాత కొత్త చెరువు గ్రామంలో దాదాపుగా 3000 మంది జనాభా, ప్రాథమి క ఆరోగ్య కేంద్రం, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సంక్షేమ హాస్టల్ ఉంది ప్రభుత్వ నిబంధ నలో అమలు చేయాలని ఆర్టీసీ బస్సు గ్రామంలోకి నడపాలని సందర్భంగా కోరడం జరిగింది.

# పీజీఆర్ఎస్‌లో ప్రజా అర్జీల స్వీకరణ

-- అధికారులకు సంయుక్త కలెక్టర్ సూచనలు

**బాపట్ల మార్చి 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట స్వీకరించి పరిశీలించారు. ప్రజా సమస్యలను అధికారులు బాధ్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని ఆమె సూచించారు.ఈ సందర్భంగా ప్రతి అర్జీని పరిశీలించిన సంయుక్త కలెక్టర్ తన పరిధిలో ఉన్న సమస్యలకు అక్కడికక్కడే పరిష్కార మార్గాలు చూపారు. మరికొన్ని అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తూ క్షేత్రస్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం జిల్లాలో నిర్వహించనున్న రైతన్న మీకోసం కార్యక్రమంపై ఆమె మాట్లాడారు. వ్యవసాయ శాఖ రూపొందించిన కరపత్రాలు, గోడపత్రాలను విడుదల చేశారు. ఈ నెల 16 నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమాలు 17, 18, 23, 24, 25 తేదీల వరకు గ్రామాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులకు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంట లు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని చెప్పారు. గ్రామ సచి వాలయాల స్థాయిలో బృందాలు ఏర్పాటు చేసి ప్రతి రోజు రైతు కుటుంబాలను సందర్శించేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అలాగే జాతీయ పశు వ్యాధి నియంత్రణ టీకాల కార్యక్రమం ఈ రోజు నుంచి ఏప్రిల్ 29 వరకు కొనసాగుతుందని, పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవె న్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల, వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.



# అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహ ప్రారంభోత్సవం లో పాల్గొన్న డాక్టర్ పత్తి హిమబిందు



**గుంతకల్లు మార్చి 16 (ప్రజా జ్యోతి):** ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన మహనీయుడు ఆయన త్యాగానికి చిహ్నంగా అమరావతి తుళ్లూరులో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ఆయన నిరాహార దీక్షకు ప్రతీకగా ఆంధ్ర రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతులమీదుగా 58 అడుగుల కాంస్య విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అనంతపురం జిల్లా టిడిపి డాక్టర్ సెల్లు జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు త్యాగం యువతకు ఆదర్శం

– జిల్లా కలెక్టర్



**బాపట్ల మార్చి 16 (జ్యోతి జిల్లా ప్రతినిధి) :** అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా బాపట్ల జిల్లా కలెక్టరేట్ న్యూ వీసీ హాల్‌లో సోమవారం కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్. వినోద్ కుమార్ వాసుదేవా , బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భాషా ప్రాతిపదికన ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. సామాజిక సమానత్వం, దళితుల హక్కుల కోసం ఆయన చేసిన కృషి నేటి తరాలకు ఆదర్శమని తెలిపారు.ఎమ్మెల్యే వేగేశన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు 58 రోజుల ఆమరణ నిరాహార దీక్ష ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు. యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఆర్డీవో పి. గ్లోరియా, బీసీ సంక్షేమ శాఖ డీడీ శివ నాగేశ్వరరావు, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి అబ్బులు, కలెక్టరేట్ అధికారులు, ఆర్య వైశ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రుద్రవరం మండల రైతులకు తహాశీల్దార్ కీలక సూచనలు



**రుద్రవరం మార్చి 16 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం మండలంలోని ఎనిమిది గ్రామాలైన చందలూరు, చిన్నకంబలూరు, కోటకొండ, మందలూరు, పెద్దకంబలూరు, శ్రీరంగాపురం, టి లింగందిన్నె, వెలగపల్లె గ్రామాలలో ప్రభుత్వం నిర్వహించిన భూ రీ–సర్వే ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని, గతంలో క్షేత్రస్థాయి పరిశీలనకు రాని వారు మరియు వివరాలు అందజేయని పట్టాదారుల భూములను ప్రస్తుతం 'జాయింట్ ఎల్‌పీఎం' లుగా నమోదు చేయడం జరిగిందని రుద్రవరం మండల తహసీల్దార్ ధోని ఆల్ఫ్రెడ్ సోమవారం తెలిపారు. మండల వ్యాప్తంగా సుమారు 1009 జాయింట్ ఎల్‌పీఎంలు ఉన్నాయని, వీరందరికీ ప్రభుత్వం గొప్ప వెసులుబాటు కల్పిస్తూ జీవో నంబర్ 400ను విడుదల చేసిందని ఆయన పేర్కొన్నారు. దీని ప్రకారం, రైతులు కేవలం 50 రూపాయలు ఆన్‌లైన్ ద్వారా చెల్లించి తమ భూములను వ్యక్తిగత ఎల్‌పీఎంలుగా మార్చుకోవడానికి దరఖాస్తు చేసుకోవచ్చని, ఈ అవకాశం జూన్ 30, 2026 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని వివరించారు. ఇదే సమయంలో ఎల్‌పీజీ గ్యాస్ సరఫరా గురించి వస్తున్న వదంతులను నమ్మవద్దని, జిల్లాలో గ్యాస్ కొరత ఏమీ లేదని స్పష్టం చేశారు. నంద్యాల కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని, అక్రమ నిల్వలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్యాస్ కావాల్సిన వారు నేరుగా ఫోన్ లేదా వాట్సాప్ ద్వారా రీఫిల్ బుక్ చేసుకోవచ్చని ఆయన సూచించారు.

# నేడు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



**గుంతకల్లు మార్చి 16 (ప్రజా జ్యోతి):** రంజాన్ మాసం పురస్కరించి గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఎమ్మెల్యే గుమ్మనురు జయరాం మరియు వారి సోదరులు తరపున ముస్లిం సోదరులకు మంగళవారం సాయంత్రం పట్టణంలోని భాగ్యనగర్ లోని ఈద్ మైదానంలో ఇఫ్తార్ విందు ఇవ్వడం జరుగుతున్నది. ఈ ఇఫ్తార్ విందుకు ప్రతి ఒక్క ముస్లింలు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు హాజరుకావాలని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తు న్నట్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, వారి సోదరులు మరియు గుంతకల్లు టిడిపి ముస్లిం నాయకులు తెలిపారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి



**ఎమ్మిగనూరు మార్చ్ 16(ప్రజా జ్యోతి ):** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం పక్కన కర్నూలు జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అమరజీవి పొట్టి శ్రీరాములు గారి 125వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అమరజీవి పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, ఆయన జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన నిరాహార దీక్ష, త్యాగాలు ఎప్పటికీ స్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను స్మరించుకుంటూ రక్తదాన శిబిరం నిర్వహించడం ఎంతో అభినందనీయమని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే ఎమ్మిగనూరు పట్టణంలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి తాను సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్, ఏఎంసీ చైర్మన్, టీడీపీ కర్నూలు పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ల చంద్రశేఖర్, టౌన్ బ్యాంక్ చైర్మన్, బీజేపీ అసెంబ్లీ కో–కన్వీనర్, పట్టణ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, కూటమి నాయకులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## తాగునీటి చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బీవీ



**ఎమ్మిగనూరు మార్చ్ 16(ప్రజా జ్యోతి ):** వేసవి కాలంలో ప్రజలు తాగునీటి కొరత మరియు డీహైడ్రేషన్ సమస్యలతో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఎమ్మిగనూరు పట్టణంలోని ఇంద్రానగర్ శ్రీనివాస సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన తాగునీటి చలివేంద్రాన్ని గౌరవ ఎమ్మెల్యే బీవీ జయంగేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు ఆరోగ్య సమస్యలకు గురికాకుండా తరచూ నీరు తాగుతూ అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండేలా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు, పట్టణ కమిటీ సభ్యులు, వార్డ్ నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఇరాన్ యుద్ధం పై ఆర్టిస్ట్ విజయ్ వ్యంగ్య చిత్రం




**ఆళ్లగడ్డ మార్చి 16 ప్రజా జ్యోతి న్యూస్ :** ఇరాన్, అమెరికా, ఇజ్రాయిల్ దేశాల మధ్య జరుగు చున్న యుద్ధం రోజు రోజుకి ఎంతో ఆందోళన తరంగా మారుతున్న నేపథ్యంలో ఆళ్లగడ్డ కు చెందిన ప్రముఖ చిత్రకారుడు విజయ్ తన కుంచె నుండి ఒక వ్యంగ్య చిత్రాన్ని రూపొందించారు. ఇరాన్ హార్మోజ్ జల సంధిని మూసి వేయడంతో భారత్ లాంటి దేశాలకు సరుకుల రవాణా ఆగి పోవడంతో ఆందోళన మొదలైంది. ఈ యుద్ధం ఎప్పుడు ఆగి పోతుందో ఖచ్చితంగా చెప్ప లేని పరిస్థితికి అద్దం పట్టేలా ఒక ఇంటి లో భార్య భర్తల కలహాలు ఆ ఇంటిలోని పిల్లలు విలా సమస్యల కు సరి అవుతారో అలాగవే పుస్తుతం జరుగు చున్న యుద్ధం వల్ల పెట్రోకలు, జీజలు, ఎరువులు, ఎలక్ట్రానిక్స్, లోహాల ధరలు పెరగ వచ్చునన్న ఆందోళనను వ్యక్త పరుస్తూ యుద్ధం త్వరలోనే ముగిసి ప్రపంచంలో శాంతి నెలకొనగల దన్న ఆశాభావాన్ని విజయ్ వ్యక్త పరిచారు.

## NMMS కు బనగానపల్లె విద్యార్థులు ఎంపిక కావడంపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి హర్షం



**బనగానపల్లె ప్రతినిధి ప్రజా జ్యోతి మార్చి 16 :** NMMS (నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్) కు ఎంపికైన బనగానపల్లె నియోజకవర్గం చెందిన నలుగురు విద్యార్థులకు అభినందనలు తెలిపిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి నేడు బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులు పి. నాగరాజు తో కలిసి మంత్రిని కలిసిన చీవీమీ కు ఎంపికైన నలుగురు విద్యార్థులు ముక్కామల్ల జడ్పీ హైస్కూల్ లో 8 వ తరగతి చదువుతున్న మానస, శ్వేత, అజిత్ కుమార్, మధురిమ ఈ సందర్భంగా స్కాలర్షిప్ సాధించిన నలుగురు విద్యార్థులకు తన చేతుల మీదుగా మెమొంటోలు, షీల్డ్ లు అందజేసిన మంత్రి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ప్రత్యేకంగా ప్రశంసించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి,

## ఈ నెల 19న శ్రీరంగాపురంలో పోలేరమ్మ తిరుణాల.



**రుద్రవరం మార్చి 16 ప్రజా జ్యోతి న్యూస్ :** ఈనెల 19వ తేదీన శ్రీరంగాపురం గ్రామంలో పోలేరమ్మ తిరుణాల నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వారు మాట్లాడుతూ పోలేరమ్మ తిరుణాల సందర్భంగా వృషభములకు బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే రాతి గుండు, ఇసుక సంచి ఎత్తడం, ట్రాక్టర్ రివర్స్ పందెములు నిర్వహిస్తున్నామన్నారు. 20వ తేదీన చెక్కభజన, 21వ తేదీన కోలాటం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. బండలాగుడు పోటీలలో గెలుపొందిన వృషభములకు మొదటి బహుమతి 50000 రెండో బహుమతి 40 వేలు మూడో బహుమతి 30,000 నాలుగో బహుమతి 20000 ఐదో బహుమతి 10000 చొప్పున బహుమతులు అందజేస్తామన్నారు. అలాగే కార్యక్రమాలకు హాజరయ్యే వారికి భోజన వసతి కల్పించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.

## పంట పొలాల్లోకి దూసుకు వెళ్లిన కారు.

నలుగురికి స్వల్ప గాయాలు.




**రుద్రవరం మార్చి 16 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం మండలంలోని ముత్తలూరు గ్రామ మెట్ట సమీపంలో కారు అదుపుతప్పి పొలాల్లోకి దూసుకు వెళ్ళింది. ఈ ప్రమాదంలో నలుగురికి స్వల్ప గాయాలు అయ్యాయి. గ్రామస్తులు వివరాల మేరకు ఆదివారం రాత్రి అహోబిలం వైపు నుంచి ఆళ్లగడ్డ కు వస్తున్న కారు ముత్తలూరు మెట్ట మలుపు దగ్గర అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది అన్నారు.ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న నలుగురికి స్వల్ప గాయాలు అయినట్లు గ్రామస్తులు తెలిపారు. గాయపడిన వారిని 108 వాహనం ద్వారా ద్వారా ఆళ్లగడ్డ ప్రభుత్వఆసుపత్రికి తరలించారు అన్నారు. కారులో ప్రయాణిస్తున్న వారు తెలంగాణ వాసులుగా తెలుస్తోంది. ప్రమాదంలో కారు పూర్తిగా దెబ్బతిన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

## జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవి అమ్మవారి హుండీ ఆదాయం



**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి మార్చి 16 :** జగన్మాత శ్రీ ఈశ్వరీదేవి అమ్మవారికి భక్తులు సమర్పించిన హుండీలలోని కానుకలు లెక్కింపుప్రక్రియను సోమవారం మఠా ధిపతులు శ్రీవీరశివకుమారస్వాములవారి సమక్షంలో, దేవదాయ శాఖ కార్యనిర్వహ ణాధికారి శ్రీ బి.వి. జగన్ మోహన్ రెడ్డి మరియు తనిఖీ అధికారి శ్రీ జనార్ధన్, బ్యాంకు అధికారి తదితర ప్రభుత్వ అధికారుల సంయుక్త పర్యవేక్షణలో,శ్రీ ఈశ్వరీమాత మహిళా సేవ బృందం తదితర భక్తులు మరియు మఠం సిబ్బంది హుండీ కానుకలును లెక్కించగా మొత్తం రూ. 509071=00(ఐదు లక్షల తొమ్మిది వేల డెబ్బై ఒక్కటి) రూపాయలు హుండీ కానుకలు రూపేణా మఠమునకు ఆదాయం వచ్చినట్లు కార్యనిర్వహణాధికారి శ్రీ బి.వి.జగన్ మోహన్ రెడ్డి తెలియజేశారు.

## పదివ తరగతి పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

– పరీక్షా కేంద్రాలను పరిశీలించిన స్థానిక ఎస్. ఐ ఎస్ సత్యన్నారాయణ






**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుండి ప్రారంభమైన నేప ధ్యంలో పొందూరు మండల ంలోని పరీక్షా కేంద్రాల వద్ద స్థానిక ఎస్. ఐ సత్యన్నారా యణ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు మం డలం పొందూరు , తాడివ లస , కింతలి , వావిలపల్లి పేట పరీక్షా కేంద్రాలను పరి శీలించారు.పరీక్షలు రాసే విద్యార్థులు ఎటువంటి సెల్ ఫోన్లు , స్మార్ట్ వాచ్ లు ,ఇతర ఎలక్ట్రికల్ పరికరాలు తీసుకెళ్లేందుకు ఆస్కారం లేకుండా తనిఖీలు చేశారు.పరీక్షా కేంద్రాల బాగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. పరీక్షా కేంద్రాల చుట్టుప్రక్కల జిరాక్స్ , ఇంటర్నెట్ ,ప్రింటింగ్ షాపులను తెరవకుండా చర్యలు తీసుకున్నారు. 144 సెక్షన్ అమలు లో ఉందని ,నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్. ఐ సత్యన్నారాయణ హెచ్చరించారు.

# పంచసూత్రాలతో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ ధ్యేయం.



**రుద్రవరం మార్చి 16 ప్రజా జ్యోతి న్యూస్ :** పంచ సూత్రాల పథకంతో వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయం మరియు అనుబంధ శాఖల అధికారులు రైతుల ఇంటికి వెళ్లి వ్యవసాయాన్ని ఎలా అభివృద్ధి బాటలో పయనించాలో వివరిస్తారని మండల వ్యవసాయ అధికారి జి సుమతి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల తాసిల్దార్ ధోని ఆల్ఫ్రెడ్ మండలం మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ బాగ్య లక్ష్మి ఆధ్వర్యంలో రుద్రవరం గ్రామంలో ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి సుమతి మాట్లాడుతూ నేటి నుండి 18వ తేదీ వరకు అలాగే 23వ తేదీ నుండి 25వ తేదీ వరకు మండలంలోని14 రైతు సేవ కేంద్రాలలో రైతన్న మీకోసం వారోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల సూచనల ప్రకారం గ్రామాల్లో ఉన్న ప్రతి రైతు కుటుంబాలను స్వయంగా వారి ఇంటి వద్దకే వెళ్లి వ్యవసాయ శాఖ రూపొందించిన 5 పంచ సూత్రాల గురించి వివరించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో ముఖ్యంగా నీటి భద్రత, డిమాండు ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ ప్రభుత్వం నుండి పూర్తి మద్దతు మొదలగు అంశాల గురించి వివరించి చర్చించేందుకు వీలుగా వ్యవసాయం మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో 3 టీములుగా ఏర్పడి ప్రతి రైతు కుటుంబం దగ్గరికి వెళ్లి 15 నిమిషాల సమయం కేటాయించి పైన తెలిపిన విషయాల గురించి రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోని సిబ్బందికి సహకరించాలని రైతులను కోరారు .ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు రైతు సేవ కేంద్రాల సిబ్బంది గ్రామ రెవెన్యూ అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ఎస్పీ సూచనలు



**బాపట్ల మార్చి 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ దృష్టికి తీసుకువచ్చారు. మొత్తం 59 మంది అర్జీదారులు వరకట్న వేధింపులు, కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీలు తదితర సమస్యలపై ఫిర్యాదులు సమర్పించారు.ప్రతి అర్జీదారుతో ప్రత్యక్షంగా మాట్లాడిన ఎస్పీ వారి సమస్యలను పూర్తిగా విని, అర్జీలను పరిశీలించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా చట్టపరంగా విచారణ చేసి నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. ఒకే సమస్యపై ప్రజలు మళ్లీ మళ్లీ అర్జీలు పెట్టుకునే పరిస్థితి రాకుండా సంతృప్తికరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలకు న్యాయం జరిగేలా ప్రతి కేసును బాధ్యతగా తీసుకుని విచారణ జరపాలని, అవసరమైతే బాధితులకు చట్టపరమైన సహాయం అందించాలని అధికారులకు ఎస్పీ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక సమర్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, పీజీఆర్ఎస్ సెల్ ఎస్.ఐ లక్ష్మీరాజ్యం సహా ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు

– ఎంపిడిఓ కార్యాలయంలో ఘనంగా

అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండల కేంద్రంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమర యోధుడిగా ,ఆంధ్ర రాష్ట్ర నిర్మాణానికి తన ప్రాణాలను అర్పించిన మహనీయుడు అమరజీవి పొట్టిశ్రీరాములు అని పేర్కొన్నారు. తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం రావాలనే సంకల్పంతో ఆయన చేసిన నిరాహార దీక్ష భారత చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిందన్నారు. యువత ఆయన ఆత్మస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కిల్లి నాగేశ్వర రావు , డిప్యూటీ ఎంపిడిఓ లు పొందూరు సింహాచలం,దుంపల అప్పన్న ,ఎంపిడిఓ కార్యాలయం సిబ్బంది ,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రైతన్నా! మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి




**రామాపురం మార్చి 16 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం,నల్లగుట్టపల్లి బీసీ కాలనీలో నిర్వహించిన "రైతన్నా! మీకోసం" కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతుల సంక్షేమం మరియు వ్యవసాయ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న పంచసూత్రాలపై రైతులకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.కార్యక్రమంలో భాగంగా మంత్రి గ్రామంలో ఇంటింటికి తిరిగి రైతులను కలిసి అన్నదాత సుఖీభవ పథకం కింద అందుతున్న నిధుల గురించి ఆరా తీశారు.రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాల ప్రయోజనాలు పూర్తిగా చేరేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ప్రకృతి పరిస్థితులు ఎలా ఉన్నా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ముఖ్య ఉద్దేశమని మంత్రి తెలిపారు.రైతుల ఆదాయం పెంచేందుకు మరియు వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు మరియు పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాపట్లలో వైఎస్ఆర్సిపి యువజన విభాగం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**బాపట్ల మార్చి 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల పట్టణంలోని త్రవ్వ కాలువ వద్ద వైఎస్ఆర్సిపి యువజన విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ప్రారంభించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు చల్లని తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా కోన రఘుపతి మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలను యువత ముందుకు వచ్చి నిర్వహించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, మహిళా నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాయచోటి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తాం.

మంత్రి రాంప్రసాద్ రెడ్డి.

నియోజకవర్గానికి సాగునీరు.తాగునీరు.అందిస్తాం.

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.




**రామాపురం మార్చి 16 ప్రజా జ్యోతి :** రాయచోటి నియోజకవర్గం లో ప్రజలకు ఏది తక్కువ లేకుండా చూసి అన్ని విధాల అభివృద్ధి చేస్తారని. అలాగే నియోజకవర్గంలో ప్రజలకు రైతులకు తాగునీరు సాగునీరు అందిస్తామని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన రామాపురంలో సోమవారం నూతనంగా ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు మండల ప్రజలు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యి ఆయనకు గజమాలల తో ఘనంగా స్వాగతం పలికారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి పార్టీ కార్యాలయానికి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గం లోని అన్ని మండలాలు అన్ని మండలాల్లోని అన్ని గ్రామాలను ప్రత్యేక దృష్టితో అభివృద్ధిలో నడిపించేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నారని చెప్పారు .వెలిగల్లు ప్రాజెక్టు నుండి రామాపురం. లక్కిరెడ్డిపల్లె.గాలివీడు మండలాల్లో దాదాపు కొన్ని మినహా అన్ని చెరువులకు నిరంధించిన ఘనత తమదేనని అన్నారు. గత ప్రభుత్వంలో వెలిగల్లు నేటిని వృధా చేశారని ఆయన మండిపడ్డారు.వెలిగల్లు కాలువలకు పూర్తిస్థాయిలో నీరందించే కార్యక్రమం చేపడతామని తెలిపారు.తక్కువ ఖర్చుతోనే కృష్ణా జలాలను వెలిగేళ్లు ప్రాజెక్టుకు తీసుకువచ్చామని అన్నారు. మండలాల పరిధిలో అన్ని గ్రామాలకు సిమెంట్ రోడ్లు త్రాగునీరు డ్రైనేజీ వంటివి ప్రత్యేక శ్రద్ధతో పూర్తి చేస్తున్నట్లు ఆయన అన్నారు. అలాగే నియోజకవర్గంలోని అన్ని దేవాలయాలకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. మండల కేంద్రమైన రామాపురంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభం దృశ్య పార్టీని బలోపేతం చేసేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నామని అన్నారు. పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు ప్రతి నాయకుడికి అండగా నిలుస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి మాట్లాడుతూ అన్ని మండలాల్లో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అన్ని విధాలా కృషి చేస్తున్నామని తెలిపారు. రామపురంలో టిడిపి పార్టీ కార్యాలయాలు ప్రారంభించి ప్రజలకు మరింత దగ్గరగా అయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు నాయకులకు అండగా నిలుస్తామని పార్టీని నమ్ముకున్న వారికి ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రమేష్ రెడ్డి రామాపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి. పార్టీ నాయకుడు బాలి శెట్టి చంద్రమౌళి. పప్పిరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి. ఎం ఎల్ వెంకటరామిరెడ్డి. టిడిపి రాష్ట్ర కార్యదర్శి జి. నాగేంద్ర నాయుడు. చెన్న కృష్ణారెడ్డి. రెడ్డి కుమార్. రేకం ఆంజనేయులు బ్రదర్స్. రాయచోటి జనసేన నాయకుడు మహేశ్వర్ రెడ్డి.బండారు తిమ్మారెడ్డి.నాగ సుబ్బారెడ్డి రాంబసిరెడ్డి. నాగబసిరెడ్డి. రామకృష్ణ గౌడ్. మదన శ్రీనివాసులు. మహబూబ్ బాషా. ధనుంజయ చిట్టిరెడ్డి. సహదేవ రెడ్డి.తదితరులు పాల్గొన్నారు.అనంతరం స్థానిక రహదారులు భవనాల గెస్ట్ హౌస్ నుండి మంత్రి పాదయాత్రగా నూతన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం వద్దకు వచ్చారు ఈ కార్యక్రమంలో బ్యాండ్ మేళాలు చెక్కభజనలు కోలాటం సుగాలీల నృత్యాలు వంటివి ప్రజలను బాగా ఆకట్టుకున్నాయి అనంతరం భారీ పూలమాలతో క్రేన్ ద్వారా మంత్రికి స్వాగతం పలికించారు వచ్చిన ప్రజలందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం

**మార్చి 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్** :ఒంటిమిట్ట శ్రీ కోదండ రామ స్వామి వారి బ్రహ్మోత్సవాల నిర్వహణ, ఏప్రిల్ 1న రాముల వారి కల్యాణోత్సవం సందర్భం గా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి,ఎస్.పి, టిటిడి జె ఈ ఓ వి.వీర బ్రహ్మం తో కలసి సంబంధిత టి టి డి, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఒంటి మిట్ట శ్రీ కోదండ రామ స్వామి వారి ఆలయం లో శ్రీ రామ నవమి బ్రహ్మోత్సవాల నిర్వహణ పై సోమవారం ఉదయం ఒంటిమిట్ట టిటిడి అతిథి గృహం లో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి,టిటిడి జె ఈ ఓ వి.వీర బ్రహ్మం,సి వి ఎస్ ఓ మురళీ కృష్ణ,ఎస్ పి షెల్కే నచికేత్ విశ్వనాథ్,రాజం పేట సబ్ కలెక్టర్ భావన, రాజం పేట ఏ ఎస్ పి మనోజ్ రామ నాథ్ హెడ్గే,డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడు లతో కలసి సమీక్ష. ఒంటిమిట్ట శ్రీ కోదండ రామ స్వామి వారి ఆలయంలో శ్రీ రామ నవమి బ్రహ్మోత్సవాల నిర్వహణ లో భాగంగా మార్చి 26 న అంకురార్పణ,మార్చి 27న శ్రీరామనవమి పర్వదిన ధ్వజారోహణము తో ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవం గా నిర్వహణ కు టి టి డి అధికారులు కోదండరామ స్వామి వారి ఆలయం,కళ్యాణ



వేదికల వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను,సంబంధిత అంశాలను జిల్లా కలెక్టర్ వారికి టి టి డి జే ఈ ఓ వివరించారు. రాముల వారి బ్రహ్మోత్సవాల నిర్వహణ, ఏప్రిల్ 1న రాముల వారి కళ్యాణోత్సవం సందర్భం గా రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు ముఖ్యమంత్రి చేతుల మీదుగా సమర్పణ నేపథ్యం లో భద్రతా ఏర్పాట్లు, వేసవి ని దృష్టి లో త్రాగునీరు పంపిణీ, భక్తుల రద్దీ నిర్వహణ- గ్యాల రీలు, క్యూ లైన్ ల నిర్వహణ కు ప్రత్యేక అధికారుల నిర్వహణ, మెడికల్ సదుపాయాలు- భక్తులకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ,పక్కా గా పారిశుధ్య నిర్వహణ, మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు,అంబులెన్స్ వాహనం ఏర్పాట్లు, పార్కింగ్ ప్రదేశాల నిర్ణయం, బ్యారీకేడింగ్,ఆలయం చుట్టూ వాహన సేవల నిమిత్తం రోడ్డు మరమ్మతులు,హెలిప్యాడ్, కడప టౌన్ నుండి, రైల్వే స్టేషన్ నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు, పాసులు పంపిణీ,అన్న ప్రసాదం పంపిణీ,మీడియా కవరేజ్ నిమిత్తం లైవ్ స్ట్రీమింగ్ ఏర్పాటు,టి టి డి అన్నదానం -గ్యాలరీ లలో పంపిణీ,పానకం పంపిణీ, నిరంతర విద్యుత్తుసరఫరా, పుష్పాలంకరణ,తలంబ్రాలు,సాంస్కృతికకార్యక్రమాలు, తదితర అంశాలపై శాఖల వారీగా సమీక్ష చేస్తున్న జిల్లా కలెక్టర్,టి టి డి, జే ఈ ఓ,సి వి ఎస్ ఓ,ఎస్.పి. ఈ కార్యక్రమం లో సంబంధిత టి టి డి అధికారులు,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రైతన్నా మీకోసం' కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత...!!

**లాభసాటి వ్యవసాయమే కూటమి ప్రభుత్వ లక్ష్యం...!!"**

**యువత వ్యవసాయంపై మక్కువ చూపాలంటే వ్యవసాయం లాభదాయక వృత్తిగా మారాలి...!!**





**జి.కొండూరు:( మార్చి 17,ప్రజా జ్యోతి రిపోర్టర్ భట్టిప్రోలు నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ సోమవారం గొల్లపూడిలో 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడుతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ...లాభసాటి వ్యవసాయమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా డీప్ టెక్నాలజీ, ఏఐ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డ్రోన్స్, రోబోటిక్స్ వంటి ఆధునిక సాంకేతికతల ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే వసంత తెలిపారు.అలాగే ఏటా రైతు కుటుంబానికి రూ.20 వేల చొప్పు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం కింద నిధులు అందిస్తున్నట్లు వెల్లడించారు. మైలవరం నియోజకవర్గంలో దాదాపు 30వేల మంది రైతులకు 2025-26 ఏడాదికి రూ.56.62 కోట్లు చెల్లించి నట్లు తెలిపారు. వ్యవసాయం లాభసాటిగా మారితేనే ఆర్థిక వ్యవస్థ గాడిలో పడుతుందన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బల ంగా ఉంటేనే రాష్ట్రం ఆర్థికంగా సుభిక్షంగా ఉంటుందని చెప్పా రు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసి రైతును రాజుగా నిలబెట్టాలనే సంకల్పంతో 'రైతన్న మీకోసం' కార్యక్ర మాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించినట్లు పేర్కొన్నా రు.యువత వ్యవసాయంపై మక్కువ చూపాలంటే వ్యవసాయం లాభదాయక వృత్తిగా మారాలన్నారు. డ్రోన్ టెక్నాలజీ, వ్యవ సాయ యాంత్రీకరణ, సేంద్రియ వ్యవసాయంతో పాటు, ప్రతి ఎకరాకు సాగునీరు అందించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. స్వర్ణాంధ్ర 2047 సాధన కోసం ప్రభుత్వం రూపొందించిన పది సూత్రాల్లో ఫార్మర్ అగ్రిటెక్ కీలకమైనదన్నారు.ఈ సందర్భంగానే మంత్రి కి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు ఘనస్వాగతం పలికారు. రైతు ఇళ్లకు వెళ్లి, వారితో మమేకమై వ్యవసాయం, సాగు పద్ధతులు, గిట్టుబాటు ధర గురించి వాకబు చేశారు. 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' కరపత్రాలు అందజేశారు. నీటి భద్రత, పంటల ప్రణాళిక, ఆధునిక సాంకేతికత, ఫుడ్ ప్రాసెసింగ్, మరియు మార్కెటింగ్ అంశాలపై అవగాహన కల్పించారు.వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖల అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు



**మార్చి 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్** : అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను ఆర్యవైశ్య సభ ఆధ్వ ర్యంలో అమ్మవారి శాలలో ఆయన చిత్రప టానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగి ంది. అనంతరం మార్కెట్ కూడలి వరకు నినాదాలు చేస్తూ అక్కడ ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలతో నివాళులు అర్పించి హాజరైన వారికి, ప్రజలకు చాక్లెట్లు పంచడం అయినది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ కార్యవర్గము,యువజన సంఘము, వాసవి క్లబ్, వనిత క్లబ్ సంఘ ప్రతినిధులందరూ పాల్గొనడం జరిగింది.

## ప్రశాంతంగా మొదటి రోజు పదవతరగతి పరీక్ష. దొర్నిపాడు



**దొర్నిపాడు. ప్రజాజ్యోతి మార్చి 16. ( టి. అఖిల్ రిపోర్టర్ ) :** దొర్నిపాడు జడ్పీ స్కూల్ లో. మొదటిరోజు పదవతరగతి పరీక్ష ప్ర శాంతంగా జరిగిందని ఎం.ఈ.ఓ మనో హర్ రెడ్డి తెలిపారు. అన్ని ఏర్పాట్లకు సంబంధించి. ఎక్కడ ఏ సమస్య రాకుండా చూసుకున్నామని. అలాగే ఎగ్జామ్స్ రాసిన ప్రతి విద్యార్థిని విద్యార్థులులకు. మజ్జిగ సదుపాయం కూడా కల్పించామని. అలాగే పిల్లలకు ఏదైనా సమస్య వొస్తే వెంటనే వైద్య సిబ్బందిని కూడా ఏర్పాటు చేశామని అలాగే పోలీస్ బందోబస్త్ కూడా ఉందని తెలిపారు

# చంద్రబాబు పన్నిన కుట్రలో వైయస్ సునీత బలి!



**మార్చి 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్** : వైయస్ వివేకా హత్య కేసులో చంద్ర బాబు ఆడుతున్న కుట్రలో వైఎస్ సునీత బలయ్యారంటూ ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. వైఎస్ వివేకానంద రెడ్డిని ఎవరు హత్య చేశారనేది ప్రపంచానికి అంత తెలుసని... ఇందులో వైయస్ జగన్మోహన్ రెడ్డికి, భారతమ్మకు, భాస్కర్ రెడ్డికి, అవినాష్ రెడ్డికి ఏం సంబంధం ఉందంటూ ప్రశ్నించారు? చంద్రబాబు నాయుడు వివేక కుమార్తె సునీతమ్మ మనసులో విషవృక్షాన్ని నాటారని అన్నారు. జగన్మోహన్ రెడ్డిని, భారతమ్మను సిబిఐ అధికారులు విచారణకు పిలిచి వారిని ముద్దాయిలుగా చేరిస్తే వైయస్ సునీతమ్మకు అప్పుడు మనసు చల్లబడుతుందని తెలిపారు. వివేకా హత్య కేసు దర్యాప్తు చేస్తున్న సంస్థను చంద్రబాబు నాయుడు చేతుల్లోకి తీసుకొని జగన్ మోహన్ రెడ్డిని, భారతమ్మను ఈ కేసులో ఇరికించాలని చూస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే విమర్శించారు.

# డిజిటల్ అరెస్ట్ అనేది చట్టంలో ఎక్కడా లేదు!

**దీనిపైన ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలి.**

**2వ పట్టణ సీఐ వంశీనాథ్ పిలుపు.**




**మార్చి 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్** : డిజిటల్ అరెస్ట్ అనేది చట్టంలో ఎక్కడా లేదని సైబర్ నేరగాళ్ల ఉచ్చుల్లో పడకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తతతో అవగాహన పెంపొందించుకోవాలని 2వ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.వంశీనాథ్ పిలుపునిచ్చారు భారతీయ రిజర్వ్ బ్యాంక్ సౌజన్యంతో హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక రాణీ తిరుమలాదేవి డిగ్రీ కళాశాలలో ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎస్సై మహబూబ్ బాషా తో కలిసి సిఐ వం శీనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరినైనా ఫిజికల్ గా తప్ప డిజిటల్ అరెస్ట్ అనేది చట్టంలో ఎక్కడా లేదని ఆయన తెలిపారు. విద్యార్థులు సెల్ ఫోన్స్ అవసరం మేరకే వినియోగించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సంక్షేమ పథకాలను ఆసరా చేసుకుని సైబర్ క్రైమ్స్ కు పాల్ప పడడం సర్వసాధారణమైనదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అత్యాశకు పోయి మనీ డబ్బింగ్ స్కీములకు అవకాశం ఇవ్వరాదని ఆయన హెచ్చరించారు అన్ నౌన్ లింక్స్ క్లిక్ చేయరాదని మోసపూరిత లింక్స్ పైన క్లిక్ చేయరాదని ఆయన హెచ్చరించారు. ఎవరైనా సైబర్ క్రైమ్స్ గురి అయిన తక్షణమే 1930 నెంబర్ కు వెంటనే ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. ఎస్సై మహబూబ్ బాషా మాట్లాడుతూ ఆన్లైన్ షాపింగ్ పేరిట వచ్చే ఓటిపి లకు ఉపాధి అవకాశాలను ఆశగా చూపించే మోసపూరిత సందేశాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకొని సైబర్ నేరాల బారిన పడరాదని హెచ్చరించారు అలాగే అనవసరమైన లింక్స్ కు అనవసరమైనటువంటి కాల్స్ కు స్పందించరాదని ఆయన సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరు సైబర్ నేరగాల ఎత్తుగడలను చిత్తు చేసే అంశాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని ఆయన కోరారు హెడ్స్ అధ్యక్షులు కృష్ణయ్య యాదవ్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని ముఖ్యంగా విద్యార్థులు యువత సైబర్ క్రైం పట్ల తమ చుట్టుప్రక్కల వారినీ మేలుకొలిపే విధంగా అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సైబర్ నేరాల పట్ల అవగాహనబంధించే ప్రోత్సహిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాట కళాకారుల బృందం సైబర్ క్రైమ్స్ పై రూపొందించిన పాటలు సభను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి తో పాటు హెడ్స్ కోఆర్డినేటర్ కె .ఉదయ్ కుమార్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రంపచోడవరంలో ఘనంగా ప్రారంభమైన గిరిజన క్రీడా ప్రతిభా వేట

**మారుమూల గిరిజన ప్రాంతాల్లో ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారికి సరైన వేదికను కల్పించడం.**

**ఎంపికైన క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి, వారిని ఉన్నత స్థాయి పోటీలకు సిద్ధం చేయడం.**



**( పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి ) :** గిరిజన ప్రాంతాల్లోని మారుమూల గ్రామాల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసే లక్ష్యంతో 'గిరిజన క్రీడాకారుల ప్రతిభా వేట' కార్యక్రమం సోమవారం రంపచోడవరంలో ఘనంగా ప్రారంభమైంది. స్థానిక ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల వేదికగా మార్చి 16, 17 తేదీల్లో రెండు రోజుల పాటు ఈ ఎంపికలు జరగను న్నాయి.ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, విజయ నాయక్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారికి విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన అద్భుతమైన మార్చ్ పాస్ట్‌తో ఘన స్వాగతం పలికారు. విద్యార్థుల ప్రదర్శనను డైరెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

**ఠిప్రతిభకు వేదిక.. ఉన్నత శిఖరాలకు బాట...**?ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, గిరిజన యువతలో సహజ సిద్ధమైన క్రీడా నైపుణ్యం ఉంటుందని, వారిని సరైన పద్ధతిలో గుర్తించి ప్రోత్సహిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారని ఆకాంక్షించారు. ఈ ఎంపికల ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారికి అవసరమైన శిక్షణ, సౌకర్యాలు కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో...

**అజీజ్:** ఏలూరు జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి

**రమణ:** రాష్ట్ర క్రీడా అధికారి

జగన్మోహన్: అల్లూరి జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి

వీరితో పాటు పలువురు సీనియర్ క్రీడా కోచ్‌లు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

?ఈ రెండు రోజుల పాటు జరిగే ప్రతిభా వేటలో వివిధ క్రీడాంశాల్లో గిరిజన విద్యార్థుల నైపుణ్యాన్ని కోచ్‌లు పరిశీలించనున్నారు.

# బుచ్చంపల్లి సేవ లాల్ నాయక్ భూమి పూజలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు భూపేష్ సుబ్బరామి రెడ్డి

**రైతులకు అండగా ఉంటామని భూపేష్ సుబ్బరామి రెడ్డి హామీ**

**పంట నష్టాలపై రైతులతో మాట్లాడిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు**

**కార్యక్రమంలో బుచ్చంపల్లి గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు**



**మార్చి 16 ప్రజా జ్యోతి(మైలవరం) :** ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా పంటలకు నష్టం వాటిల్లిన రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని టీడీపీ జిల్లా అధ్యక్షుడు భూపేష్ సుబ్బరామి రెడ్డి తెలిపారు. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.బుచ్చంపల్లి గ్రామంలో నిర్మించబోయే సేవలాల్ నాయక్ సంబంధించి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమానికి టీడీపీ జిల్లా అధ్యక్షుడు భూపేష్ సుబ్బరామి రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడికి వచ్చిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.వర్షాలు , ప్రకృతి విపత్తుల వల్ల పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని, వారికి అవసరమైన సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతామని ఆయన తెలిపారు. రైతులు ధైర్యంగా ఉండాలని, వారి సమస్యలను పరిష్కరించేందుకు తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో బుచ్చంపల్లి గ్రామ పెద్దలు , దొడియం మల్లెల రవీంద్ర రెడ్డి, దొడియం రైతు భరోసా కేంద్రం హరి ప్రసాద్ ఇతర గ్రామ పెద్దలు, రైతులు, భక్తులు పాల్గొన్నారు..

# వెంకన్నగూడెంలో అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి అండగా ఏఎస్‌డీఎస్

**నిత్యావసర సరుకులు అందించిన గాంధీబాబు**



**కూనవరం, మార్చి 16 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా కూనవరం మండలం వెంకన్నగూడెం గ్రామానికి చెందిన సోడే అర్జున్‌కు చెందిన పూరి గుడిసె ఈ నెల 13 న శుక్రవారం రాత్రి కరెంటు షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నికి ఆహుతైంది. ఈ ఘటనలో ఇంట్లో ఉన్న బంగారం, వెండి నగలు, విలువైన వస్తువులు సహా సుమారు రూ.3 లక్షల వరకు నష్టం జరిగినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ ఘటన గురించి సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన ఏఎస్‌డీఎస్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ గాంధీబాబు బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. అవసరమైన నిత్యావసర సరుకులు, బ్లాంకెట్లు, మ్యాట్లు, బట్టలు పంపిణీ చేసి సహాయం అందించారు. ఈ సహాయక కార్యక్రమంలో చిన్నారుకూర్ సర్పంచ్ అభిరామ్,ఏఎస్‌డీఎస్ సంస్థకు చెందిన క్లస్టర్ కోఆర్డినేటర్లు సౌజన్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు. అగ్నిప్రమాదంలో నష్టపోయిన కుటుంబానికి ప్రభుత్వం కూడా తగిన సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఘనంగా 125 అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో - టిడిపి మండల కన్వీనర్ కాసిం వలి



**నందవరం మార్చ్ 16 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని టిడిపి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు అమర జీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి ఉత్సవాలు జరుపుకున్నామని మండల కన్వీనర్ కాసిం వలి అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు గారు చేసిన నిరాహార దీక్ష మరియు త్యాగాలను స్మరించుకున్నారు. ఆయన త్యాగాలు ఆంధ్ర ప్రజల చరిత్రలో చిరస్థాయిగ నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో పేట ఉదయ గౌడ్, మిట్ట సోమాపురం వీరేష్ జగ్గాపురం నరసింహులు, పులిచింత షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులతో ఇఫ్తార్ విందులో కలెక్టర్



**బాపట్ల మార్చి 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని బాపట్లలో నిర్వహించిన ప్రభుత్వ ఇఫ్తార్ విందు ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. ముస్లిం మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక షాదీఖానాలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ, ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస దీక్ష ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఖర్జూరపు పండ్లు అందజేసి ఉపవాస దీక్ష విరమించాలంటూ కలెక్టర్ సూచించారు. అనంతరం ముస్లిం మత పెద్దలతో కలిసి నమాజ్‌లో పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఇఫ్తార్ విందులో పాల్గొన్న వారికి కలెక్టర్ స్వయంగా వడ్డించి వారితో కలిసి భోజనం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు పాటిస్తూ సమాజ శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేయడం గొప్ప సంప్రదాయమని అన్నారు. ప్రజలంతా పరస్పర సోదరభావంతో జీవిస్తూ శాంతి, సామరస్యాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ముస్లిం సమాజంలో విద్యాభివృద్ధికి మరింత ప్రాధాన్యం ఇవ్వాలని, ముఖ్యంగా పిల్లలకు లింగభేదం లేకుండా విద్యాబుద్ధులు నేర్పించాలని సూచించారు. ముస్లిం సమాజం దేశ స్వాతంత్ర్య పోరాటం నుంచి ఇప్పటి వరకు దేశాభివృద్ధిలో విశేష సేవలందించిందని కలెక్టర్ గుర్తుచేశారు. మక్కా పుణ్యక్షేత్రానికి వెళ్లే యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని, బాపట్ల జిల్లా నుంచి వెళ్లే వారికి కూడా అవసరమైన సహాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి. గ్లోరియా, ఇంటర్మీడియట్ బోర్డ్ జిల్లా అధికారి జుబేర్, మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి, ముస్లిం మత పెద్దలు కరీముల్లా సాహెబ్, ఖలీల్ లాఖాన్, ఎజస్, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం విద్యార్థులు పాటు పడాలి!

ప్రొద్దుటూరు టౌన్ వై వి యస్ మునిసిపల్ బాలికోన్నత పాఠశాల మరియు శ్రీ రమణ మహర్షి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ, సూర్య కిరణాల వల్ల లాభాలు మీద అవగాహన కార్యక్రమం. సర్ సర్. వి. రామన్ సైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు.

**మార్చి 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ప్రకృతి వనరులను ఎలా సద్వినియోగం చేసుకోవాలి, పర్యావరణానికి హాని కలిగించే కాలుష్య పదార్థాలను ఎలా ఉపయోగాన్ని తగ్గించాలి అనే విషయం మీద క్లబ్ అధ్యక్షులు వై. విజయభాస్కర్, గౌరవ సలహా దారులు ఎ. రవి ప్రకాష్, వై. గోపీ నాథ రెడ్డి, జిల్లా కన్వీనర్ పి. శ్రీనివాసుల రెడ్డిలు అవగాహన కలిగించడం జరిగినది. అమెరికాలోని హార్కర్ స్కూల్ విద్యార్థి నీవ్ గ్రోవర్ పర్యావరణం మీద చేస్తున్న అధ్యయనం గురించి తెలియచేసి, మనము కూడా మన దేశంలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను అత్యధికంగా నిర్వహించి మన సహజసిద్ధ వనరులను ప్రకృతిని సంరక్షించుకోవాలని తెలియజేయడం జరిగింది. నీవ్ గ్రోవర్ అమెరికా లో టెక్నాలజీ ఔత్సాహికుడు మరియు ది హార్కర్ స్కూల్‌లో ఉన్నత పాఠశాల విద్యార్థి. పర్యావరణ పరిరక్షణ లో సౌర శక్తీ పాత్రను అవగాహన కల్పించడానికి ఈ పుస్తకాలను అందిస్తున్నారు. కలరింగ్ కాంపిటీషన్ నిర్వహిస్తున్నారు. సాంకేతికత మానవ జీవితంపై సానుకూల ప్రభావం అనే అంశం లో పనిచేయాలని అత ను కోరుకుంటున్నాడు. క్లైమేట్‌ఎక్స్ క్యాపిటల్‌లో తన పరిశోధన ద్వారా ఎ అడ్వెంచర్స్ ఆఫ్ సన్‌బీమ్ అనే పుస్తకం రాసాడు .,ఇందులో అతను సౌరశక్తి యొక్క సూక్ష్మ నైపుణ్యాలను మరియు ఆకర్షణీయమైన "డక్ కర్వ్"ను తెలుసుకున్నారు. పర్యావరణ అవగాహన పెంచ డానికి మరియు విద్యార్థులకు క్లీన్ ఎనర్జీ ప్రపంచాన్ని పరిచయం చేయడానికి ఆయన ఈ పుస్తకాన్ని రాశారు . వీటితో పాటు, నీవ్ చెస్ ఆడటం, ప్రకృతిలో పరుగెత్తటం మరియు కోడింగ్ చేయడం ఆనందిస్తాడు. పాఠశాలల్లో విద్యార్థులకు సౌర శక్తి ఉపయోగాలు, పర్యావరణ పరిరక్షణ లో సౌర శక్తీ పాత్రను అవగాహన కల్పించడానికి ఈ పుస్తకాలను అందిస్తున్నాడు. కలరింగ్ కాంపిటీషన్ నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ప్రొద్దుటూరు లోని ఉన్నత పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని సైన్స్ క్లబ్ కమిటీ నిర్వహించడం జరిగినది. విద్యార్థులకు " అడ్వెంచర్స్ ఆఫ్ సన్ బీమ్ (సూర్యకిరణాల సహసయాత్ర) అనే పుస్తకాలను, క్రేయన్స్ పాకెట్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని సైన్స్ ఉపాధ్యాయులు, 8వ తరగతి విద్యార్థులు 500 మంది పాల్గొన్నారు.




# చాగలమర్రిలో పదవ తరగతి పరీక్షలకు హాజరైన వారి వివరాలు



**చాగలమర్రి , మార్చి 16( ప్రజజ్యోతి న్యూస్ );** నిన్న జరిగిన పదవ తరగతి పరీక్షలకు సంబంధించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) సెంటర్ నందు 260 మంది 253 మంది పదవ తరగతి పరీక్షలు హాజరయ్యారు, 7 గురు విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. జిల్లా పరిషత్ ఓరియంటల్ పాఠశాల (బాలికలు) సెంటర్ నందు 219 మందికి గాని 215 నుండి పరీక్షకు హాజరయ్యారు, 4 గురు విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల సెంటర్ నందు 224 మందికి గాను 218 మంది హాజరయ్యారు, 6 గురు విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. మొత్తం మీద మండలం నందు 703 మంది విద్యార్థులకు 686 మంది విద్యార్థులు పరీక్షలు హాజరయ్యారు, 17 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. మండలంలోని అన్ని సెంటర్ లలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని ఎంఈవో -1 శేషశయనా రెడ్డి , ఎంఈవో -2 న్యామతుల్లా తెలిపారు.

# రైతన్న సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**( పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి ) :** రైతు సోదరుల సమస్యలను పరిష్కరించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు అన్నారు. సోమవారం కొయ్యలగూడెం మార్కెట్ యార్డ్‌లో నిర్వహించిన మార్కెట్ యార్డ్ కమిటీ ( ఏఎంసీ ) సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "రైతన్న మీకోసం" కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**పోస్టర్ ఆవిష్కరణ:** రైతులకు అందుతున్న సేవలు, ప్రభుత్వ పథకాల వివరాలతో రూపొందించిన ప్రత్యేక పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.

**అవగాహన కల్పన:** వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, పంట బీమా, విత్తనాలు, ఎరువుల లభ్యతపై రైతులకు అవగాహన కల్పించారు.

**నేరుగా పరిష్కారం:** "రైతన్న మీకోసం" ద్వారా రైతుల సమస్యలను నేరుగా తెలుసుకుని, క్షేత్రస్థాయిలోనే వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు."రైతు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. మార్కెట్ యార్డులను ఆధునీకరించి, రైతులకు గిట్టుబాటు ధరతో పాటు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తాం." – చిర్రి బాలరాజు, ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పొట్ట రామారావు, వైస్ చైర్మన్ రామకృష్ణతో పాటు పలువురు కీలక నేతలు, అధికారులు పాల్గొన్నారు. ఆకుల అరుణ టీడీపి జిల్లా వైస్ ప్రెసిడెంట్, పెండ్యాల రమాదేవి రాష్ట్ర ఎడ్యుకేషనల్ కమిటీ సభ్యురాలు , చింతల వెంకటరమణ మాజీ జడ్పీ వైస్ చైర్మన్ , దగ్గిన శ్రీనివాస్, యనమదల ప్రసాద్ సొసైటీ ప్రెసిడెంట్లు. తోట రవి జనసేన, పారేపల్లి రామారావు టీడీపి, గోలిశెట్టి వాసు బీజేపీ , మద్దతేజ, మన్నిడి సాయిబాబా, మాదేపల్లి శ్రీనివాస్,మోహన్ ఏఎంసి సెక్రటరీ , బుజ్జిబాబు వ్యవసాయ శాఖ ఏడీ , పోసరావు ఏవో , నాగరాజు తహసీల్దార్ , కిరణ్ కుమార్ ఎంపీడీవో మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అన్నీ తామై అంత్యక్రియలు నిర్వహించిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



**మార్చి 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** స్థానిక ప్రొద్దుటూరు గవర్న మెంట్ హాస్పిటల్ నందు కె.ఎల్ల య్య అనే వ్యక్తి మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరూ ముందుకు రాకపోవడంతో ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఈరోజు హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,టౌన్ ప్రెసిడెంట్ సుబాహన్,వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా,దస్తగిరి పాల్గొని అంత్యక్రియలను పూర్తి చేశారు. చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు మాట్లాడుతూ సమాజంలో ఎవరూ లేని వారికి కూడా గౌరవప్రదమైన అంతిమ సంస్కారాలు జరగాలని ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమం చేపట్టామని వారు తెలిపారు. మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ నిరంతరం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతూ, అవసరంలో ఉన్న వారికి అండగా నిలుస్తుందని ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు. మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్ధులకు సహాయం చేయదలచినఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరుచున్నాము. 82972 53484,9182244150.

# పొట్టి శ్రీరాముల జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని ఆత్మీయంగా సన్మానించి, అభినందనలు తెలిపిన బనగానపల్లె పట్టణంలోని వివిధ వ్యాపార సంఘాలు,ఆర్యవైశ్య ప్రముఖులు



**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి 16 :** ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ... ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాన్ని తృణప్రాయంగా వదిలేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములుఆయన త్యాగ ఫలితమే ఉమ్మడి మద్రాస్ రాష్ట్ర కబంధ హస్తాల నుంచి ఆంధ్ర రాష్ట్రంకు విముక్తి కల్పించింది గాంధీ మహాత్ముని అడుగుజాడల్లో తెలుగువారిని ఏకం చేయడం కోసం ప్రాణాలు వదిలారు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అమరజీవి త్యాగానికి గుర్తుగా నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో "స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైజ్" పేరిట 58 అడుగుల పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం సంతోషకరం కేవలం 7 నెలల్లో 6 ఎకరాల్లో రూ. 25 కోట్లతో 58 అడుగుల కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం కూటమి ప్రభుత్వం అమరజీవికి అందిస్తున్న ఘన నివాళి ఆ మహనీయుడు త్యాగాలను ఈ తరానికి కూడా తెలియజేయాలనే సదుద్దేశంతో కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయకత్వంలో అమరావతిలో పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు చేస్తోందికూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తుందిపొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు చేయడం ఆర్యవైశ్యులకే కాదు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఇస్తున్న గౌరవంగా భావించాలి ఆ మహనీయుడు సేవలను స్మరించుకునే గొప్ప అవకాశాన్ని వదులుకోకుండా అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని సీఎం చంద్రబాబు సూచించారు

స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైజ్ విగ్రహ ఏర్పాటుతో.. ఆర్యవైశ్యులకు కూటమి ప్రభుత్వం కల్పిస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనంఆర్య వైశ్యులు అందరితో స్నేహపూర్వకంగా ఉంటూ పార్టీలకతీతంగా కలిసికట్టుగా పనిచేయడం అభినందనీయం గతంలో రాజకీయంగా ఎన్నో ఉన్నత పదవులు పొందిన పెండేకంటి వెంకటసుబ్బయ్య సైతం బనగానపల్లెకు ఎన్నో సేవలు చేశారు పెండేకంటి వెంకటసుబ్బయ్య సేవలకు గుర్తుగా గతంలో స్టేడియానికి ఆయన పేరు పెట్టడం జరిగింది

**గత ప్రభుత్వం ఆర్యవైశ్యులను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది**

కూటమి ప్రభుత్వం ఆర్య వైశ్యులకు నేడు అన్ని రంగాల్లో తగిన ప్రాధాన్యత కల్పిస్తుంది

నేడు కీలకమైన పరిశ్రమల శాఖను ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన టీజీ భరత్ కు కూటమి ప్రభుత్వం కేటాయించింది ఆర్యవైశ్యుల్లో పేదల సంక్షేమం కోసం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేశాం గత టిడిపి ప్రభుత్వంలో సైతం కీలకమైన ఆర్ ఽ బి శాఖను ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన సిద్ధ రాఘవరావుకు ఇచ్చాంకూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ లతోపాటు అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత కల్పిస్తుంది పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో ఆర్యవైశ్యుల్లో నిరుపేదలను ఆదుకోవాలని ఆర్యవైశ్య సంఘాలకు పిలుపునిచ్చిన మంత్రి

# వేలేరుపాడులో "రైతన్న మీ కోసం " కార్యక్రమం




**వేలేరుపాడు :16 మార్చి వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ ( శివరామ్ ) :** కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "రైతన్న మీకోసం" కార్యక్రమం వేలేరుపాడు మండలం మేడేపల్లి పంచాయతీ పరిధిలో జరిగింది, ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం అధ్యక్షులు అమరవరపు, అశోక్ పాల్గొని ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న పలు వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలపై అవగాహన కల్పించారు. రైతుల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని చెప్పారు,కార్యక్రమంలో రైతులకు అందిస్తున్న ప్రత్యేక సేవలు, పథకాల వివరాలతో రైతులకు మెరుగైన ధరలు, మార్కెటింగ్ సౌకర్యాలు, సాగుకు అవసరమైన సాంకేతిక సహాయం అందించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అనంతరం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వెంటనే పరిష్కారం అందించే విధంగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించిందన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పంటల బీమా, పంటలకు సరైన ధరలు వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. మార్కెట్ యార్డుల అభివృద్ధి ద్వారా రైతులకు మరింత లాభం చేకూరేలా చర్యలు కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని పేర్కొన్నారు, ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయాదికారి సమీర్జా, టీడీపీ తెలుగు యువత అధ్యక్షులు ముత్యాలరావు, ప్రధాన కార్యదర్శి రాంబాబు,చాపర్ల, శ్రీనివాసరావు, నూపా శ్రీరాములు, రామారావు, లక్ష్మయ్య,రాజులు, పి, రమేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జా. అనుమతులు లేని రహదారి నిర్మాణం.

వాస్తవాలు తెలిసినా పట్టించుకోని అనంతగిరి మండల రెవెన్యూ శాఖ.

ఇది భూ కబ్జాదారుల దౌర్జన్యం.





**అనంతగిరి మండలం. మార్చి 16. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** జిరాయితి భూముల.ప్రభుత్వ భూముల అనే తేడా లేకుండా భూ కబ్జాదారులు ఇష్ట సారంగా భూములను దోచుకుంటూ వివిధ రకాల నిర్మాణాలు. రహదారులు చేసుకుంటూ పోతున్నారు.

ఇంత జరుగుతున్న రెవిన్యూ శాఖకు తెలియకపోవడం విచారకరం.

.రెవిన్యూ శాఖకు సంబంధించిన భూములను దర్జాగా దోచుకుంటూ రహదారి నిర్మాణం కూడా చేపట్టారు. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. బీంపోలు పంచాయతీ పరిధి నేరేడు వలస గ్రామ కొండ ప్రాంతన్న చౌదరి అనే గిరిజన నేతర వ్యాపారి కొంత భూమిని కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన భూములకు రహదారి సౌకర్యం లేక ఏకంగా కొంత ప్రభుత్వ భూమిని కబ్జా చేసి దర్జాగా కిలోమీటర్ రహదారి నిర్మాణం చేపట్టారు. ప్రభుత్వ భూమినే కబ్జా చేసి రహదారి నిర్మాణం చేసిన పంచాయతీ వీఆర్వో గాని సంబంధిత రెవెన్యూ అధికారులు గాని విషయం తెలుసుకోకపోవడం ఆశ్చర్యకరంగా ఉంది. చౌదరి అనే వ్యక్తి కొనుగోలు చేసిన భూములను అభివృద్ధి పరచుకొనేందుకు సొంతంగా రహదారి నిర్మాణం చేశారని గ్రామస్తులు చెప్తున్నారు. నేరేడు వలస గ్రామానికి గాని. ప్రజల కోసం గాని రహదారి నిర్మాణంవ చేయలేదని గ్రామస్తులు చెప్తున్నారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ అనుమతితోనే రహదారి నిర్మాణం చేయడం జరిగిందని భూ వ్యాపారి చెప్పినట్లు సమాచారం. ఇదే వ్యాపారి గిరిజనులుసాగులో ఉన్న భూములను కబ్జా చేయగా ఇటీవల కాలంలో స్థానిక ప్రజల ఫిర్యాదు. ప్రజా జ్యోతి దినపత్రిక లో వెలువడిన కథనానికి రెవెన్యూ శాఖ అధికారులు స్పందించి విచారణ చేపట్టి తిరిగి గిరిజనులకు భూములను అప్పగించడం జరిగింది. అంతేకాకుండా మరికొంత ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైనట్లు సమాచారం. మండల రెవెన్యూ అధికారి స్పందించి విచారణకు ఆదేశిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని స్థానిక ప్రజలు చెప్తున్నారు.

## ముద్దనూరు మండలంలో రైతన్న మీ కోసం కార్యక్రమం

### రైతన్న మీ కోసం కార్యక్రమంలో పంచ సూత్రాల గురించి రైతులకు అవగాహన కల్పించిన మండల వ్యవసాయ అధికారి కృష్ణారెడ్డి.



**మార్చి 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్** : ముద్దనూరు మండలంలోని కొత్తపల్లె మరియు కె తిమ్మాపురం గ్రామాల్లో రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ రైతులతో కలసి రైతన్న మీ కోసం కరపత్రాలు ను ఆవిష్కరించారు. తదుపరి రైతన్న మీ కోసం కార్యక్రమము గురించి రైతులకు అవగాహన కల్పించారు.రైతన్న మీ కోసం కార్యక్రమంలో రూపొందించిన 5 పంచ సూత్రాల గురించి వివరించారు. ఎలినినో ప్రభావం గురించి రైతులకు అవగాహన కల్పించి అందుకు తగ్గట్లు ప్రణాళిక చేసుకుని పియండీఎస్ పద్ధతులను పాటించాలని తెలిపారు.తదుపరి యూరియా వాడకం గురించి గోడ పత్రాలను ఆవిష్కరించి రైతులకు అవగాహన కల్పించారు.తదుపరి కె తిమ్మాపురం గ్రామంలో రైతన్న మీ కోసం కార్యక్రమంలో పాల్గొని వ్యవసాయ పథకాల గురించి అవగాహన కల్పించారు.పొలం కలిగి ఉన్న ప్రతి రైతు ఎపి యాప్ ఆర్ పోర్టల్ లో రైతు రిజిస్ట్రేషన్ చేసుకుని విశిష్ట గుర్తింపు సంఖ్య ఐడి ని పొందాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ సొసైటీ ఛైర్మెన్ ఆర్.సురేంద్ర నాథ్ రెడ్డి,మోహన్ రెడ్డి,గ్రామ సచివాలయ సిబ్బంది సుచరిత, సందీప్,శేఖర్,మాధవి,శివ,పకృతి వ్యవసాయ సిబ్బంది రామసుధ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

**ప్రజాజ్యోతిన్యూస్** సాలూరు సాలూరు పట్టణంలో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి గారు ఈరోజు పాల్గొన్నారుఈ సందర్భంగా మంత్రి గారు ముస్లిం సోదరులు నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొని వారి ఆతిథ్యాన్ని అభినందించారురంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు పాటిస్తూ సేవా భావంతో కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని మంత్రి గారు తెలిపారు

## "రైతన్న మీకోసం" వారోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్.




**తేది. 16/03/2026.ప్రజాజ్యోతి న్యూస్** : పాతపట్నం మండలం కాగువాడ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "రైతన్న మీకోసం" వారోత్సవ కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొన్నారు.

**రైతులకు గిట్టుబాటు కావాలి -- పంచ సూత్రాలు పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే**

ఈ సందర్భంగా రైతులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులకు తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ వ్యవసాయ సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించారు. పంటల సాగులో ఎదురవుతున్న సమస్యలు, ఎరువులు -- విత్తనాల అందుబాటు, సాగునీటి పరిస్థితులు, పంటల బీమా వంటి అంశాలపై రైతులు తమ సమస్యలను ఎమ్మెల్యే కి వివరించారు..రైతుల సమస్యలను విన్న ఎమ్మెల్యే రైతు సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైన అంశమని పేర్కొన్నారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా వెంటనే అధికారులకు తెలియజేసి పరిష్కారం పొందాలని సూచించారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా రైతుల ఆదాయం పెంచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, రైతులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ఎంజీఆర్.



**తేది. 16/03/2026.ప్రజాజ్యోతి న్యూస్** : పాతపట్నం మండలం కాగువాడ గ్రామంలో నిర్వహించిన పొట్టి శ్రీరాములు 125వ జయంతి కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం తెలుగు ప్రజల చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు. యువత ఆయన ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ సేవలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు తదితరలు పాల్గొన్నారు.

## ఉచిత సంతాన సాఫల్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన శ్రీ సాయి స్ఫూర్తి హాస్పిటల్



**తాళ్లపూడి, మార్చి 16,ప్రజాజ్యోతి న్యూస్** : తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలం లో గల శ్రీ సాయి స్ఫూర్తి హాస్పిటల్ యాజమాన్యం ఆధ్వర్యంలో సోమవారం పిల్లలు లేమి తో బాధపడుతున్న స్త్రీలకు ఉచిత సంతాన సాఫల్య శిబిరాన్నిరాజమండ్రి ఒయాసిస్ హాస్పటల్ డాక్టర్లు గంగా ప్రియదర్శిని ఎన్ బి ఓ జి డి ఆర్ ఎం జర్మనీ ,డాక్టర్ మౌనిక ఎంబీబీఎస్ ఎం ఎస్ ( ఓ బి జి) శ్రీ సాయి స్ఫూర్తి హాస్పటల్ నందు స్త్రీలకు ఉచిత రిజిస్ట్రేషన్ కన్సల్టేషన్ మరియు ఉచిత స్కానింగ్, ఏఎంహెచ్,సెమెన్ ఎనాలిసిస్ , పరీక్షలు ఉచితంగా చేయడం జరిగిందని తెలియజేశారు .ఈ సందర్భంగా సీఈఓ గూడా విజయరాజు మాట్లాడుతూ శ్రీ సాయి స్ఫూర్తి హాస్పిటల్ స్థాపించినప్పటి నుండి ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక ఉచిత వైద్య సేవలు అందించామన్నారు రాబోయే రోజుల్లో కూడా ప్రజలకు మరింత వైద్య సేవలు అందించేలా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ పార్ట్నర్ లింగంపల్లి సుధీర్ కుమార్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

# పాలకొల్లులో బి వి జి, యన్టీఆర్ కళాక్షేత్రాన్ని అందుబాటులోకి తెస్తాము.

## పాలకొల్లు కళాపరిషత్ సభలో మంత్రి నిమ్మల రామానాయుడు.

**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. మార్చి 16.** పాలకొల్లులో నిర్మాణం లో ఉన్న బొండాడ వెంకట్రాజు గుప్తా యన్ టి రామారావు కళాక్షేత్రాన్ని వీలయినంత వేగవంతంగా పూర్తి చేసి కళా పరిషత్ లకు కళా ప్రదర్శనలకు, కళాకారులకు, అందుబాటులోకి తెస్తామని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులో పాలకొల్లు కళా పరిషత్ ఈ నెల 13నుండి మూడు రోజులపాటు నిర్వహించిన జాతీయ స్థాయి నాటిక పోటీల ముగింపు సభలో మంత్రి నిమ్మల రామానాయుడు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. కళాకారులకు, కళలకు ఎక్కడ ప్రోత్సాహం ఉంటుందో అక్కడ అంతా సస్య శ్యామలంగా ఉంటుందన్నారు. గౌరవించబడతారు. కళా పరిషత్ 17 ఏళుగా నాటిక పోటీలు నిర్వహిస్తున్నారు అంటే సామాన్యమైన విషయం కాదని ఈ రోజుల్లో కళా పరిషత్ ల నిర్వహణ ఎన్నో రకాల వ్యయ ప్రయాసలతో కూడినదని అన్నారు. ఇటువంటి నాటిక పోటీలు నిర్వహించాలంటే ఎన్నో ఇబ్బందులను ఎంతో






శ్రమను ఎదుర్కోవలిసి వస్తుందన్నారు. నాటకాలు ప్రజల్లో ఒక చైతన్యాన్ని కల్పించేటటువంటి విధంగా ప్రజల్లో ఆలోచనలు పెంపొందించేటువంటి విదంగా ఉండటంలో నాటకాల పాత్ర ఉంటుందన్నారు. ఒక శాసనసభ్యుడిగా ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా ప్రభుత్వ పరంగానే కాకుండా వ్యక్తిగతంగా కళలను కళాకారుల్ని ప్రోత్సహిస్తున్నానన్నారు. ఈరోజు మన రాష్ట్రంలో ఆనాడు తెలుగుదేశం పార్టీ దగ్గర నుండి ఈరోజు తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం ఈ కళలకు కళాకారులకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నా మని మంత్రి నిమ్మల తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన పరిషత్ అధ్యక్షులు కె వి కృష్ణవర్మ మాట్లాడుతూ కళా రంగంలో 80ఏళ్ళ చరిత్ర కలిగిన పాలకొల్లు పేరును చిరస్థాయిగా నిలిపించటానికి పినిశెట్టి, దాసరి నారాయణరావు, అల్లు రామలింగయ్య దగ్గరనుండి నేడు చిత్రసీమలో ఉన్న అల్లు అరవింద్, అల్లు అర్జున్ బన్నీ వాసు వరకూ ఎంతో ప్రోత్సాహం ఇస్తున్నారన్నారు. దాతల సహకారంతో కళా రంగానికి దూరం కాకుండా ఉంచాటానికి పాలకొల్లు కళా పరిషత్ కృషి చేస్తున్నదన్నారు. రాష్ట్రం లో ప్రతీ జిల్లాలోనూ నంది నాటకోత్సవాలను జరుపుతున్నారని పాలకొల్లు లో నంది నాటకోత్సవాలను జరపాలని బి వెంకట రామారావు ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ సభలో మంత్రి నిమ్మల రామానాయుడుని కళా పరిషత్ సభ్యులు సత్కరించగా కళా పోషకులు కామిశెట్టి అయ్యప్ప నాయుడును, రాయప్రోలు భగవాన్ లను మంత్రి రామానాయుడు సత్కరించారు. నాటిక పోటీల విజేతలకు కళా పరిషత్ సభ్యులు బహుమతులను మెమెంటోలను సభలో అందచేశారు.

# ఉపాధి హామీ పథకాన్ని నీరుగారిచ్చిన నరేంద్ర మోడీ

- వలసలు నివారించేందుకు గతంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది
- గ్రామ స్వరాజ్యం అనే సిద్ధాంతాన్ని నమ్మిన పార్టీ కాంగ్రెస్
- నరేంద్ర మోడీ నాయకత్వంలో నీరుగారిపోయిన ఉపాధి హామీ పథకం
- ఉపాధిహామీ పథకానికి , వి.బి.జి.ఆర్. ఏ. ఎం పథకానికి చాలా తేడా ఉంది
- గాంధీ పేరు తొలగించిన అభినవ గాడ్సే నరేంద్ర మోడీ
- గాడ్సే కు మోడీకు పెద్ద తేడా లేదు ఇద్దరు ఒక్కటే
- రాష్ట్రంలోని పార్టీ లు అన్ని బీజేపీ పార్టీకి బానిసలుగా తయారయ్యారు
- రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఏది ?
- ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల







**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్** :ఆమదాలవలస మండలం కోర్లకోట గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్రలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పర్యటించారు. ఈ మేరకు మహిళలు షర్మిల మ్మకు మంగళ హారతులతో బ్రహ్మరథం పట్టారు. డి.సి.సి అధ్యక్షుడు సనపల అన్నాజీ రావు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్తాన ంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెచ్చిన వి.బి.జి.ఆర్.ఎం. ఎ చట్టం వల్ల ఉపాధి లేకుండా పోతుందన్నారు. ఉపాధి హా మీ పథకానికి విబిజిఆర్.ఎం. ఏ పథకానికి ఎంతో వ్యత్యాసం ఉందని తెలిపారు. గాంధీ పేరు తొలగించిన అభినవ గాడ్సే నరేంద్ర మోడీ అని ఎద్దేవా చేశారు. కాంట్రాక్టర్లకు దోచి పెట్టేలా మోడీ కొత్త చట్టం చేశారని ,మోదీ తెచ్చిన గ్రామ్ జీ చట్టం తో గ్రామ స్వరాజ్యం వినాశనం అయిందన్నారు.125 రోజుల పనికల్పన పచ్చి బూటకం అని , సగటున 52 రోజులు మాత్రమే పని ఇచ్చారన్నారు.గ్రామాలకు హాని చేసే చట్టానికి చంద్రబాబు, పవన్ మద్దతు తెలపడం సిగ్గుచేటు అని విమర్శించారు. రాష్ట్ర హక్కులపై మోడీ కాలర్ పట్టుకుంటా అని చెప్పిన జగన్మోహన్ రెడ్డి మోదీకి బానిస గా మారారని ఆరోపించారు. ముగ్గురు కలిసి ఆంధ్ర రాష్ట్ర ఆత్మగౌరవాన్ని మోడీ కాళ్ల దగ్గర తాకట్టు పడుతున్నారని ,కాంగ్రెస్ అధికారంలో వచ్చిన వెంటనే మన్రేగా చట్టాన్ని పునరుద్ధరిస్తామని తెలిపారు.గ్రామాల్లో ఏం పనులు చేయాలో ఢిల్లీలో కూర్చున్న వాళ్లకు ఏం తెలుస్తుందన్నారు.గ్రామ్ జి చట్టం ఆంధ్రప్రదేశ్ కి పెనుభారం అని 40 శాతం నిధులు రాష్ట్రంపై మోపడం ఏపీ భరిస్తుందా అని ప్రశ్నించారు.గ్రామ్ జి చట్టంతో రాష్ట్రానికి 5 వేల కోట్ల భారం పడుతుంటే చంద్రబాబు మద్దతు ఇవ్వడం దుర్మార్గమన్నారు.ఇప్పటికే రాష్ట్రం 12 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని,అప్పుల రాష్ట్రంలో ఉపాధికి 5 వేల కోట్లు కేటాయిస్తారా అని ప్రశ్నించారు. మన్రేగా చట్టం కింద కేవలం 500 కోట్లు సర్దితే సరిపోయేది అని ,చట్టానికి మద్దతు ఇచ్చి మోడీ దగ్గర నిధులు ఇవ్వాలని ఎందుకు దేహి అంటున్నారు అని అన్నారు. మోదీ చట్టానికి జగన్ సైతం వ్యతిరేకించడం లేదు అని ,జగన్ సైతం మోదీకి బానిసగా తయారయ్యారయని ఆరోపి ంచారు.రాష్ట్రంలో టీడీపీ, జనసేన , వైసీపీ పార్టీలు మోదీకి గులాం గురి చేసే పార్టీలు అని విమర్శించారు. రాష్ట్రంలో మార్పు రావాలి అంటే ప్రజలు కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వాలన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో వస్తే మార్పు వస్తుందన్నారు.

కాంగ్రెస్ పాలనతోనే రాష్ట్రంలో సువర్ణ అధ్యాయం మొదలు అవుతుందన్నారు. వార్పు కోసం మేము సిద్ధం ,మీరు సిద్ధమేనా అని ప్రశ్నించారు. మన్రేగా పునరుద్ధరణ వరకు పోరాటం ఆగదని ,గడిచిన ఏడాదిలో 18 లక్షల జాబ్ కార్డులు తొలగిం చారన్నారు. వైఎస్సార్ హయాంలో ఆనాడు రాష్ట్రంలో 1.10 కోట్ల కార్డులు ఉండేవని , గడిచిన 5 ఏళ్లలో 50 లక్షల కార్డులు తొలగించారన్నారు.

గామ్ జి చట్టం పేదల పొట్ట కొట్టి కాంట్రాక్టర్ల జేబులు నింపుతుందన్నారు. మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకం ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ,గ్రామ్ జి చట్టం రద్దు చేసేవరకు కాంగ్రెస్ ఉద్యమం ఆపదన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వెంటనే పునరుద్ధరించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ,జె.డి శీలం , మాజీ కేంద్ర మంత్రి కృపారాణి , మాజీ డి.సి.సి అధ్యక్షులు పేడాడ పరమేశ్వర రావు,లీగల్ సెల్ అధ్యక్షులు బొడ్డేపల్లి రవికుమార్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

## వెలుగు ఆఫీస్ ను విజిట్ చేసిన స్త్రీ నిధి డిజిఎం శశి కుమార్.....



**చాగలమర్రి , మార్చి 16( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** చాగలమర్రి మండలంలోని వెలుగు ఆఫీస్ ను స్త్రీనిధి డిజిఎం శశి కుమార్ సోమవారం చాగలమర్రి మండలంను విజిట్ చేసి ఎపిఎం , సీసీ స్టాఫ్ మీటింగ్ జరపడం జరిగింది.అలాగే చాగలమర్రి మండలంలోని నాన్ పెర్ఫార్మన్స్ అసెట్ (ఎన్ పి ఎ), ఎస్ఎంఎ 2, మరియు కన్స్యూమప్షన్ లోన్స్ గురించి చర్చించడం జరిగింది .ఈ సమావేశం లో డిజిఎం శశి కుమార్ మాట్లాడుతు చాగలమర్రి మండలంలోని మహిళా స్వయం సహాయక గ్రూప్ సమాఖ్య సమావేశాలు నిర్వహించుకొని మహిళలకు స్త్రీ నిధి రుణాలు జీవనోపాదికి ఆసరాగా నిలుస్తున్నాయి. ఆ రుణాలతో పాడి పశు వులు, కోళ్ల పెంపకం, వ్యాపారం, దుకాణం నిర్వహణ, పండ్లు, కూరగాయల క్రయవిక్రయాలు, కుట్టు మిషన్లు, పచ్చళ్ళు, వస్త్రాలు, బొమ్మల తయారీతో పాటు ఇతర కుటీరా పరిశ్రమలు నిర్వహించుకునేలా ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారులను నిర్దేశించింది. పిల్లల విద్యాబ్యాసం కోసం రుణాలను సద్వినియోగం చేసుకోనెల చూడాలని ఆదేశించారు. ఈ మేరకు పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్ )ఉన్నతాదికారులు సమావేశం నిర్వహించి అవగాహన కల్పించి ఆర్థిక ప్రగతికి బాటలు వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్త్రీ నిధి మేనేజర్ దూదేకుల రుఖియ, ఏపీఎం నాగమ్మ, మరియు సీసీ సిబ్బంది హాజరు అవ్వడం జరిగింది.

## జీలుగుమిల్లిలో చలివేంద్రం ప్రారంభం

### బాటసారుల దాహం తీర్చడం అభినందనీయం




**( జీలుగుమిల్లి / ప్రజాజ్యోతి )**ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల కేంద్రం లోని హైస్కూల్ సెంటర్ వద్ద శ్రీ జగదాంబ తల్లి ట్రాలీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ఘనంగా ప్రారంభించారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ చిట్లూరి పుల్లారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. వెంకటేశ్వరరావు, ఎస్సై క్రాంతి కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై, రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, వేసవి కాలంలో ఎండ తీవ్రత దృష్ట్యా బాటసారుల దాహం తీర్చడానికి ట్రాలీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ వారు ఇలాంటి సేవా కార్యక్రమం చేపట్టడం చాలా అభినందనీయమని కొనియాడారు. సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.?ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

?మనోజ్, జనార్దన్, రాము, నాగరాజు, శ్రీను, వి. శ్రీను.?రవీంద్ర, నరసింహ, గోపి, ఆనంద్, వీరబాబు, చిరంజీవి.?మోహన్, దేవుడు, సునీల్, యాసీన్, బోస్, రాంబాబు.?వినోద్, దేవుడు శ్రీను, యేసు, సత్యనారాయణ.?వీరితో పాటు ఆటో యూనియన్ సభ్యులు, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. వేసవి ముగిసే వరకు ఈ చలివేంద్రం ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,